టిసిపార్డ్

TSIPARD

స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి : 8 సంచిక : 9

అక్టోబర్ 2016



ఎడిటర్

**నీతూకుమారి ప్రసాద్,** ఐ.ఏ.ఎస్.

సిఇఓ, టిసిపార్డ్

ఎడిటోరియల్ బోర్డు

**కె.యాదయ్య**

**బి. శేషాద్రి**

**కె. మాధురి**

**డా॥ జి. ఆంజనేయులు**

**పి. వెంకటరామిరెడ్డి**

**బి. నరేంద్రనాథ్ రావు**

**ఎ.నాగేశ్వరరావు**

**డా॥కె.అసయ్య**



కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్

**సెంటర్ ఫర్ మీడియా పబ్లికేషన్స్,**
**టిసిపార్డ్. మరియు**
**నవతెలంగాణ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

**టిసిపార్డ్**

రాజేంద్రనగర్

హైదరాబాద్ - 500 030

తెలంగాణ, ఇండియా.

ఫోన్ : 040 - 24018656

ఫ్యాక్స్ : 040 - 24017005

E-mail:editorsthanikapalana@gmail.com

Website: www.tsipard.gov.in



ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికిగాని, టిసిపార్డ్‌కిగాని చెందినవిగా భావించనక్కరలేదు


# విషయ సూచిక


సంపాదకీయం .......... 4

తెలంగాణ రాష్ట్రంలో క్రొత్త జిల్లాల ఏర్పాటు పంచాయతీరాజ్ సంస్థలపై ప్రభావం ..... 5

ప్రభుత్వ పథకాలు నాణ్యతగా అమలుతో సమాజ సాధికారిత సాధనలో "ఆదర్శ" జిల్లా కరీంనగర్.......... 6

స్వచ్ఛభారత్ .......... 9

మెరుగైన సేవలు పొందడానికే కొత్త జిల్లాలు .......... 11

సుపరిపాలనే లక్ష్యంగా బంగారు తెలంగాణ స్థాపన.......... 13

ప్రగతికి పునాదులు చిన్నజిల్లాలు .......... 15

డ్వాక్రా ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్.......... 16

31 జిల్లాలకు కలెక్టర్లు, కొత్త పోలీస్ కమిషనర్లు, డిసిపీలు .......... 17

31 జిల్లాలు, 68 రెవెన్యూ డివిజన్లు, 584 మండలాలు .......... 18

తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు .......... 19

ఆదర్శగ్రామాలను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారుల బృందం.......... 21

తెలంగాణ "పంచాయతీరాజ్" వ్యవస్థ స్వరూప స్వభావాలు.......... 23

ఆదిలాబాద్ జిల్లాకు యుఎన్ ఉమెన్ ప్రాజెక్ట్ బృందం .......... 26

రాష్ట్రంలో నీలివిప్లవం. .......... 27

నా తల్లి బతుకమ్మ.......... 29

ఆమె కరువును జయించెను .......... 31

అన్నదాతల అభివృద్ధితో ఆకుపచ్చ తెలంగాణ .......... 33

డిజిటల్ తెలంగాణ.......... 35

గురుకుల దీపాలు.......... 37

మూడుముళ్ళ బంధంలో చిక్కుకుంటున్న చిన్నారి పెళ్లికూతుళ్ళు.......... 39

మహిళా సమభాగం సాధనదిశగా యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్టు.......... 41

ఈ గ్రామాలు... అక్షరజ్యోతులు .......... 43

కొత్త రాష్ట్ర ప్రభుత్వం చొరవతో తీసుకున్న నిర్ణయాలు .......... 45

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లేబరు బడ్జెట్ పనుల ప్రణాళిక మార్గదర్శకాలు .......... 47

ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు .......... 51

ప్రభుత్వ పథకాల అమలులో గ్రామపంచాయతీలే కీలకం .......... 53

కాలేయవాపు వ్యాధి/ హెపటైటిస్ తీసుకోవల్సిన జాగ్రత్తలు .......... 55

గ్రామీణులకు ఉపాధినిచ్చే రిజర్వాయర్లు మత్స్యసంపద అభివృద్ధికి సూచనలు.......... 57

గ్రామీణ ప్రాంతాలకు నైపుణ్యాభివృద్ధి .......... 59

మాతాశిశు సంరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు .......... 60

అన్ని వర్గాలకూ చేరువగా 'మనటీవీ'.......... 62

ఖమ్మం జిల్లా జానపద కళారూపాలు .......... 63

# జిల్లాల విభజనతో ప్రజలకు చేరువగా

# పాలనాయంత్రాంగం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జిల్లాల విభజనను ప్రజల సంక్షేమానికే తీసుకొచ్చింది. ప్రజలు వందల మైళ్ళు పోకుండ వారికి జిల్లాలను విభజించి జిల్లా కేంద్రాలను అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దడం జరిగింది. ఇదే రీతిలో తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌ఘడ్‌లలో కూడా జిల్లాల విభజన వలన ప్రజలకు స్థానిక పాలకులు అందుబాటులోకి వచ్చారు. జిల్లాల విభజన ద్వారా ప్రజల అవసరాలు తీర్చేందుకు జిల్లా అధికారులే స్వయంగా పథకాలను ప్రజలముంగిట చేర్చుతారు. ముఖ్యంగా సామాన్య ప్రజల అవసరాలను తీర్చే పథకాలు క్రమం తప్పకుండా కాలానుగుణంగా వారికి అందజేయడం జరుగుతుంది.

జిల్లాస్థాయి అధికారులు వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం రంగాలలో కావలసిన విత్తనాలు, ఎరువులు, మందులు సకాలంలో వారికి చేరవేసేందుకు మరింత వెసులుబాటు కలుగుతుంది. బ్యాంకింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్రామాభ్యుదయానికి కావలసిన నిధులు, సహకారం త్వరగా లభ్యమయ్యేటట్టు చేసేడానికి ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉంటారు. పన్నులు రాబడులను సమర్థవంతంగా వసూలు చేసేందుకు వికేంద్రీకరణ తోడ్పడుతుంది. మహిళాభ్యుదయంకు తెచ్చిన 50% రిజర్వేషన్లు అమలు తీరు కూడా మెరుగవుతుంది. చిన్న జిల్లాల వలన జిల్లా స్థాయి అధికారులు ఎల్లవేళల ప్రజా కార్యక్రమాలు అమలులో అందుబాటులో ఉంటారు. అత్యవసర వైద్యసేవలు, ఆసుపత్రులు (PHC లు) సామర్థ్యంతో పనిచేయుటకు ఎక్కువ ఆస్కారం కలుగుతుంది.

ప్రభుత్వ కార్యక్రమాల సద్వినియోగం మెరుగుపడుతుంది. బోనాల దప్పుచప్పుళ్ళు ఆడబిడ్డల బతుకమ్మ చప్పట్లు మరింతగా మారుమ్రోగుతాయి. స్వపరిపాలన వలన ఇన్ని వెసులుబాట్లు కలుగుతున్నందుకు సంతోషించవలె. ప్రజల సమస్యలను సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ విభజన ఎంతగానో తోడ్పడుతుంది. కొత్త జిల్లాలు మండలాలు ఏర్పాటు వలన చిన్నచితక సమస్యలను స్థానికంగానే పరిష్కారం చేసుకొనవచ్చుననే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్దేశం స్పష్టం అవుతోంది. జిల్లాల విభజన ఉపాధి అవకాశాల కల్పనకు, రాబోయే రోజుల్లో జిల్లాల్లో పరిపాలన ప్రక్రియ వలన బంగారు తెలంగాణ ఆవిర్భావాన్ని మరింత వేగవంతం చేస్తుంది.

Jeetu

(నీతూకుమారి ప్రసాద్)

సంపాదకీయం

# తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు పంచాయతీరాజ్ సంస్థలపై ప్రభావం

ప్రజల ముంగిటకు పాలన- గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యం అంతిమ లక్ష్యం. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హతగల వారందరికి అందాలంటే పారదర్శకత, జవాబుదారీతనం, బాద్యాతయుతంగా ప్రజల భాగస్వామ్యంతో కూడిన పరిపాలన ఎంతో అవసరం. ఇది గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో పరిపాలన వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టడం. ఇందులోభాగంగా పూర్వపు 10 జిల్లాలను 31 జిల్లాలుగా , 43 రెవిన్యూ డివిజన్లను 68 డివిజన్లగా, ప్రస్తుతం ఉన్న 459 మండలాలకు అదనంగా మరో 125 కొత్త మండలాలను ఏర్పాటు చేయడం, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు 4 కొత్త పోలీస్ కమీషనరేట్లతో పాటు 23 కొత్త సబ్‌డివిజన్లను, 28 సర్కిల్లు మరియు 91 కొత్త పోలిస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం అత్యంత సాహసోపితమైనచర్యగా చెప్పవచ్చు.

పరిపాలన పరుగులు పెట్టాలంటే పాలనా దక్షత కలిగిన, అనుభవజ్ఞులైన మంత్రులు, బాధ్యతాయుతమైన అధికారయంత్రాంగం ఎంత అవసరమో ప్రజలకు వారి అందుబాటు కూడా అంతే అవసరం.

కొత్త జిల్లాల ఏర్పాటుతో ఇది చాలవరకు సాధించేఅవకాశం ఏర్పడింది. వివిధ ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, అమలుకు, పర్యవేక్షణకు మరియు ముల్యాంకనముకు కొత్త జిల్లాల ఏర్పాటు అత్యంత దోహదపడగలదనడంతో సందేహంలేదు.

స్వాతంత్రానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఎన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టి వేలకోట్లు ఖర్చుచేసినా పేదరికం పోలేదు, దళితులు బాగుపడలేదు, వ్యవస్థలో మార్పురాలేదు. పేదలు పేదలుగానే మిగిలిపోతున్నారు దీనికి ముఖ్యకారణం ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత మరియు పర్యవేక్షణలోపాలే.

జిల్లాల విభజన అభివృద్ధి వికేంద్రీకరణకు నాంది అని చెప్పవచ్చు. మహబూబ్‌నగర్ లాంటి పెద్ద జిల్లాలు 64 మండలాలతో అధికారులకు అందనంత దూరంలో వుండగా ఆజిల్లాను 4 జిల్లాలుగా విడదీయడం పరిపాలనా వికేంద్రీకరణకు మచ్చుతునక.

తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలు ఎన్నో వున్నాయి. వెనుకబడిన జాతులైన చెంచులు, కోయలు, గోండులు, అదివాసీలు ఇలా ఎన్నో జాతులు ప్రస్తుత పోటి ప్రపంచంలో తట్టుకోలేక అలాగే వెనుకబడి పోతున్నాయి. వీరిని దగ్గరుండి పట్టించుకొనే యంత్రాంగం లేదు.

అరకొర వైద్యసేవలు, అందీ అందని విద్యాఅవకాశాలు, ప్రభుత్వ పదవులు వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏమాత్రం తోడ్పడటంలేదనేది అక్షర సత్యం. అయితే పరిపాలనా వికేంద్రీకరణ, చిన్న జిల్లాల ఏర్పాటువలన ప్రభుత్వ యంత్రాంగం ఇటువంటి బడుగు జాతులకు అతిచేరువగా పరిపాలన సాగించకతప్పదు. అప్పుడు అనతికాలంలోనే వారు నవజీవన స్రవంతిలోకి అడుగిడు తారనేది వాస్తవం.

**నూతన జిల్లాల ఏర్పాటు - పంచాయతీరాజ్ వ్యవస్థపై ప్రభావం.**

రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటుతో పంచాయతీరాజ్ సంస్థలలో కూడా అనూహ్యమైన మార్పులు సంభవించే అవకాశం వుంది. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు ప్రజల భాగస్వామ్యం ఖచ్చితంగా పెరుగుతుంది. ఎక్కడో మారు మూల గ్రామాల, మండలాల ప్రజాప్రతినిధులకు సంభంధిత అధికారులు అందుబాటులోకి రావడంతో, వారికోసం రోజుల తరబడి వేచివుండే పరిస్థితి దూరమవుతుంది. ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో వుండటం వలన నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేసుకోవచ్చు. ముఖ్యంగా మహిళలు, దళితులు ఇతర వెనకబడిన వర్గాల ప్రజాప్రతినిధులు మరియు రిజర్వేషన్స్ ద్వారా పదవులు పొందిన అనేక మందికి సత్వర పరిష్కారాలు లభించే వీలుంది. గ్రామాలలో చేపట్టే పనులపై పర్యవేక్షణ పెరగడంతో పనులలో నాణ్యత పెరుగుతుంది. అవినీతి చాల వరకు తగ్గిపోయే అవకాశం ఎంతైనా వుంది. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలపై కూడా నిఘా పెంచవచ్చు వెరసి పంచాయతీరాజ్ సంస్థల యొక్క పనితీరు గణనీయంగా మెరుగుపడే అవకాశం వుంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రభుత్వం ఖర్చుచేసే నిధులకు సార్థకత లభిస్తుందనంటలో ఎటువంటి సందేహం లేదు.

అయితే ఇక్కడ మరో ముఖ్యమైన, విజ్ఞతతో కూడిన అంశమేమంటే ప్రస్తుత జిల్లా ప్రజాపరిషత్‌లను యదాతథంగా కొనసాగించడం. కారణం ఇవి 5 సం॥ కాలం పాటు ఎన్నికకాబడిన సంస్థలు. కొత్తగా ఏర్పడిన ఆయా జిల్లాల అధికార యంత్రాంగం సంబంధిత పూర్వపు జిల్లా పరిషత్‌కు జవాబుదారీగానే పని చేయడం ఆయా జిల్లాల యంత్రాంగం అంతా జిల్లాపరిషత్ సమావేశాలకు హాజరుకావడం ప్రస్తుత జిల్లా పరిషత్‌ల పదవీకాలం పూర్తికాగానే కొత్త జిల్లా పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమించడం వారి ఆధ్వర్యంలో కొత్త జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించాలనుకోవడం ఎంతో ముదావహం.

పరిపాలనా వికేంద్రీకరణ ఒక విప్లవాత్మక నిర్ణయం. అత్యంత సాహసోపేతంగా, ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా అత్యల్ప వ్యవధిలో అనుకున్నరీతిగా ప్రజాభిప్రాయానికి అనుగుణంగా జిల్లాల విభజన చేయడం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లింది. ఈ అపూర్వ సంస్కరణ యావత్తు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందనటం అతిశయోక్తికానేరదు.

**జి. జయపాలరెడ్డి,**
**సలహాదారు, సి.ఎన్.ఆర్.ఎమ్. టి.సిపార్డ్**






## ప్రభుత్వ పథకాలు నాణ్యతగా అమలుతో సమాజ సాధికారిత సాధనలో

# "ఆదర్శ" జిల్లా కరీంనగర్

కరీంనగర్ జిల్లాలో 1207 గ్రామపంచాయతీలు 9,76,022 కుటుంబాలు, జనభా (2011 ప్రకారం) 37,76,269 కల్గియుండి ప్రజల భాగస్వామ్యం, ఉద్యోగులు + ప్రజ ప్రతినిధుల మధ్య చక్కటి సమన్వయంతో, వనరులను గరిష్ట స్థాయి వినియోగంపై అన్లీ ప్రభుత్వ పథకాపై స్పష్టమైన అవగాహన సమాచారంతో సమగ్ర అభివృద్ధి ప్రణాళికల అమలుతో "సామాజ సాధికారిత" సాధనలో ప్రగతి వైపు ప్రయాణిస్తోంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా ప్రజల భాగస్వామ్యం పెరిగేలా ప్రత్యేక వ్యూహాలతో ప్రధానంగా ప్రజప్రతినిధులకు నాయకత్వం బాధ్యతలు అప్పగించి ప్రభుత్వ శాఖల సమన్వయం - ఉద్యోగుల సేవల పై పర్యవేక్షణ విడియో కన్ఫరెన్స్‌లు, వాట్స్‌ప్ - ఫోటోలు, ఆదేశాలతో ఈ క్రింది వాటిలో అద్భుత ఫలితాలు శ్రీయుత జిల్లా కలెక్టర్ శ్రీమతి నీతూ ప్రసాద్‌గారు ప్రగతి సారధిగా సాధించినవి

1. స్వచ్ఛభారత్‌లో దేశవ్యాప్త ఖ్యాతి - నూతన ఒరవడుల సృష్టి
2. శిక్షణలతో - జ్ఞానం - నైపుణ్యం - వైఖరిలలో మార్పులు
3. నిరుద్యోగ యువతకు "వారధి" ద్వారా ఉపాధి అవకాశాలు, జాబ్ మేళాలు నిర్వహణ
4. పథకాలు - అర్హులైన వారిక ప్రజావాణి (ప్రతిసోమవారం) ద్వారా అందేలా చర్యలు - చేయుత
5. హరిత హారంలో రాష్ట్రంలో రెండస్థానంలో ప్రగతి సాధన
6. స్వశక్తి సంఘాలకు ఋణాలు 175.33 కోట్లు ఇవ్వటం అట్లే రాష్ట్రంలో నెంబర్ వన్ (1) స్థానం అధికంగా రికవరీ (96.6%)
7. పల్లె సమగ్ర సేవా కేంద్రాలు -సేవలు అందించడంలో కరీంనగర్ జిల్లా ప్రథమ స్థానం
8. సాక్షర భారత్ కార్యక్రమము - వయోజన విద్యలో అద్భుత ప్రగతి - సాగే గ్రామం వీర్నపల్లి 100%తో భారత రాష్ట్రపతి అవార్డు పొందిన సర్పంచ్ & ఉపసంచాలకులు
9. జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ - వైద్య & ఆరోగ్యం, సమన్వయంతో ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు, ఎమ్ఎమ్ఆర్, ఐఎమ్ఆర్ పై ప్రత్యేక పర్యవేక్షణ
10. పన్నుల వసూళ్ళలో (ఇంటిపన్నులు) అద్భుత ప్రగతి
11. వ్యవసాయంలో ఆత్మ, ఉద్యానవన మార్కెటింగ& శాఖ ద్వారా రైతులకు మద్దతు ధర (విఓల ద్వారా) సకాలంలో చెల్లింపులలో ప్రథమ స్థానం
12. నీటి పారుదాల - మిషన్ కాకతీయ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జలశయము, వరద కాలువ, మధ్య మానేరు జలాశయము, గౌరవెల్లి జలశయంబలలో శ్రీఘ్రగతిన పనులు జరుగుతున్నాయి. మిషన్ భగీరధతో ఇంటింటికి నల్లాలతో త్రాగునీరు పనులు వేగం పుంజుకున్నాయి.

కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై శాఖల వారిగా సమీక్షలు, సమాచార పంపిణీ, ఆశించిన ఫలితాలు రాబట్టడంలో అధికార ఆదేశాలకంటే ఆత్మీయంగా అంకిత భావంతో సేవలు అందించటం విశేషం






**స్వచ్ఛభారత్ మిషన్ (ఎస్‌బిఎమ్-(జి)) ను** సమన్వయంతో అమలుకు కృషి చేసి "మహిళల ఆత్మగౌరవం" పెంపోందించారు. జిల్లాలో 13 నియోజక వర్గాలలో సిరిసిల్లా, వేములవాడ, పెద్దపల్లి, మానకొండూర్, హుజురాబాద్, జగత్యాల 6 నియోజక వర్గాలు 100% వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మాణం జరిగినవి. మిగిలినవి 7లో 78% పూర్తి కాబడినవి. పాలాధికారి పనితీరు- ప్రగతి వివరించుటకు డిల్లీకి 2 సార్లు ఆహ్వానము అప్లీ సచిన్‌టెండుల్కర్ గారితో అభినందన క్రికెట్ బ్యాట్‌పై ఛాంపియన్ సంతకం చేసి బహుమతి ఇవ్వటం జరిగినది.

**నిరుద్యోగ యువతకు ఆశలను..** ఆశయాలు మేరకు వివిధ శిక్షణలు (గ్రూప్-2, బ్యాంకింక్ మొ॥లగు పోటి పరీక్షలకు అవసరమైన భాషల నైపుణ్యాలు) నిర్వహించటంతో యువత పెడదారులు పట్టకుండా ఉపాధి - ఉద్యోగాలు సుమారు 4500కి ప్రయివేట్ కంపెనీలలో పొందారు.

ప్రభుత్వ గ్రంధాలయాలకు పోటీ పరీక్షల పుస్తకాలను ఉచితంగా అందజేశారు.

**వారధి సోసైటిని ఏర్పాటు చేసి ఇందులో నమోదు** చేసుకొన్న నిరుద్యోగులకు- కంపెనీలలో ఖాళీ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, ఇంటర్వ్యూ, విధానాలు నేర్పి ఉపాధి ఉద్యోగాలు పొందేలా చేశారు. మధ్య దళారి విధానంను అరికట్టె అందరికీ "ఆశజ్యోతి"గా మార్గం నిర్ధేశించారు. నిరుపేద నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారు. పొరుగు సేవల క్రింద వివిధ ప్రభుత్వ శాఖలలో 450 మందికి ఉద్యోగాలు కల్పించారు.

**ప్రజావాణి - ప్రతిసోమవారం - నిర్వహణ** లో నిరుపేద, అడవి ప్రాంతం, అక్షరాస్యత లేని అభాగ్యులు యదార్ధలబ్ధిదారులు మండల కేంద్రలకు, జిల్లా కేంద్రం - కలెక్టరేట్‌కు సద్దిమూటలతో వచ్చి బారులు తీరిన లైన్లలో నిలబడి ఆర్జీలు ఇస్తారు.. హృదయం చాలించే నిస్సహాయ స్థితిలో యున్న లబ్ధిదారులకు వెంటనే నగదు సాయం, ఆసరా పెన్షన్స్, అనాథ పిల్లలకు బడిలో నమోదు, వికలాంగులకు అవసరమైన కృత్రిమ పరికరాలు, ట్రైసైకిళ్లు మంజూరి చేసి మానవత మానవీయలను చాటిన కలెక్టర్ ఆదర్శనీయం

కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, ఆరోగ్య లక్ష్మి, మొదలగు పథకాలు యదార్ధ - అర్హులైన మారుమూల గుడిసెలో ఉండే లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకొని ''ఆత్మవిశ్వాసం'' పెంపొందించారు.

పర్యావరణ పరిక్షణ - ప్రస్తుత సహజ వనరుల సంరక్షణలో భాగముగా గాలి పీల్చే ప్రతి పౌరుడు కనీసం రెండు మొక్కలు నాటేలా హరిత హారము కార్యక్రమం ఒక ఉద్యమంలో ఫారెస్టుశాఖ, స్వశక్తి సంఘాలు,విద్యార్థులు, ప్రభుత్వ భూములు కార్యాలయాలు ఒక్కటేమి ఖాళీ స్థలం యుంటే మొక్కలు నాటి సుమారు 5 లక్షల మొక్కలు నాటి సంరక్షణ చేపట్టి రాష్ట్రంలో రెండవస్థానంలో కరీంనగర్ నిలిచి రాబయే 5 సం॥రాలు ఆహ్లాదకర వాతావరణం ఏర్పడబోతుంది.

ఉద్యాన శాఖ ద్వారా 2016-17 లక్ష్యంగా మామిడి, బత్తాయి, జామ, రేగు, సీతాఫలం, దానిమ్మ, పూలతోటల పెంపకంనకు గల వివిధ పథకాలద్వారా 46025 ఎ లక్ష్యంతో ముందంజలో ప్రగతి సాధించారు.

పేదరికానికి వేయితలలు. ప్రభుత్వాలు వివిధ ప్రయత్నలతో తెగినట్లే తెగి మళ్ళీ అతుక్కుని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్న స్థితిని గమనించి పేదరిక మూలాలు తెలుసుకొని శాస్త్రీయముగా పేదలను సంఘటిత పరచి, ఆర్ధిక ఎదుగుదల సామాజికంగా సమంజసముగా పేదలకు రావాల్సినావి రాబట్టుటకు టిసెర్ఫ్ - కరీంనగర్‌లో 58137 ఎస్‌ఎస్‌జిల ఏర్పాటుతో 634209 సభ్యులకు 864.45 కోట్లు బ్యాంకు ఋణాలతో ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు, వరి దాన్యం కోనుగోలు కేంద్రాలు 232తో 72627 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 103.85 కోట్లు చెల్లింపులు చేసి రైస్ భౌల్ ఆప& తెలంగాణ లో కరీనంగర& జిల్లా నిలిచినది.





**స్త్రీనిధి - ఫోన్ చేసిన 48 గంటలలో మహిళకు ఋణం 28 కోట్లు అందజేయటం జరుగుతుంది.**

**ఎంప్లాయమ్ మెంట్ జనరేషన్ & మార్కెటింగ్ మిషన్** మారుమూల గ్రామీణ యువతి - యువకులకు 2300 మందికి స్పోకెన్ ఇంగ్లీష్, డి.డి.యు-జీకే కోర్సులలో 667 మంది శిక్షణ, డైరెక్ట్ ప్లేస్‌మెంట్ ద్వారా 738 ఉద్యోగాలు కల్పించి యవత - సంఘ విద్రోహులగా, చెడు వ్యాసనాలుకు బానిసలు కాకముందే బ్రతుకు దెరువులకు భరోస కల్పిస్తున్నారు.

తెలంగాణ పల్లె ప్రగతి అమలులో 11 మండలాలు అయ్యాయి నిరుపేద ఎస్‌సి/ఎస్‌టిలకు 177199 కుటుంబాలకు జీవనోపాధులు పెంపుదలకు మేకల/గొర్రెల/ పెరటి, కోళ్ళ పెంపకం, పశుక్రాంతిలో గేదులు / ఆవులు అప్లీ కురగాయాల సాగు చేపట్టి పాడి - పంటలు పెంచి ఆదాయాలు పెంపుదలకు కృషి చేయటంలో అరుణశ్రీ-ప్రాజెక్టుసంచాలకు జిల్లా కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో అత్యుత్తమ ఫలితాలు సాధించి "పేదలకుతల్లిలో పేరు తెచ్చుకొన్నారు.

వయోజన - విద్యను పౌరులందరికీ ప్రయోజన విద్యగా మార్చి ఓటర్లను చైతనయ పరుస్తూ చదుకోని తల్లిదండ్రులకు పాఠశాల/ కళాశ్యాల విద్యార్థులచే ఇంటిలో భోదన కార్యక్రమాలు ర్కెడితే డోక్కానిండని నిరుపేదలకూలీలను ఉపాధిపని ప్రదేశంలోనే భోదన ఏర్పాటు చేసి సంపూర్ణ అక్షరాస్యతకు నిరంతర కృషి చేస్తున్నారు.

1207 సాక్షర భారత్ కేంద్రాలతో 600800 నిరక్షరాస్యులకు భోదన చేసి 449747 మందిని అక్షరాస్యులుగా చేసినారు. ఈ అక్షర యజ్ఞంలో మహిళ మణులు జడ్.పి - ఛైర్మన్ శ్రీమతి ఉమ, జిల్లా కలెక్టర్ నీతూ ప్రసాద్, మహిలా ఉద్యోగులు ప్రజాప్రతినిధులు, సమన్వయంతో కృషిచేస్తున్నారు. సాగే గ్రామంలో 100% అక్షరాస్యత, ముష్టిపల్లి 100% అక్షరాస్యత, కేంద్ర రాష్ట్ర పధకాల అవశక్యాలతో సకాలంలో అమలుతో రాష్ట్రపతి అవార్డు సాధించి రాష్ట్రంనకు ఆదర్శంగా నిలిచారు.

స్మీతా సబార్‌వాల్ పూర్వపు కలెక్టర్ శ్రీకారం చుట్టిన మార్పుకు మరింత చైతన్య చేకూర్పుతో మహిళల ఆరోగ్యం - విద్య- అనుబంద పోషకాహారము - ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ జిల్లాలో 3718 అంగన్‌వాడి కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మి, ఒక్కపూట భోజనం, 3-6 సం॥రాల బాలికలకు పౌష్టికాహారము, ఆటలు- పాటలు- సంపూర్ణ వికాసం కలుగజేస్తూ, బాల సదనంబల ద్వారా అనాధ పిల్లలకు ఆదరణ కల్పిస్తూ, సమగ్ర బాలల పరి రక్షణ పథకం "ఆపరేషన్ స్మైల్" నిర్వహించి బిక్షటన, వీధి బాలలకు చేయుతనందిస్తూ ప్రగతి బాటలో 1స్థానంలో ఉన్నది.

గృహహింస చట్టం 2005 పై లీగల్ సెల్‌వారితో శిక్షణలు నిర్వహణ, కౌన్సిలింగ్ ద్వారా 131 కుటుంబాలకు అండగా 997 గృహహింస కేసులు నమోదు మహిళలలో ఆత్మవిశ్వాసం పేంపోదించారు.

సఖి కేంద్రం ద్వారా ఆశ్రమం - వక్షణ వైద్యం, కౌన్సిలింగ్ - మనోధైర్యం - పోలీసు - న్యాయ సహాయంతో ఆదుకొంటున్నారు.

ఉదా:- కుమారి లూదియా గౌ॥ చల్లురు గారికి జిల్లా కలెక్టర్ గారు చేతుల మీదుగా 20,000/- ఆర్థిక సహాయం చేసినారు.

దుర్గాబాయి మహిళ శిశు వికాసం కేంద్రం ద్వారా అనాధ, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు వివిధ బ్రతుకు తెరువు కోర్సులు టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్, లాండ్ సర్వే శిక్షణలు జిల్లా శిక్షణా మేనేజర్స్ ద్వారా అమలు చేస్తూ అవివలకు అండగా నిలుస్తున్న జిల్లా కరీంనగర్. వికలాంగులకు, వృద్ధులకు చేయుతలో ఉపకరణాలు, ఉద్యోగాలు, ఉపకార వేతనాలు, పెన్షన్స్ అందిస్తున్నారు.

స్థానిక సంస్థల బలోపేతంలో భాగముగా సొంత వనరుల పెంపుదలపై నూతన ఓరవడులు సృష్టిస్తూ 100% ఇంటి పన్నుల వసూళ్ళు, సామూహిక దుకాణ సాముదాయ నిర్మాణం అద్దెలు వసూళ్ళ, ఎమ్‌జిఎన్‌ఆర్ఇజిఎస్ ద్వారా ఆస్తుల సృష్ట (మామిడి తోటల పెంపకం మొ॥) ప్రజలకు ప్రయోజనం చేరేలా వార్డు, గ్రామ సభల నిర్వహణ, మన ఊరు- మన ప్రణాళిక గ్రామ జ్యోతి 11వ షెడ్యూల్‌లోని 73 రాజ్యంగ సవరణతో 29 అంశాల కార్యక్రమాలపై సమీక్షలు - అమలులో పారదర్శకత, పెంపొదిస్తూ రికార్డుల సమాచారం వెబ్‌లలో నింపి సద్వార చర్యలలో విశ్వసనీయ సేవలు- అందించటకు శ్రీయుత సూరజ్‌కుమార్ డిపిఓ గారు అట్లే సాగేలో ఉత్తమ ఫలితాలు సాధన గౌతమ్‌రెడ్డి డివైసిఇఓ గారు ఎస్‌బిఎమ్(జి) ప్రగతిలో ఎస్ఇ ఆర్‌డబ్ల్యుఎస్ శ్రీ సూర్యప్రకాష్ రావుగారు, స్వచ్ఛత సాకారం కోసం సమిష్ఠ కృషిచేస్తున్న స్వచ్ఛత టీమ్‌వారికి జిల్లా పరిషత్ శిక్షణ మేనేజర్స్ వివిధ శిక్షణలు సమన్వయంతో నిర్వహించి జిల్లాలో సామాజిక సమీకరణ పరిపాలన, పథకాల సమాచార పంపిణీ అభినందనీయం అని జిల్లా కలెక్టర్‌గారు పేర్కొన్నారు.

ఆదర్శ జిల్లాగా రూపుదిద్దుకోవటంలో గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లాస్థాయి అధికారులు, ప్రజ ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం పెంచి - "కలిసి చేస్తి గెలుస్తాం" సహాకారం + సమన్వయంలోపిస్తే ప్రగతి సాధనలో వెనుక బడుటం" అనే సబ్ సంకల్పంతో సమిష్టి కృషితో మరింత కృషి చేసి దేశంలోనే ఆదర్శ జిల్లాగా ఎదగాలని గ్రామీణ పరిశ్రమలు నెలకొల్పు మువతకు 100% బ్రతుకు దెరువులు కల్పించేలా, ప్రతి రైతు చేనుకు సాగునీరు అందేలా, కేంద్ర ప్రభుత్వ పథకాలు 254(సుమారు) తెలంగాణ 107(సుమారు) ప్రభుత్వ వధకాల నమగ్ర నమాచారం సావాన్యులు వినియోగించుకొనేలా చైతన్యం, ప్రజల భాగస్వావ్యం పెంపొందించటంలో మనందరము భాధ్యత స్వీకరించి మిలీనియం అభివృద్ధి లక్ష్యాలు (8) సంపూర్ణంగా సాధించి సహజ, మానవ, ఆర్థిక వనరుల గరిష్ట వినియోగం ప్రణాళికల తయారీ - అమలుతో ప్రతి గ్రామం నిర్దేశించుకొన్న దార్శనికతా సాధించే వరకు నిరంత కృషి చేనస్తా బంగారుతెలంగాణ సాధనలో మనం అందరం భాగస్వాములౌవుదాం. భావి తరల భవిష్యత్‌కు బాసటగా నిలుద్దాం.

**- కోట. సురేందర్**
**జిల్లా శిక్షణా మేనేజర్**
**జిల్లా ప్రజాపరిషత్ - కరీంనగర్**




# స్వచ్ఛభారత్

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2014 అక్టోబరు 2న ప్రారంభించిన స్వచ్ఛభారత్ మిషన్ గత రెండు సంవత్సరాల కాలంలో ఆరంభమైన విశిష్టమైన పలు కార్యక్రమాలలో ఒకటి మాత్రమే. పరిశుద్ధ భారతావనిని ఆవిష్కరించాలన్న ఆలోచన కొత్తదేమీ కాదు. ఇంతకు ముందు కూడా, సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమం (టోటల్ శానిటేషన్ మిషన్), నిర్మల్ భారత్ అభియాన్ వంటి ఇదే విధమైన ప్రయత్నాలు జరిగాయి. కానీ ఈసారి ఉన్న వ్యత్యాసమల్లా సంకల్ప శక్తి మరియు అమలు తీరు. ప్రవర్తనపరమైన మార్పు పై ఇప్పుడు శ్రద్ధ తీసుకోవడం జరిగింది. మరుగుదొడ్ల ఉపయోగానికి అవసరమైన శ్రద్ధే ఇది. మరుగుదొడ్లను నిర్మించడం సులభమేటీకానీ అంతకన్నా సవాలుతో కూడుకొన్న పని ఏమిటంటే, వాటిని ప్రజలు ఉపయోగించేలా చేయడం.

మహాత్మ గాంధీ గారు దేశంలో పారిశుద్ధ్య లోపం పట్ల తన ఆందోళనలను సరిగ్గా 100సంవత్సరాల క్రితం వారణాసి లోని బెనారస్ హిందూ యూనివర్సిటీ లో తాను ఉపన్యాసం ఇచ్చినప్పుడే వ్యక్తం చేయడం ఆశ్చర్యం కలిగించేటటువంటిది. ప్రఖ్యాత కాశీ విశ్వనాథుని ఆలయానికి దారి తీసే వీధుల వెంబడి తనకు కనిపించిన దృశ్యాలకు ఆయన ఎంతో బాధపడ్డారు. రాజకీయ స్వాతంత్ర్యం మాదిరిగానే పారిశుద్ధ్యం కూడా అంతగానూ ముఖ్యమైందే అని గాంధీజీ చెప్పారు. భారతదేశానికి 69 సంవత్సరాల కిందట వలస పాలన నుండి విముక్తి లభించింది కానీ, మురికి నుండి ఆరుబయలు ప్రాంతాలలోని మలినాల నుండి విముక్తి మాత్రం లభించలేదు. అందుకనే, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ అనర్థం బారి నుండి 2019 కల్లా దేశానికి విముక్తిని ప్రసాదించడానికి ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఎన్నో యుగాలుగా భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాలు 'ఆత్మ పరిశుద్ధంగా ఉండాలి' అని స్పష్టంచేస్తూ వచ్చాయి. మనిషి వ్యక్తిగత మోక్షానికి ఒక సాధనంగా ప్రకృతితో సమరస భావన నెలకొల్పుకొని జీవించడం సహా అన్ని ఆలోచనా స్రవంతులను, కర్మలను ఈ పరిశుద్ధ ఆత్మ అనేది ఆవరించుకొన్నది. చుట్టుపక్కల ప్రాంతాలన్నింటా చెత్తను కుప్పలుగా పోయడం, ఆరుబయలు ప్రదేశాలను చెత్త చెదారంతో నింపివేయడం, కాలువలలోను నదులలోను కలుషిత పదార్థాలను పారబోయడం, మురుగుకాల్వలను పారనీయకుండా వాటిలో అడ్డుగా నానా గడ్డి వేసేయడం, జల కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని పెంచివేయడం, చెట్లను, వన ప్రాంతాలను నరికివేయడం పరిశుద్ధ ఆత్మ స్ఫూర్తిగా నిలచిన పరిశుద్ధంగా జీవించే సూత్రానికి అనుగుణంగా ఉండబోవు.

స్వచ్ఛభారత్ అభియాన్ అనేది ఆత్మకు, ప్రకృతికి మధ్య సామరస్యాన్ని పున:స్థాపించేందుకు ప్రజల ఆలోచనా సరళులలోను, ప్రజలు ఆచరించే కర్మలలోను పునశ్చరణకు ఉద్దేశించినటువంటి ఉద్యమం. దీనికి మానసికపరమైన, సామాజిక ఆర్థిక పరమైన పార్శ్వాలు ఉన్నాయి. ఇవి నడవడికలో మార్పునకు, సమ్మిళిత అభివృద్ధికి అనుగుణమైనవి.



ఆరుబయలు ప్రదేశాలలో మల, మూత్ర విసర్జన, ఘన మరియు ద్రవ రూప వ్యర్థాల నిర్వహణ అనేవి క్లీన్ ఇండియా గమ్యాన్ని చేరుకోవడంలో కీలకమైన రెండు భాగాలు. వీటిలో ఒకటోది అటు గ్రామీణ ప్రాంతాలతో పాటు ఇటు పట్టణ ప్రాంతాలలో నెలకొన్న ఉమ్మడి సమస్య కాగా, రెండోది పట్టణ ప్రాంతాలను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య. ప్రజారోగ్యంపై పడే తీవ్ర ప్రభావం,మరీ ముఖ్యంగా పారిశుద్ధ్య లోపం మూలంగా తలెత్తే వ్యాధుల బారిన పడే పేదలు ఎదుర్కొనే ఆర్థిక భారం కోణాల నుండి చూస్తే, బహిరంగ మల మూత్ర విసర్జన రహిత భారతావని (ఓపెన్ డెఫికేశన్ ఫ్రీ ఇండియా) ఏర్పడేలా చూడడంతో పాటు



పరిశుద్ధమైన నగరాలను ఆవిష్కరించుకోవడం ప్రస్తుత తక్షణావసరం.

నడవడికలో మార్పులను తీసుకురావడంలో భాగంగా మరుగుదొడ్లను ఉపయోగించే అలవాటును పెంపొందింపచేయడం, బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారవేయకుండా చూడడం,ఘన వ్యర్థాలను మూలం వద్దే వేరుపరచడం, భోజనం చేసే ముందు చేతులను కడుక్కోవడం వంటి పారిశుద్ధ్య పద్ధతులను అలవరచుకోవడం, జీవన ప్రదేశాలతో పాటు పని ప్రదేశాలను, సార్వజనిక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, సార్వజనిక పారిశుద్ధ్య ఆస్తుల/ పచ్చిక మైదానాల నిర్వహణ ప్రక్రియలో సమాజానికి పాలుపంచడం వంటివి అమలు చేయాలి. ప్రయివేటు, పబ్లిక్ స్థలాలను శుభ్రంగా ఉంచాలనేది పౌరులందరికీ ప్రాతినిధ్యం కలిగిన వ్యాపకంగా రూపుదాల్చాలి. స్వచ్ఛభారత్ లక్ష్య సాధన దిశగా ప్రస్తుతం జరుగుతున్న కృషి సఫలం కావాలంటే ఈ విధమైన జాగృతిని కలిగించడం ఎంతైనా కీలకం.

బహిరంగ స్థలాలలో మల, మూత్ర విసర్జన ఆత్మగౌరవాన్ని భంగపరచేదేబీ అంతే కాదు, అది జరిగిన/ అభివృద్ధి అసమానతలతో కూడినదని చెప్పకనే చెబుతుంది కూడాను. బహిరంగ ప్రదేశాలలో మల, మూత్రాదుల విసర్జన అనేది గత్యంతరం లేని పరిస్థితులలో ఒక అలవాటుగా పరిణమించిందే తప్ప అవకాశం ఉంటే మాత్రం ఎవ్వరూ అలా ఆరుబయలు స్థలాలలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి ముందడుగు వేయరు గాక వేయరు. దీనికి అసలు ఏ రకమైన సమర్థన గాని, ఔచిత్యం గాని లేనే లేవు. పట్టణ ప్రాంతాలలో అయితే ఇది కడు ఘోరమైన చెరుపు చేసే పని అని చెప్పక తప్పదు.

గడచిన రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 85,000 పల్లెలు, 141 నగరాలు బహిరంగ మల, మూత్ర విసర్జనకు దూరం అయ్యాయన్న కబురు మనసుకు ధైర్యం చెప్పుకొనేదిగా ఉంది. స్వచ్ఛభారత్ ఉద్యమం ఆరంభమైనప్పటి నుండి గ్రామీణ ప్రాంతాలలో 2 కోట్లకు పైగా మరుగుదొడ్లు, పట్టణ ప్రాంతాలలో 25 లక్షలకు పైగా మరుగుదొడ్లు నిర్మితమయ్యాయి.

మెల్లగా ఆరంభం అయిన అనంతరం, స్వచ్ఛభారత్ ఉద్యమం క్రమంగా వేగం పుంజుకొన్నది. దీనినే రాగల మూడు సంవత్సరాల పాటు కొనసాగించవలసి ఉన్నది. అది జరిగినప్పుడే మన దేశం ఆరోగ్య రక్షణ లోపం తాలూకు అపాయకర స్థితిగతుల నుండి బయటపడగలుగుతుంది. స్వచ్ఛభారత్ అనేది 2019 కల్లా భారతదేశం ఈ ప్రపంచానికి ఇవ్వగలిగే అత్యంత గొప్ప అవగాహనతో కూడిన సందేశం కాగలదు.

స్వచ్ఛభారత్ ఉద్యమం త్వరలో రెండో వార్షికోత్సవాన్ని జరుపుకోబోతున్నది. ఈ తరుణంలో యావద్భారతదేశం అంతటా అవగాహన ప్రచార కార్యక్రమాలను, కార్యకలాపాలను చేపట్టి పరిశుభ్రత స్ఫూర్తిని రగుల్కొలపాల్సి ఉంది. క్లీన్ ఇండియా కోసం మన ప్రతిజ్ఞను పునర్ నవీకరించుకోవలసి ఉన్నది.

ప్రధాన మంత్రి గారు తొలి రోజునే స్వచ్ఛభారత్ మిషన్ ఒక జన్ ఆందోళన్‌గా మారాలని, అది ఒక ప్రభుత్వ కార్యక్రమంగానే మిగిలిపోకూడదనీ, పరిశుద్ధమైన ఆత్మకు సంబంధించినంతవరకు భారతీయ విలువలను పరిగణనలోకి తీసుకొని మరుగుదొడ్ల నిర్మాణ క్రతువులో వారి వంతుగా పాలుపంచుకోవడం కోసం ప్రజలు వారసత్వంగా వారికి దక్కుతున్న ఆభరణాలను సైతం అమ్మివేసి మరీ భాగస్తులవుతున్నారు. పారిశుద్ధ్య ఉద్యమం నానాటికీ ప్రజాసన్నిహితత్వాన్ని సంతరించుకొంటోంది. ఈ క్రమంలో స్వచ్ఛ భారత్ అభియాన్ సుదూర స్వప్నంగా ఉండజాలదు అనే భావన నెలకొంటోంది. 'స్వచ్ఛభారత్'.

●



# మెరుగైన సేవలు పొందడానికే కొత్త జిల్లాలు

**చిన్న జిల్లాలతో అనేక అనుకూలతలు, లాభాలున్నాయి. ప్రతి పథకానికి సంబంధించి అమలు తీరు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండటంతో ప్రజలు కూడా ప్రభుత్వం నుంచి అందాల్సిన సేవలను గురించి తెలుసుకుంటారు. సర్కార్ నుంచి అందాల్సిన సేవలను తమ హక్కుగా కూడా పొందటానికి ప్రయత్నిస్తారు. ఏ స్థాయి అధికారి బాధ్యతారాహిత్యం వహించినా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవటానికి కూడా అవకాశం ఉంటుంది.**

తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడ్డది. రాష్ట్రం ఏర్పడ్డప్పుడు రాష్ట్రంలో పది జిల్లాలున్నాయి. ఈ జిల్లాలు సరాసరిగా 35 లక్షల జనాభాతో 11వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగి ఉన్నాయి. దేశంలోని జిల్లాల సగటు జనాభా 2011 లెక్కల ప్రకారం 19 లక్షలు ఉంటే తెలంగాణలో 35 లక్షలు ఉన్నది. ఈ క్రమంలో అధిక జనాభా, వైశాల్యం దృష్ట్యా జిల్లా స్థాయిలో పాలనా పరమైన అనేక సమస్యలు ఎదురుకావడానికి అవకాశం ఉన్నది.

ఈ నేపథ్యంలోనే జిల్లాల ఏర్పాటు అత్యావశ్యకమని ఎందుకు తెలంగాణ ప్రభుత్వం ఆలోచించిందో మౌలికంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. జిల్లా అంటే ప్రభుత్వ పాలనా పరమైన సేవలు అందించే ఓ యూనిట్. దీన్నుంచే ప్రజలకు అన్నిరకాల ప్రభుత్వ సేవలు, పథకాలు అందుతాయి. అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయబడతాయి. ఈ రీత్యా చూస్తే..జిల్లాను ప్రభుత్వ పాలనా వ్యవస్థలో మూడో శ్రేణి వ్యవస్థగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే, కేంద్రస్థాయి సంస్థలు జనాభా లెక్కలు, రిజర్వ్ బ్యాంకు, భారత శిశు, మహిళా సంక్షేమ కార్యక్రమం, ఆర్థిక, గణాంకాల డైరెక్టరేట్ తదితర సంస్థలన్నీ తమకు కావలసిన సమాచారాన్ని, అధ్యయనాలను, లెక్కలను జిల్లా యూనిట్‌గా అధ్యయనం చేస్తాయి, సమాచారాన్ని సేకరిస్తాయి. అందుకోసం ప్రజా సంక్షేమం, పాలనా సౌలభ్యం కోసం తక్కువ జనాభా, వైశాల్యం కలిగిన జిల్లాల ఏర్పాటు అనేది మంచి పాలన కోసం అత్యవసరమని అర్థమవుతున్నది.

రాష్ట్రంలో విస్తారమైన వైశాల్యం కలిగి ఉన్న జిల్లాలతో ప్రజలు ఎంతో కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ చిన్న పనికైనా జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి రావడంతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. ఎంతో కాలంగా ఇలాంటి అనేకానేక సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే, సీఎం కేసీఆర్ ఈ సమస్యలకు పరిష్కారం కనుగొనాలని ఆలోచించారు. ఈ నేపథ్యంలోంచే.. చిన్న జిల్లాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి జిల్లాల ఏర్పాటుకు పూనుకున్నారంటేనే ప్రజలకు అందుబాటులో పాలనా వ్యవస్థలు ఉండాలన్నా కేసీఆర్ తపనను అర్థం చేసుకోవచ్చు. ప్రజల ముంగిట పాలన అందించటానికి జిల్లాల ఏర్పాటును మొదటి మెట్టుగా భావించాలి.

దీంతో జిల్లా స్థాయిలోని సహజ వనరులను గుర్తించి వాటి ఆధారంగా జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలకు ప్రణాళికలు రచించడానికి అవకాశం ఏర్పడుతుంది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగవంతమవుతాయి. అలాగే జిల్లా కలెక్టర్, సీఈఓతో స్థానిక ప్రజా ప్రతినిధులే గాక, ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సజీవ సంబంధాలు ఏర్పడి అభివృద్ధి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయి. వీటిపై పర్యవేక్షణ కూడా నిరంతరం ఉంటుంది. పారదర్శకత పెరుగుతుంది. అంతేగాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్థవంతంగా అమలు చేయబడతాయి. ప్రజానుకూల పాలన అందించడానికి తీసుకున్న చర్యల్లో జిల్లాల ఏర్పాటుకు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. ఇప్పుడు జిల్లా ఏర్పాటుకు ప్రాతిపదికగా 2 నుంచి 3లక్షల కుటుంబాలు ఉండేట్లు చూశారు. దీంతో ప్రజలకు సంబంధించిన సమగ్ర సమాచారం, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతుల సంపూర్ణ సమాచారం



జిల్లా కేంద్రంలో అందుబాటు లో ఉంటుంది.

దీని ఆధారంగానే ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందుతాయి. తెలంగాణలో జిల్లాల ఏర్పాటు అనేది 38 ఏళ్ల తర్వాత తీసుకున్న ఒక గొప్ప గుణాత్మక మార్పుకు సంకేతం. జిల్లాల ఏర్పాటుతో ప్రజారంజక పాలన అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు కదులుతున్నది. ప్రభుత్వం తలపెట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడానికి జిల్లాల ఏర్పాటు ప్రక్రియ మౌలికంగా ఉపయోగపడనున్నది. ఉదాహరణకు మిషన్ కాకతీయ పథకంతో తెలంగాణలోని చెరువులన్నింటినీ పునరుద్ధరించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. గత ఉమ్మడి రాష్ట్ర పాలనలో చెరువులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఈ అణిచివేతల నుంచి తెలంగాణ విముక్తమైన తర్వాత చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం తెలంగాణ ఉన్నతి, వికాసానికి ఎంతో ఉపయుక్తమైనది. గతంలో ఉన్న గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను, స్వయం సమృద్ధి గ్రామీణ వ్యవస్థను పునరుజ్జీవింపజేసి తెలంగాణ సమాజాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. దీంతో చిన్న, సన్నకారు రైతులు కూడా ఎన్నో విధాలుగా జీవనోపాధిని పొం దుతారు. అలాగే ప్రభుత్వం కూడా గ్రామీణ వృత్తి కారులకు ఉపయోగపడేవిధంగా అన్నిరకాల చర్యల ను తీసుకుంటున్నది.

చేపల పెంపకం మొదలుకొని అన్ని సామాజిక సమూహాలు తమ నివాస గ్రామంలో వృత్తిపని చేసుకుని జీవించే సదుపాయాలను, వనరులను కల్పిస్తున్నది. ఇలాంటి భవిష్యద్దర్శనం తో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో గ్రామ సీమల్లోని నిరుద్యోగం రూపుమాసిపోతుంది. దీంతో వృత్తివిద్య కోర్సులు, ఇతర చదువులు చదివిన యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటున్నది. అలాగే వారినే ఒక ఉపాధి సృష్టి కర్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ టీ-హబ్ ఏర్పా టు చేసి యువతను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తున్నది. స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ.. తెలంగాణను అభివృ ద్ధి, ఉత్పాదకతలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు పోతున్నది.

చిన్న జిల్లాలతో అనేక అనుకూలతలు, లాభాలు న్నాయి. ప్రతి పథకానికి సంబంధించి అమలు తీరు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండటంతో ప్రజలు కూడా ప్రభుత్వం నుంచి అందాల్సిన సేవలను గురించి తెలుసుకుంటారు. సర్కార్ నుంచి అందాల్సిన సేవలను తమ హక్కుగా కూడా పొందటానికి ప్రయత్నిస్తారు. ఏ స్థాయి అధికారి బాధ్యతారాహిత్యం వహించినా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవటానికి కూడా అవకాశం ఉంటుంది. చట్టపరంగా, బాధ్యతాయుతంగా ప్రవర్తించని, సేవలు అందించని అధికారుల పనితీరును మెరుగుపరిచేందుకు చిన్న జిల్లాల ఏర్పాటు ఎంతో ఉపకరిస్తుంది. పాలనాతీరులో విప్లవాత్మక మార్పుకు పునాదిగా నిలుస్తుంది. అంతిమంగా పాలనా వ్యవస్థలో గుణాత్మక మార్పుకు చిన్న జిల్లాల ఏర్పాటు చాలా దోహదం చేస్తుంది. పాలనా వ్యవస్థలన్నింటిలో జవాబుదారీతనం, పారదర్శకత ఏర్పడుతుంది. ప్రజలకు తరచుగా అవసరం పడే పుట్టుక, పెళ్లి, చావు, ఆదా య సర్టిఫికెట్లతో పాటు అన్నిరకాల సర్టిఫికెట్లు సులభతరతరంగా తక్కువ సమయంలో అందుతాయి.

నల్లా కనెక్షన్, రేషన్‌కార్డు, భూమి సంబంధిత పత్రాలు కూడా అందరికీ అందుబాటులో ఉంటాయి. సంక్షేమ పథకాలు వృద్ధాప్య పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు అన్నీ కూడా అందరికి అందుతాయి. వాటికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందరికీ అందుబాటులో ఉంటుంది. ఈ విధంగా సమాజంలోని అన్నివర్గాలు, సెక్షన్ల ప్రజలకు అందుబాటులో కి పాలనా వ్యవస్థను తీసుకుపోయి మెరుగైన, సమర్థమైన పాలన అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం జిల్లాలను ఏర్పాటు చేసింది.

పాలనా వ్యవస్థలను ప్రజానుకూలంగా ప్రజల వద్దకు తీసుకుపోవడానికి ఇప్పుడున్న వ్యవస్థలను పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉన్నది. దీనికో సం గాను సీఎం కేసీఆర్ కార్యదర్శి స్థాయి అధికారులతో అనేకమార్లు సుదీర్ఘ చర్చలు చేశారు.

చేపట్టాల్సిన సంస్కరణలు, చర్యల గురించి చర్చించారు. జిల్లా స్థాయి పాలనలో తీసుకురావాల్సిన పాలనాపరమైన మార్పులపై తీవ్రంగా కసరత్తు చేశారు. ఐఏఎస్ అధికారులు అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో సజీవ సంబంధాల్లో ఉంటూ అభివృద్ధిని పర్యవేక్షించేట్లు విధాన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటిదాకా ఉన్న వివిధ రకాల ప్రభుత్వ శాఖలను పునర్వ్యవస్థీకరించి అనేక విధాలుగా సంస్కరించారు. నిర్దిష్టమైన విధుల కేటాయింపులు లేకుండా ఉన్న అధికారులను మరో విభాగానికి బదిలీ చేసి పాలనా వ్యవస్థలో భాగస్వాములను చేశారు. వివిధ శాఖల్లో ఉన్న పనిభారాన్ని తగ్గించి, సరళీకరించేందుకు తగు చర్యలు తీసుకున్నారు. ఒక విధమైన పని విధానాలున్న విభాగాలన్నింటిని ఒకే గొడుగు కిందికి తెచ్చి ఒకే అధికారి నేతృత్వంలో పనిచేసేట్లు చేశారు. పెరిగిన జిల్లాల నేపథ్యంలో అవసరమైన సివిల్ సర్వీస్ అధికారుల కొరతను తీర్చుకునేందుకు రెండు మూడేళ్లు కేంద్ర ప్రభుత్వ సర్వీసులోని అధికారుల సాయాన్ని తీసుకుంటున్నారు.

ఈ క్రమంలోనే అవసరమైన కేంద్ర సర్వీస్ అధికారులు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల కేటాయింపునకు తగు చర్యలు తీసుకుంటారు. ఈ విధమైన చర్యలతో రాష్ట్ర ప్రభుత్వ పాలనా విధానంలో విప్లవాత్మక మార్పులతో పాటు సమర్థమైన పనివిధానంతో మేలైన పాలన అందించేందుకు సకల సౌకర్యాలను సమకూరుస్తున్నారు. ఈ క్రమంలో.. ప్రస్తుతం చేసిన జిల్లాల ఏర్పాటుతో గతంతో పోలిస్తే.. విస్తీర్ణం లో మూడో వంతుకు తగ్గిపోయింది. అదే సమయం లో పాలనా పరమైన సేవలు అందించేందుకు అధికారులు రెట్టింపయ్యారు. దీంతో మారుమూల ప్రాం తాలకు కూడా మెరుగైన పాలన అందుతుంది. తద్వారా సరికొత్త సమర్థ పాలనా విధానాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టిస్తుంది. సమర్థ, ప్రజానుకూల పాలనలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది.

★

తెలంగాణ



# సుపరిపాలనే లక్ష్యంగా బంగారు తెలంగాణ స్థాపన

తెలంగాణ చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించబడింది.ప్రజల ముంగిటకు పాలన తీసుకెళ్ళడమే ధ్యేయంగా 31 జిల్లాల ఏర్పాటుతో కొంగొత్త తెలంగాణ కొలువుదీరింది. సిరులున్న తెలంగాణ సిగలో భావి జీవితాలకు బంగారుబాటలు వేయడమే లక్ష్యంగా,రాష్ట్రంలోని ప్రతి గడప,గడపకూ సంక్షేమ,అభివృద్ధి ఫలాలు వడివడిగా,తప్పనిసరిగా చేరడమే ఆశయంగా జిల్లాల ఏర్పాటు రూపుదిద్దుకొన్నది. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఎలుగెత్తి చాటిన ధాశరధి మహాశయుని వాక్కులు నిజమయ్యేలా క్రొత్తజిల్లాల నామకరణము గావించబడి,పరిపాలన ప్రారంభించబడినది.దశాబ్దాలుగా అవకాశాలకు,అభివృద్ధికి నోచుకోని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో మనరాష్ట్రం,మన పాలనకు ఆజ్యం పోసింది.సంవత్సరాలుగా వెలుగులోకి రాని అనేక విషయాల్లో అభివృద్ధి,సంక్షేమమే ఆలంబనగా స్వరాష్ట్రంలో సబ్బండ వర్ణాల ఆకాంక్షల ఆవిష్కరణే ధ్యేయంగా తెలంగాణ పునర్నిర్మాణం గావించబడుతున్నది. తెలంగాణలో నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టే అభివృద్ధి పరిపాలన ఒకింత వ్యయ,ప్రయాసలతో కూడుకొన్నదే అయినప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా సాగుతూ, రెట్టింపయిన ఉద్యమ స్ఫూర్తితో ముందుకు కదులుతున్నది. దేశంలో,రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానము,సాంకేతిక విజ్ఞానము విరివిగా అభివృద్ధి చెంది,ప్రపంచ దేశాల మధ్య దూరం సైతం తగ్గుతున్న నయాకాలములో ప్రభుత్వం నూతన సాంకేతిక పరిజ్ఞానమువాడుకతో నూతన అభివృద్ధికి బాటలు పరుస్తున్నది. మూస పద్ధతులతో,మూస ధోరణితో కాకుండా నూతన సాంకేతిక విధానాలతో అనతికాలములో అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించేలా అనునిత్యం సంప్రదింపులు,చర్చలు జరుపుతూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది.మునుపెన్నడూ లేనంతగా ఇటీవలి కాలములో ప్రభుత్వ పరిపాలనా విభాగాలలో సాంకేతిక పద్ధతులతో, స్వల్పకాలములో ధీర్ఘకాలిక, ఖచ్చితమైన ప్రయోజనాలే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందిస్తున్నది.

ప్రజల గడప దగ్గరకు పాలనను తీసుకెళ్ళడమే జిల్లాల పునర్విభజన లక్ష్యం.31 జిల్లాలు,68 రెవెన్యూ డివిజన్లు,584 మండలాలతో రాష్ట్రం బంగారు తెలంగాణ కావాలి.ప్రజలు ఆనందంతో పండుగ చేసుకోవాలి.వారు గొప్పగా బతకాలి.బతికితే తెలంగాణకు పోయి బతకాలెనని పక్క రాష్ట్రం వాళ్ళు ఈర్ష్య పడే పరిస్థితికి రావాలి.అటువంటి తెలంగాణ కోసం ప్రాణమున్నంత వరకూ కృషి చేస్తా అని గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారు అభిప్రాయపడ్డట్లుగా తెలంగాణ పునర్నిర్మాణం గావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తెలంగాణలో దాదాపు 38 ఏళ్ళ తర్వాత భారీ అధికార వికేంద్రీకరణే ధ్యేయంగా,విజయాలను సిద్ధించే విజయదశమి శుభఘడియలలో నూతన తెలంగాణ పురుడుపోసుకున్నది.అనేక చారిత్రక ప్రాశస్త్యం గల ప్రాంతాలు ఎన్నో ఉన్నా అవి వెలుగులోకి రాక అభివృద్ధికి ఆమడ దూరంలోనిలిచిపోయిన తరుణంలో చిన్న జిల్లాల ఏర్పాటుతో ఆయా చారిత్రక ప్రాధాన్యం గల ప్రాంతాలకు మహర్దశ రానున్నది.అధికార వికేంద్రీకరణ,సంక్షేమ,అభివృద్ధి త్వరితగతిన చేరడమే రెండు చక్రాలుగా అభివృద్ధి రథం పట్టాలెక్కి పరుగులెట్టాలని ఆకాంక్షించి క్రొత్త జిల్లాలు కొలువుదీరినాయి.జిల్లాల ఏర్పాటులోనూ ఆయా ప్రాంతాలలోని కనుమరుగయిన అనేక పర్యాటక ప్రాంతాలు,విశేషము గల ప్రాంతాలు కాంతులీనే సమయం ఆసన్నమైంది.కనిష్ట జిల్లా, గరిష్ట అభివృద్ధి ప్రాతిపదికన మెరికల్లాంటి యువ అధికారులతో పరిపాలన ప్రారంభించబడినది. ఏళ్ళ నిరీక్షణ అనంతరం సిద్ధించిన తెలంగాణలో అభివృద్ధి ఫలాలువడివడిగా రూపుదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా కలదు. మునుపటి మూసధోరణులతో ముందుకెళితే ఏళ్ళకు,ఏళ్ళు గడిచినా బంగారుతెలంగాణ నిర్మించుకోవడం గగనమవుతుంది. తెలంగాణలోని వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకుని ఎంతోమంది ఉద్యమించి,చివరికి

తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రతిఫలించిన తరుణంలో అభివృద్ధి ఫలాలు అందుకోవడంలోనూ,అభివృద్ధి తెలంగాణ నిర్మించుకోవడంలోనూఉ ద్యమస్ఫూర్తి ప్రతిబింబించాల్సిన అవసరం ఎంతైనా కలదు.

సుపరిపాలన, బీటలు వారిన తెలంగాణ బంగారు తెలంగాణగా ఆవిష్కరించడమే ధ్యేయంగా మునుపెన్నడూలేనంతగా ప్రభుత్వం,ప్రజలు,ఉ ద్యోగులు మరియు అభ్యున్నతిని ఆకాంక్షించే వారు ప్రభుత్వ ఆశయాలకు తమ వంతు సహాయాన్ని అందించాల్సిన తరుణం ఆసన్నమైంది. అభివృద్ధికి ఆమడ దూరంలో అటవీ ప్రాంతంలో ఆటవిక జీవనం గడిపే ఆదివాసులు ఉన్న ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్,మంచిర్యాల,నిర్మల్ మరియు కుమురం భీం(ఆసిఫాబాద్) నాలుగు జిల్లాలుగా విడివడినాయి.ఆదివాసీల ఆరాధ్య దైవం ఆదివాసీ హక్కుల కోసం ప్రాణమిచ్చిన పోరుబిడ్డ కుమురం భీం సాక్షిగా ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందే తెలంగాణగా రూపుదిద్దుకోవాలి.ఆదివాసీల జీవన విధానం ఆటవికత నుండి ఆధునికత వైపు పయనించే విధంగా పరిపాలన రూపుదిద్దకోవాలి.స్వయం పాలనా విధానము,గిరిజనుల హక్కులు,భూపంపిణీ లాంటి సజావుగా సాగేలా ఆదివాసీల అభివృద్ధిని కాంక్షించి,ఆటవిక మరణాలులేని ఆరోగ్య ఆదిలాబాద్గా ఆదివాసీల జీవితాలు అభివృద్ధి చెందేలా నూతన జిల్లాల పరిపాలన కొనసాగాలి.పోరాటాలకు పురిటిగడ్డగా,ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచి ఖ్యాతి గడించిన వరంగల్ జిల్లా వరగల్ అర్బన్, రూరల్, జనగామ, జయశంకర్, మహబూబాబాద్ గా ఐదు జిల్లాలుగా విడివడింది. చారిత్రక ప్రాధాన్యం గల వరంగల్ విడదీయకూడదని ప్రజల ఆకాంక్ష మేరకు అర్బన్,రూరల్ గా విడిపోయింది. వరంగల్ రూరల్ వ్యవసాయానికి అనువైన,నెలవైన జిల్లా.కానీ వ్యవసాయదారుల అభివృద్ధే ధ్యేయంగా ఒకనాటి రైతుల ఆత్మహత్యలను మరిపించే విధంగా పరిపాలన కొనసాగాలి.తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద పట్టణంగా వరంగల్కు ప్రాధాన్యం కలదు.అలాంటి ప్రాధాన్యం గల జిల్లాలో నగరం రూపురేఖలు మారి గ్రేటర్ వరంగల్ గా రూపుదిద్దుకొన్నది.గ్రేటర్ వరంగల్ లోనూ అభివృద్ధి పరుగులెత్తేలా పరిపాలన రూపుదిద్దుకోవాలి.ఆనాటి అజాంజాహి మిల్లు లాంటి పరిశ్రమలు మూతపడి ఉపాధి,ఉద్యోగఅవకాశాలు సన్నగిల్లాయి.అలనాటి వైభవాన్ని సంతరించుకునేలా మహనగరం అభివృద్ధి చెందాలి.ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచిన అభినవ తెలంగాణ స్వాప్నికుడు ఆచార్య జయశంకర్ జిల్లాలో ముఖ్యంగా ఆదివాసీల సమ్మక్క–సారలమ్మల మేడారం జాతర కొలువుదీరింది. ఏటూరునాగారం లాంటి ఏజెన్సీ ప్రాంతాలు జయశంకర్ జిల్లాలోకి చేర్చబడ్డాయి. అభివృద్ధి ఫలాలు సకాలంలో అందక, జిల్లా కేంద్రానికి వందల కిలోమీటర్ల దూరంలో ఆటవిక జీవనం సాగిస్తున్న ఆదివాసీల జనాభా అధికంగా కలదు. వర్షాకాలంలో అతిగా కురిసే వర్షాలకు వాగులు,వంకలు పొంగి పొర్లి ప్రధాన జీవన స్రవంతికి దూరంగా జీవనం కొనసాగించేవారు. అంటువ్యాధులు,రోగాలు,జ్వరాలు,అతిసారంలాంటి రోగాల బారినపడి జనజీవనం అతలాకుతలం అయ్యేది.అలాంటి దుస్థితిని నివారించే విధంగా ఆరోగ్య ఎమర్జెన్సీ లేని విధంగా ఆదివాసీల జీవనం మెరుగుపడాలి.సిరులు కురిపించే సింగరేణిలో నల్లసూరీడులకు జీవితాలకుభద్రతను పెంచి, భరోసాను కలిగించాలి.మానుకోటగా చారిత్రక ప్రాధాన్యం కలిగిన మహబూబాబాద్ జిల్లాలో గిరిజనులకు కొదవ లేదు.జిల్లాలోని గార్లలో దశాబ్దాలుగా ఏటా దసరా రోజున జాతీయజెండానుఎగురవేయడం ఇక్కడి ప్రత్యేకత.గిరిజనుల జీవితాలు మెరుగుపడే విధంగా జిల్లా పరిపాలన రూపుదిద్దుకోవాలి.జనగామ జిల్లాలోని పలు మండలాలు భూగర్భజలాలు లేక బీటలు వారి నీటికొరతతో అల్లాడిపోయే పరిస్థితి నుంచి కొంత మెరుగ్గా కనపడుతున్నా, కరువుకాటకాలు తాండవించని జిల్లాగా సస్యశ్యామల జనగామ జిల్లా ఆవిర్భవించే విధంగా పునర్నిర్మాణం జరగాలి.

ఆదిలాబాద్,వరంగల్ జిల్లాలే కాక ఆదివాసీలు, అటవీ ప్రాంతంగా ఎక్కువగా ఉన్న ఖమ్మం జిల్లా ఖమ్మం,భద్రాద్రి జిల్లా గా విడిపోయింది.కొత్తగూడెం,భద్రాచలం ప్రాంతాల్లో ఆదివాసీ గూడెలుగా,గ్రామాలుగా విరివిగా ఉన్నాయి.అమాయక ఆదివాసీలకు శ్రమకు తగిన ప్రతిఫలం లభించక శ్రమదోపిడీకిగురవుతున్నారు.గతములో కొన్ని మందులను సైతం డబ్బులు ఎరజూపి ఆదివాసీలపై ప్రయోగించినారని వార్తలు వెలువడ్డాయి. ప్రభుత్వం నుండి లభించే పలు పథకాలు పక్కదారి పడుతున్నాయి.ఇలాంటి మోసాలకు తావులేకుండా ఆదివాసీల సంక్షేమం ధ్యేయంగా అభివృద్ధి వెల్లివిరియాలి. ఇంకా ఇవేకాకుండా వలసలకు మారుపేరులా నిలిచినా పాలమూరు జిల్లా వలసలకు అడ్డుకట్టపడే విధంగా పరిపాలన రూపాంతరం చెందాలి. నేతన్నల ఉరిఖిల్లాగా మారిన సిరిసిల్లా (రాజన్న ) జిల్లా చేనేత నేతన్నల జీవితాల్లో కొత్త కాంతులద్దాలి.అగ్గిపెట్టెలో ఆరుగజాల చీరను నేసిన గతమెంతో ఘనకీర్తిని కలిగిన సిరిసిల్లా బంగారు ఖిల్లాగా మార్పు చెందాలి.మహబూబ్నగర్ లో పసిపిల్లలు,ఆడపిల్లల అమ్మకాలతో అపఖ్యాతిని మూటగట్టుకొన్నది.అపఖ్యాతిని చెరిపేసేలా అక్కడి ప్రజలు జీవితాల్లో మార్పుకు శ్రీకారం చుట్టాలి.ఫ్లోరైడ్బాధితులు అదికంగా గల నల్లగొండ జిల్లా ప్రజల్లో ఫ్లోరైడ్ రహిత సమాజానికి అంకురార్పణ జరగాలి.ఇలా తెలంగాణలో ఒక్కో జిల్లా ఒక్కో ప్రత్యేకమైన సమస్యలతో అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిపోయి,తెలంగాణ వెనుకబాటుకు గురికాబడినది.అలాంటి మునుపటి దుస్థితి తాండవించని విధంగా తెలంగాణ కొంగొత్త తెలంగాణగా,దేశం యావత్తు అబ్బురపడే విధంగా సుభిక్షతెలంగాణ,బంగారు తెలంగాణగా ఆవిష్కరించబడి ప్రత్యేక ఆకాంక్షలను ఆవిష్కృతం చేసుకోవడంలో అద్దంపట్టే విధంగా నిలువాలి అప్పుడే ప్రత్యేక తెలంగాణ కలలు నిజమయి,భారతావనికి ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.

**– జూపల్లి హరిప్రసాద్,**
**బాలసముద్రము, హన్మకొండ, జి.వరంగల్**

# ప్రగతికి పునాదులు చిన్న జిల్లాలు

**చిన్న జిల్లాలు డిజిటల్ గవర్నెన్స్‌కు అనుకూలంగా ఉంటాయి. ప్రతి కుటుంబ వివరాలు, ప్రభుత్వ స్థలాలు, వివిధ విభాగాల ఆఫీసులు, అక్కడ పనిచేస్తున్న అధికారులు వివరాలు, ప్రతిరోజూ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్టికను పరిశీలించడం వీలవుతుంది. ఉదాహరణకు బయోమెట్రిక్, ఆధార్ కార్డు అనుసంధానం చేస్తూ వివిధ సంక్షేమ పథకాలు, పాఠశాల విద్యార్థుల హాజర్, హాస్టల్స్‌లో అక్యుపెన్సీ, జేసీల వద్ద మూలుగుతున్న వివిధ కేసుల వివరాల లాంటి అన్ని అంశాలను మానిటర్ చేయడం సాధ్యమవుతుంది.**

ప్రపంచ బ్యాంకు ఈ మధ్యనే విడుదల చేసిన గణాంకాలను బట్టి ప్రపంచవ్యాప్తంగా 80 కోట్ల నిరుపేదలు (రోజుకు 126 రూపాయల కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు) ఉంటే, వారి లో 22.4 కోట్ల మంది ఇండియాలోనే ఉన్నారు! ఈ ప్రజలను 2030 నాటికల్లా పేదరికం నుంచి విముక్తి చేయాలని లక్ష్యం. ఇప్పటికే గత ప్రభుత్వంలో దాదాపు 80 లక్షల ఇళ్లు కట్టించినప్పటికీ ఇళ్లు లేని నిరుపేదలు ఇంకా ఉన్నారంటే ఎక్కడో లెక్క తప్పిందన్నమాటే.

అలానే ప్రభుత్వ పాఠశాలలు, అర్హులైన ఉపాధ్యాయులు గ్రామగ్రామాన ఉన్నప్పటికీ 60 శాతం మంది ప్రైవేటు విద్యనే కోరుకుంటున్నారు. వైద్య పరిస్థితి కూడా ఇదే విధంగా ఉన్నది. జిల్లా కేంద్ర హాస్పిటల్స్‌లో సదుపాయాలు బాగానే ఉంటాయి. కానీ చాలా సందర్భాల్లో జిల్లా కేంద్రాలు అలంకారప్రాయంగానే ఉన్నాయి. అదేవిధంగా పేద ప్రజలకు ఏవిషయంలోనైనా స్థానికంగా న్యాయం జరుగనప్పుడు జిల్లా కలెక్టర్ లేదా ఎస్పీ లేదా జిల్లాస్థాయి అధికారి దగ్గరికి పోవాలంటే చాలా ప్రయాస పడాల్సి వస్తది. ఏవో కొన్ని అర్బన్ జిల్లాలు కాకుండా అన్నీ అభివృద్ధి సాధించగలగా లి. ఇందుకోసం ప్రతి జిల్లా జనాభా కూడా 7-12 లక్షలు ఉండటం ఎంతో మేలు చేస్తుంది. ఇవి స్మాల్‌గా ఉన్నప్పటికీ స్మార్ట్ జిల్లాలుగా ఆవిర్భవిస్తాయి.

చిన్నప్పుడు ఒక తహసీల్దార్ ఆఫీస్‌కు వెళ్లాలంటే ఒక సంస్థానానికి వెళ్లిన ట్టు ఉండేది. కాని మండల వ్యవస్థ ఏర్పడిన తరువాత పరిపాలన ప్రజల దగ్గరికి వెళ్లిందనడంలో సందేహం లేదు. స్మార్ట్ జిల్లాల వల్ల కలిగే సదుపాయాలను ఒకసారి విశ్లేషిద్దాం.

అమెరికాలో జిల్లాలను కౌంటీస్ అంటారు. ప్రస్తుతం అమెరికాలో 3,144 కౌంటీస్ ఉన్నాయి. అమెరికా దేశ జనాభా దాదాపు 32 కోట్లు అంటే ప్రతి జిల్లాలో (కౌంటీ) సగటున 1,01.781జనాభా ఉంటారు. కౌంటీస్ ఒక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్స్‌గా ఉంటాయి. కౌంటీస్‌లో ఉండే స్కూళ్లు, హాస్పిటల్లు మంచి నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందిస్తాయి. చిన్నచిన్న జిల్లాలుగా ఉండటం వల్లనే ఇది సులువైందని చెప్పవచ్చు. జిల్లా కేంద్రాలన్నీ చాలా వరకు 50 కిలోమీటర్ల లోపే ఉంటాయి. తద్వారా సామాన్య ప్రజలకు కూడా ఇవి అందుబాటులో ఉండటం అతిపెద్ద లాభం. ప్రతి జిల్లా దాదాపు 8-10 లక్షల జనాభా ఉండటం వల్ల జిల్లాల్లో 2.5-3 లక్షల కుటుంబాలు ఉంటాయి.

మనకు ఉన్న టెక్నాలజీ ఉపయోగించి ప్రతి కుటుంబం వివరాలు, వారి ఆర్థిక, విద్య, ఉద్యోగ పరిస్థితులు వారికి అందుతున్న సంక్షేమ పథకాలు, అందవలసిన సంక్షేమ పథకాల గురించి వివరాలు ప్రతి జిల్లా కలెక్టర్, మినిస్టర్, ఎంపీ, ఎమ్మెల్యే దగ్గర కూడా అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా ప్రతి కుటుంబాన్ని పేదరికం నుంచి బయటకు తీసుకుని రావడానికి కావాల్సిన వివరాలు, ప్రతి కుటుంబాన్ని ప్రగతి బాటలో నడుపడానికి తీసుకోవాల్సిన కార్యాచరణ తయారుచేయడానికి అవసరమైన స్మార్ట్ గవర్నెన్స్‌కు దోహదపడుతుంది.

చుక్కాని లేని నావ, గమ్యం లేని ప్రయాణం వ్యర్థ ప్రయత్నం. అలానే ఒక జిల్లా గాని, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే ప్రణాళిక, ప్రజల భాగాస్వా మ్యం, పట్టుదల అవసరం. ప్రతి జిల్లాలోని మానవ అభివృద్ధి సూచికలు (విద్య, ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులు, సంఖ్య, జనన మరణాలు, సామాజిక స్థితిగతులు), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (రోడ్లు, రైలు, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రియల్) వివరాలు, ఆర్థిక వనరులు (వ్యవసాయం, కులవృత్తులు, చేతివృత్తులు, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్, పశు సంబంధ, మత్స్య సంపద, ఉపాధి అవకాశాలు, పరిశ్రమ అవకాశాలు) వివరాలు, సహజ వనరులు (భూమి, వాటి గుణగణాలు, మినరల్స్ జల సంపద, వృక్ష సంపద) వివరాలు సేకరించి, వాటికి అనుగుణంగా ప్రణాళిక రచించడానికి అమలుపరుచడానికి చిన్న జిల్లా లు చాలా అనుకూలంగా ఉంటాయి. జిల్లా కేంద్రానికి వెళ్లినప్పుడు ఒక్కో ఆఫీసు ఒక్కో చోట ఉండటం వల్ల ప్రజలు నానా అవస్థలూ పడుతుంటారు. పరిపాలనా సౌలభ్యం కోసం అన్ని విభాగాలు ఒక్కచోటే ఏర్పాటు చేయడం, వచ్చే ప్రజల కోసం వెయిటింగ్ హాల్స్ ఉండటంతో అన్ని సమస్యల పరిష్కారానికి ఒక వేదిక అవుతుంది.

ప్రణాళిక లేని ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరు లాంటిది. చిన్న జిల్లాలు ఉండటం వల్ల ప్రణాళిక సమాచారం, ప్రణాళిక రచన, అమలు సులువుగా సాగుతుంది. ప్రతి జిల్లాలకు తాత్కాలిక, మాధ్యమిక దీర్ఘకాల ప్రణాళిక అవసరం. ఇందులో అందరినీ భాగస్వామ్యం మరింత అవసరం. మానవ సూచికల ప్రణాళిక, విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక, సాంస్కృతిక పర్యాటకం... ఇలా ఏ అంశంపై అయినా ఒక ప్రణాళిక, దాన్ని సాధించడానికి కాలవ్యవధి తయారు చేసుకోవాలి. తద్వారా వ్యక్తులు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు మారినా ఒక కచ్చితమైన ప్రణాళిక ఉండటం వల్ల ఏం చేయాలి, ఎంత చేశాం, చేయాల్సింది ఎంత ఉంది అనే స్పష్టత ఉంటుంది. జిల్లా పెద్దదిగా ఉన్నప్పుడు చాలా సందర్భాల్లో ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవడం కష్టం. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా వల్ల ప్రజలకు ప్రతిఫలం అందాలి. కేంద్ర, రాష్ట్ర పథకాలు నియోజకవర్గ అభివృద్ధి నిధులు, కలెక్టర్ నిధులు, మినిష్టర్ల నిధులు ఇలా అన్ని ఆర్థిక వనరులను సమన్వయం చేసుకొని ఒక ప్రణాళికాబద్ధంగా అంచెలంచెలుగా అభివృద్ధి పనులు అమలు

చేసుకుంటూ పోతే కచ్చితంగా ప్రగతి పరుగులు పెడుతుంది.

ఏ విషయంలోనైనా సరే పర్యవేక్షణ లేకుండా ఫలితం రాదు. మొన్నటివరకు జిల్లా కేంద్రం నుంచి మారుమూల గ్రామానికి వెళ్లాలంటే కనీసం 2-3 గంటలు పట్టేది. కానీ కొత్త జిల్లాలన్నీ 50 కిలో మీటర్ల లోపల ఉండటం వల్ల జిల్లా అధికారులు ప్రతిరోజూ క్షేత్రస్థాయి లో పర్యటన చేయడానికి వీలుపడుతుంది. దాని వల్ల ఇటు ఉద్యోగులు, అటు అభివృద్ధి పనుల పర్యవేక్షణ సులభమవుతుంది.

చిన్న జిల్లాలు డిజిటల్ గవర్నెన్స్‌కు అనుకూలంగా ఉంటాయి. ప్రతి కుటుంబ వివరాలు, ప్రభుత్వ స్థలాలు, వివిధ విభాగాల ఆఫీసులు, అక్కడ పనిచేస్తున్న అధికారులు వివరాలు, ప్రతిరోజూ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్టికను పరిశీలించడం వీలవుతుంది. ఉదాహరణకు బయోమెట్రిక్, ఆధార్ కార్డు అనుసంధానం చేస్తూ వివిధ సంక్షేమ పథకాలు, పాఠశాల విద్యార్థుల హాజర్, హాస్టల్స్‌లో అక్యుపెన్సీ, జేసీల వద్ద మూలుగుతున్న వివిధ కేసుల వివరాల లాంటి అన్ని అంశాలను మానిటర్ చేయడం సాధ్యమవుతుంది. దాంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ అభివృద్ధి పనులు చేయవచ్చు. ప్రతి విభాగానికి డిజిటల్ గవర్నెన్స్ ద్వారా అనుసంధానం చేస్తే తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ప్రతి జిల్లాలో హింసాత్మక ధోరణి ఉన్న గ్రామాలు, వ్యక్తులు, సముదాయాలు ఉంటాయి. నేరాలను నియంత్రించడంలోనూ, నేరాల నివారణలోనూ చిన్నజిల్లాలు అనుకూలంగా ఉంటాయి. మొత్తంగా చూస్తే చిన్న జిల్లాలతో సమగ్రాభివృద్ధితో శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లుతాయి.

\- ఎస్.పి.పి.

# డ్వాక్రా ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్



స్వయం సహాయక సంఘాల మహిళలు తమ శక్తిని ప్రపంచానికి చాటి చెబుతున్నారని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దేశవ్యాప్తంగా డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ లభిస్తుండటమే ఇందుకు నిదర్శనమని మంత్రి చెప్పారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకం, ప్రదర్శన నిమిత్తం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) పీపుల్స్ ప్లాజా (హైదరాబాద్)లో ఏర్పాటు చేసిన తెలంగాణ డ్వాక్రా బజార్ (సరస్-2016)ను మంత్రి జూపల్లి ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని, ఆయా సంఘాలు తయారు చేసే వస్తువులు, ఆహార ఉత్పత్తులకు మంచి ఆదరణ ఉందన్నారు. అమెజాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఆన్‌లైన్ ద్వారా డ్వాక్రా ఉత్పత్తులను అమ్ముకునే వెసులుబాటు కల్పిస్తున్నాయన్నారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం ఉదారంగా రుణాలను అందించాలని బ్యాంకర్లకు మంత్రి జూపల్లి విజ్ఞప్తి చేశారు. అప్పటి సెర్ప్ సీఈవో అనితా రాంచంద్రన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారి డ్వాక్రా బజార్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా బజార్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి అన్ని స్టాళ్లను పరిశీలించి వసతుల కల్పన గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సెర్ప్ డైరెక్టర్లు రాజేశ్వర్‌రెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్‌రావు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న డ్వాక్రా బజార్ స్టాల్స్: సెర్ప్ ఏర్పాటుచేసిన డ్వాక్రా బజార్ స్టాళ్లలో తెలంగాణతో పాటు దేశంలోని 17 రాష్ట్రాలకు చెందిన డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు వినియోగదారులను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా సిరిసిల్ల చేనేత, పోచంపల్లి చీరలు, కొండపల్లి బొమ్మలు, సోలార్ లైట్లు, గృహ అలంకరణ వస్తువులు, వెదురు బొమ్మలు, ఆటవస్తువులు సందర్శకులను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. డ్వాక్రా బజార్‌లో ఏర్పాటు చేసిన 325 స్టాళ్లలో మొత్తం రూ.5 కోట్ల విలువైన వస్తువులను ప్రదర్శన, అమ్మకానికి ఉంచినట్లు అధికారులు తెలిపారు.

# 31 జిల్లాలకు కలెక్టర్లు, కొత్త పోలీస్ కమిషనర్లు, డిసిపీలు

తెలంగాణలో అదనంగా 21 కొత్త జిల్లాలు ఏర్పడుతున్న నేపథ్యంలో మొత్తం 31 జిల్లాకు సంబంధించి కలెక్టర్లను, ఎస్పీలను సరుబాటు చేసి నియామకం చేసింది. ఈ మేరకు ఆయా అధికారులకు కేటాయించిన జిల్లాలో బాధ్యతలు తీసుకొన్నారు. పాత జిల్లాల కలెక్టర్లను కూడా బదిలీ చేశారు. 11.10.2016 ఉదయం 11.13 గంటలకు మంత్రులతో పాటు కలెక్టర్లు కొత్త జిల్లాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, నిజామబాద్ కలెక్టర్లను యధావిధిగా కొనసాగిస్తున్నారు. వరంగల్ కమీషనర్‌గా ఆకున్‌సబర్వాల్, కరీంనగర్ కమీషనర్‌గా కమలాసన్‌రెడ్డి, సిద్దిపేట కమీషనర్‌గా శివ కుమార్, సెంట్రల్‌జోన్ డిసిపిగా జ్యోయల్ డెవీస్, నిజామాబాద్ కమీషనర్‌గా కార్తికేయ, శంషాబాద్ డీసీపిగా పద్మజారెడ్డి, మాదాపూర్ డిసిపిగా విస్సా ప్రసాద్, రామగుండం కమిషనర్‌గా విక్రజిత్ దుగ్గల్, ఖమ్మం పోలీస్ కమీషనర్‌గా షానవాజా ఖాసీం.

| | జిల్లాలు | కలెక్టర్లు | జేసీలు |
|---|---|---|---|
| 1. | ఆదిలాబాద్ | జ్యోతి బుద్ధ ప్రకాశ్ | సురేష్ పోతార్ |
| 2. | మంచిర్యాల | ఆర్.వి. కర్నన్ | జె.సుధాకర్‌రావు |
| 3. | నిర్మల్ | ఇలంబర్తి | సిహెచ్. శివలింగయ్య |
| 4. | కోమరంభీం అసిఫాబాద్ | ఎం.చంపాలాల్ | వి.అశోక్‌కుమార్ |
| 5. | నిజామాబాద్ | యోగితా రాణా | రవీందర్‌రెడ్డి |
| 6. | కామారెడ్డి | ఎస్.సత్యనారాయణ | కోటా శ్రీనివాస్ |
| 7. | కరీంనగర్ | సర్ఫరాజ్ అహ్మద్ | టి.వీరభద్రమయ్య |
| 8. | పెద్దపల్లి | అలుగు వర్షిణీ వి.ఎస్. | ఎస్.ప్రభాకర్ రెడ్డి |
| 9. | జగిత్యాల | ఎ.శరత్ | ఎ.నాగేంద్ర |
| 10. | సిరిసిల్లరాజన్న | డి.కృష్ణభాస్కర్ | షేక్ యాస్మీన్ బాషా |
| 11. | వరంగల్ అర్బన్ | ఆమ్రపాలి కటా | ఎన్.దయానంద్ |
| 12. | వరంగల్ రూరల్ | పాటిల్ ప్రశాంత్‌జీవన్ | ఎం.హరిత |
| 13. | మహబూబాబాద్ | ప్రితీ మీనా | ఎం.రామకిషన్ |
| 14. | భూపాలపల్లి(జయశంకర్) | ఎ.మురళి | డి.అమోయ్‌కుమార్ |
| 15. | జనగామ | ఎ.శ్రీ దేవసేన | జె. శివ శ్రీనివాస్ |
| 16. | ఖమ్మం | లోకేష్ కుమార్ | టి.వినయ్ కృష్ణారెడ్డి |
| 17. | భద్రాద్రి (కొత్తగూడెం) | రాజీవ్‌గాంధీ హనుమంతు | సురభి సత్తయ్య |
| 18. | నల్లగొండ | గౌరవ్ ఉప్పల్ | నారాయణరెడ్డి |
| 19. | సూర్యపేట | సురేంద్ర మోహన్ | డి.సంజీవ్‌రెడ్డి |
| 20. | భువనగిరి | అనితా రామచంద్రన్ | జి.రవి |
| 21. | మెదక్ | భారతి హోలికేరి | కె.వి.సురేష్‌బాబు |
| 22. | సంగారెడ్డి | కె.మాణిక్‌రాజ్ | వి.వెంకటేశ్వర్లు |
| 23. | సిద్ధిపేట | వెంకట్రామరెడ్డి | హనుమంతరావు |
| 24. | హైదరాబాద్ | రాహుల్‌బొజ్జా | కె.నిఖిల |
| 25. | రంగారెడ్డి | రఘునందన్‌రావు | సుందర్ అబ్నర్ |
| 26. | మేడ్చల్ (మల్కాజగిరి) | ఎం.వి.రెడ్డి | కె.ధర్మారెడ్డి |
| 27. | వికారాబాద్ | డి. దివ్య | కె.కృష్ణారెడ్డి |
| 28. | మహబూబ్‌నగర్ | రోనాల్డ్‌రోజ్ | శివకుమార్‌నాయుడు |
| 29. | వనపర్తి | శ్వేతా మహంతి | జె.నిరంజన్ |
| 30. | నాగర్‌కర్నూల్ | ఇ.శ్రీధర్ | ఎస్.వెంకటావు |
| 31. | గద్వాల జోగులాంబ | రజత్‌కుమార్ షైనీ | ఎస్.సంగీత |

# 31 జిల్లాలు, 68 రెవెన్యూ డివిజన్లు, 584 మండలాలు

## 21 కొత్త జిల్లాలు, 25 కొత్త రెవెన్యూ డివిజన్లు, 125 కొత్త మండలాలు

దసరా నుంచి తెలంగాణలో ప్రతిపాదిత జిల్లాలు 21 కలుపుకుని మొత్తం 31 జిల్లాలు వచ్చాయి. రెవెన్యూ డివిజన్లు మొదట్లో 44 ఉండగా, ఇప్పుడు కొత్తగా 21 అదనంగా చేరుతున్నాయి. మొత్తం 65 రెవెన్యూ డివిజన్లు, మండలాలు 459 మొదట్లో ఉండగా, కొత్తగా 119 మండలాలు అదనంగా చేరాయి. మొత్తం 578 మండలాలు. వాటి వివరాలు జిల్లావారీగా ఇలా ఉన్నాయి.

| | జిల్లాలు | రెవెన్యూ డివిజన్లు | | | మండలాలు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | పా. | కొ. | మొ. | పా. | కొ. | మొ. |
| 1. | ఆదిలాబాద్ | 2 | 0 | 2 | 13 | 5 | 18 |
| 2. | మంచిర్యాల | 1 | 1 | 2 | 14 | 4 | 18 |
| 3. | నిర్మల్ | 1 | 1 | 2 | 13 | 6 | 19 |
| 4. | ఆసిఫాబాద్ | 1 | 1 | 2 | 12 | 3 | 15 |
| 5. | కరీంనగర్ | 1 | 1 | 2 | 12 | 4 | 16 |
| 6. | జగిత్యాల | 1 | 1 | 2 | 15 | 3 | 18 |
| 7. | పెద్దపల్లి | 2 | 0 | 2 | 11 | 3 | 14 |
| 8. | సిరిసిల్ల (రాజన్న) | 1 | 0 | 1 | 9 | 4 | 13 |
| 9. | నిజామాబాద్ | 3 | 0 | 3 | 19 | 8 | 27 |
| 10. | కామారెడ్డి | 1 | 2 | 3 | 17 | 5 | 22 |
| 11. | వరంగల్ (అర్బన్) | 1 | 0 | 1 | 7 | 4 | 11 |
| 12. | వరంగల్ (రూరల్) | 1 | 1 | 2 | 14 | 1 | 15 |
| 13. | భూపాలపల్లి | 1 | 1 | 2 | 17 | 3 | 20 |
| 14. | జనగాం | 1 | 1 | 2 | 11 | 2 | 13 |
| 15. | మహబూబాబాద్ | 1 | 1 | 2 | 12 | 4 | 16 |
| 16. | ఖమ్మం | 2 | 0 | 2 | 20 | 1 | 21 |
| 17. | భద్రాద్రి (కొత్తగూడెం) | 2 | 0 | 2 | 17 | 6 | 23 |
| 18. | మెదక్ | 1 | 2 | 3 | 15 | 5 | 20 |
| 19. | సంగారెడ్డి | 1 | 2 | 3 | 19 | 7 | 26 |
| 20. | సిద్దిపేట | 1 | 2 | 3 | 17 | 5 | 22 |
| 21. | మహబూబ్‌నగర్ | 2 | 0 | 2 | 21 | 5 | 26 |
| 22. | వనపర్తి | 1 | 0 | 1 | 9 | 5 | 14 |
| 23. | నాగర్‌కర్నూల్ | 1 | 2 | 3 | 16 | 4 | 20 |
| 24. | గద్వాల (జోగులాంబ) | 1 | 0 | 1 | 9 | 3 | 12 |
| 25. | నల్లగొండ | 3 | 0 | 3 | 26 | 5 | 31 |
| 26. | సూర్యాపేట | 1 | 1 | 2 | 18 | 5 | 23 |
| 27. | యాదాద్రి | 1 | 1 | 2 | 14 | 2 | 16 |
| 28. | వికారాబాద్ | 1 | 2 | 3 | 17 | 1 | 18 |
| 29. | మేడ్చల్ (మల్కాజగిరి) | 1 | 1 | 2 | 8 | 6 | 14 |
| 30. | రంగారెడ్డి | 3 | 1 | 4 | 21 | 6 | 27 |
| 31. | హైదరాబాద్ | 2 | 0 | 2 | 16 | 0 | 16 |
| | **మొత్తం** | **43** | **25** | **68** | **459** | **125** | **584** |

# తెలంగాణ రాష్ట్రంలో క్రొత్త జిల్లాల ఏర్పాటు

## ప్రజలముందుకు పాలన - వికేంద్రీకరణ వలన అభివృద్ధిపథంలో

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యతకు, సుపరిపాలనందించాలనే లక్ష్యంతో, గ్రామీణులకు 'ఎస్.కె. డే' చూపిన మార్గంలో సౌకర్యాల కల్పనతో ప్రజల ఇంటి ముంగిట పాలనను అందించాలనే ఉద్దేశ్యంతో నూతనంగా 21 జిల్లాలను ఏర్పాటు చేసింది అవి 12.10.2016న దసరా పండుగ




నుండి అమలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజయం. రాష్ట్ర ప్రభుత్వ సారధి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు యొక్క రాజకీయపాలనా చతురతకు తార్కాణం అని చెప్పవచ్చును తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 10 జిల్లాలు అవి, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ అదిలాబాద్ మరియు కరీంనగర్‌లు. ఈ పది జిల్లాల్లో 458 మండలాలు, 8679 గ్రామపంచాయతీలు, 119 మంది శాసన సభ్యులు 40 మంది శాసన మండలి సభ్యులు, 17 మంది లోక్ సభ సభ్యులు, 4 రాజ్యసభ్యులు ప్రాతినిధ్యం ఉండెడిది. నూతన పథకాలు, కార్యక్రమాలలో ప్రభుత్వం ప్రశాంతంగా నడుస్తుంది. నూతన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వద్ద నుండి నక్సలైట్లు సమస్యల తక్కువయినాయి. శాంతి భద్రతలకు ఏ విధంగాను డోకాలేకుండ నడుస్తుంది. రాష్ట్రం నూతన పథకాలను మొదటి కమ్యూనిటీ డవలప్‌మెంట్ రధసారధి నెహ్రూ అనుంగు శాఖ మంత్రి ఎస్.కె.డే సూచించిన పథకంగా స్వపరిపాలనకు 1959లో మహబూబ్‌నగర్ జిల్లాలో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌చే ప్రారంభించబడిన పంచాయతీ శాఖ మూడిందల స్థాయి పంచాయతీ, బ్లాక్, జిల్లా పరిషత్‌లుతో రెండో రాష్ట్రంగా ముందుకు నడుస్తుంది.

**ఆసరా:**

దీన్ని రూ. 200 నుండి రూ1000 పెంచి అమలు చేస్తూ చంద్రశేఖర్‌రావు పేదల ప్రశంసలను పొందారు.

**ఆహారభద్రత:**

పేద ప్రజలకు తెల్లకార్డుదారులకు మనిషికి ఒక్కంటికి 6 కేజీల బియ్యం 1రూ. అందజేయుట

**కళ్యాణలక్ష్మి - షాదీముబారక్:**

పేద ఆడపిల్లలకు పెళ్ళిళ్ళకు రూ. 50వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందజేయుట

**ఆరోగ్య లక్ష్మి:**

పేదలకు వైద్య ఆరోగ్య సందుపాయాలకు కావలసిన ముఖ్యమైన అవసరం 104, 108 వైద్య చికిత్సకు చేర్చే ట్రాన్సుపోర్టులు కల్పన.

**విద్య :**

అందరికి ఉచిత విద్య పి.జి.టు కేజి అందజేయవలయుననే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకెళుతున్నారు.

**త్రాగునీరు సరఫరా:**

అందరికి త్రాగునీరు అందజేయు నిమిత్తం "భగీరధ" పేరుతో గ్రామగ్రామానికి కుళాయి నీరు అందించడం ద్వారా ప్రజలకు సౌకర్యాల లభ్యత

## జిల్లాలు

**అవి మొత్తం - పాతవి - కొత్తవి**

| | | |
|---|---|---|
| 1. అదిలాబాద్ | 4. వరంగల్ (అర్బన్) | 7. మెదక్ |
| మంచిర్యాల | వరంగల్ (రూరల్) | సంగారెడ్డి |
| నిర్మల్ | మహబూబాబాద్ | సిద్ధిపేట |
| ఆసిఫాబాద్ (కొమరంభీం) | జయశంకర్ బూపాలపల్లి | 8. హైదరాబాద్ |
| 2. నిజమాబాద్ | జనగామ | 9. రంగారెడ్డి |
| కామారెడ్డి | 5. ఖమ్మం | మేడ్చల్ |
| 3. కరీంనగర్ | కొత్తగూడెం | వికారాబాద్ |
| పెద్దపల్లి | 6. నల్గొండ | 10. మహబూబ్‌నగర్ |
| జగత్యాల | సూర్యపేట | వనపర్తి |
| సిరిసిల్లా రాజన్న | యాదాద్రి భువనగిరి | నాగర్ కర్నూల్ |
| | | జోగులాంబ గద్వాల్ |

**డబుల్ బెడ్‌రూం హౌస్** నిర్మాణం ను వేగవంతం చేయుట

ఈ గ్రామ జ్యోతి పథకం అమలును కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 128 పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలుపరుస్తుంది. దీని ద్వారా గ్రామాలలో నున్న అట్టడుగునున్న శ్రామిక జనం కు పథకం యొక్క లబ్ధి చేకూరుతుంది. ఈ పథకంను సెర్ఫ్ గ్రామపంచాయతీలు క్రింది స్థాయిలలో అమలు చేసి చూపించి ముఖ్యమంత్రి ఆశయ సాధనకు కృషి చేస్తుంది.

ఈ పథకాలతో పాటు రాష్ట్రపాలనను వికేంద్రీకరించుట ద్వారా జిల్లా పాలన గ్రామీణులకు తమ శాఖల ద్వారా చేరువ చేసేందుకు రాష్ట్రంలో నున్న 10 జిల్లాల స్థాయిలో మరో 21 జిల్లాలుగా విభజించి రాష్ట్రపాలనను ప్రజల వద్దకు చేర్చడం జరిగింది. ఇది పాలనా వికేంద్రీకరణ సంస్కరణలలో భాగంగా చేయడంతో ఎందరో ప్రజలు, నాయకులు ప్రశంసించడం జరిగింది1974 సం॥ రాష్ట్ర పాలనా సంస్కరణల చట్టంకు సవరణలు ఆర్డినెన్సు రూపంలో 21 జిల్లాలను నూతనంగా ఏర్పరచడం జరిగింది. అందులో రెవెన్యూ డివిజన్లు, మండలాభివృద్ధి కేంద్రాలు, పాలన సౌలభ్యం కొరకు గ్రామ పంచాయతీలను పునరేకీకరణ చేయడం జరిగింది. ఆవిధంగా ముఖ్యమంత్రి టిఆర్ఎస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో చేసిన వాగ్ధానాలను నెరవేర్చి "ప్రజల ఇంటి ముందుకు పాలనను తేవడం జరిగింది. దీని వలన రెండ లక్ష్యాలు నెరవేరుతాయి. నీతి ఆయోగ్ ద్వారా వచ్చే గ్రాంట్లు జిల్లాకు 50 కోట్ల నిధులు తెలంగాణ రాష్ట్రంకు అందుతాయి. రాష్ట్ర ప్రజలకు జనాభా పరంగా కేటాయించే నిధులు మనిషికి సంవత్సరానికి నీతి ఆయోగ్ క్రింద కేంద్రం యిచ్చే రూ.350లు కూడా సక్రమంగా వినియోగించేందుకు దోహదం చేయుటేగాక కేంద్ర పథకాలైన బ్యాంకు సంస్కరణలు, ఇన్సురెన్సు చేయుటకు, గ్రామాలలోను పలు నిత్యావసర విషయాలను ప్రజలకు చేరులాగున చేయుటకు నూతన జిల్లా పరిపాలన ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. యం.జి.ఎన్.ఆర్.ఇ.జి.యస్ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయుటకు ఈ నూతన పాలనా సంస్కరణలు ఎంతగానో దోహదం చేస్తాయి.

పాలనను ప్రజలకు చేరవేయుటలో ఎంతో ఉపయోగపడతాయి. ఎగువ నుండి దిగువ స్థాయి సామాన్యుడిచేరు విధంగా లక్ష్యాలను పున:రంకితం చేయడం జరుగుతుంది.

జిల్లాల పునర్విభజనవలన ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారు సంఖ్య ఈ మేరకు పెరిగే అవకాశాలున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిధులను తలసరి గ్రాంటులను తల ఒక్కంటికి అనే ప్రాతిపదికన రాష్ట్రాలకు అందిస్తుంది. నూతనంగా ఏర్పడిన రాష్ట్రానికి ఇచ్చే వెనుక బడిన జిల్లా ప్రత్యేక గ్రాంటులు నిధులందించాలని స్పష్టంగా ఉన్నందున ఈ మేరకు కేంద్రం పరిశీలన చేస్తే తాత్కాలికంగా కొంతమేలు జరుగుతుంది. తెలంగాణలో 31 జిల్లాల ఏర్పాటు తర్వాత పాలన యంత్రాంగం యొక్క మార్పులు చోటు చేసుకొంటాయి. ప్రతి కార్యక్రమాన్ని జిల్లాల స్థాయి మంత్రులు, ఎం.ఎల్.ఏలు మండలి అధ్యక్షులు, ఇతర నేతలు దగ్గరుండి ప్రతీ కార్యక్రమము పర్యవేక్షణ చూసుకొనే అవకాశం ఏర్పడుతుంది. జిల్లాల విభజన ప్రజా ప్రతినిధుల గౌరవంను మరింతగా పెంచుతుంది. ప్రజాప్రతినిధులు పథకాలను దగ్గరుండి అమలు చేయించుటకు అవకాశం ఏర్పడుతుంది. ప్రజలకు పథకాల ఫలితాలు ఏవిధంగా చేరుతున్నాయనే ఫీడ్ బ్యాక్‌ను తీసుకొనేందుకు వెసులుబాటు కలుగుతుంది.

జిల్లా కలెక్టర్లు మరింత పారదర్శకంగా పనిచేయాల్సి ఉంటుంది. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కూడా ఎక్కువ రోజులు జిల్లాలో మకాం వేసి పనులు పర్యవేక్షణకు చొరవ తీసుకొనవచ్చును. జిల్లాల విభజనవలన పారదర్శకత పెరిగి అవినీతిలేనిపాలన సాధ్యమవుతుంది.

కొత్త జిల్లాల ఏర్పాటు వలన పరిపాలనా వికేంద్రీకరణ జరిగినప్పటికి అధికారులు, సిబ్బందిని కేటాయించడంలో మరింత హేతు బద్ధంగా వ్యవహారించవచ్చును. కొన్ని అవసరంలేని శాఖల్లో సిబ్బందిని తగ్గించి, అవసరమైన శాఖల సంఖ్యను పెంచి పాలనను ప్రజలవద్దకు చేరులాగున చేస్తుందని చెప్పవచ్చును.

- డా॥ కె.ఆసయ్య
సి.ఎం.పి

# ఆదర్శ గ్రామాలను సందర్శించిన జిల్లా పంచాయితీ అధికారుల బృందం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ గారి ఆదేశాల ప్రకారము రాష్ట్రంలోని వివిధ జిల్లాల, జిల్లా పంచాయితీ అధికారులు మరియు డివిజినల్ పంచాయితీ అధికారుల బృందం మహబూబ్‌నగర్ జిల్లాలోని నిజలాపూర్ మరియు గంట్లవెల్లి గ్రామాలను సందర్శించారు.

అడ్డాకుల మండలంలోని నిజాలపూర్ గ్రామాన్ని సందర్శించారు. సర్పంచ్ ఇంద్రయ్య సాగర్ నేతృత్వంలో గ్రామజ్యోతి కార్యాచరణ కమిటి సభ్యులు గ్రామానికి చేరుకున్న అధికారుల బృందానికి స్వాగతం పలికారు. తరువాత గ్రామంలోని వీధులన్ని తిరిగి గ్రామంలోని అమలు అయిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రధానంగా ఇంటింటికి నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడుగుంతల నిర్మాణం అంతర్గత సిమెంట్ రోడ్లు మరియు నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి శుద్దజల ప్లాంటును సందర్శించారు. ఈ కార్యక్రమాల అమలుకు, ఆర్థిక సహకారం నిర్మాణం, విధి విధానలు, ప్రజల భాగస్వామ్యం గురించి, సర్పంచ్ గారిని మరియు కమిటీ సభ్యులను అడిగితెలుసుకున్నారు.

**విధుల సందర్శన:**

అనంతరం సర్పంచ్ ఇంద్రయ్య సాగర్ అధ్యక్షతన దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశములో పాల్గొన్నారు. బి. వెంకటయ్య జిల్లా పరిషత్ ట్రైనింగ్ మేనేజర్ గ్రామానికి అధికారులు వచ్చిన ఉద్దేశం గురించి గ్రామస్థులకు వివరించి, వచ్చిన అధికారుల బృందాన్ని సభలో పరిచయం చేసినారు.

తరువాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ నర్సింగ్ రావు మాట్లాడుతూ నిజాలాపూర్ గ్రామం అనతికాలంలోనే అభివృద్ధి వైపు దూసుకపోతుందని ఇందుకు సర్పంచ్ విశేష కృషి కార్యాచరణ కమిటీ సభ్యుల సహకారం. గ్రామ ప్రజల భాగస్వామ్యం అభినందనీయం, హర్షించదగ్గ విషయం అని అన్నారు.

అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా పంచాయితీ అధికారి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ ఆదేశాల ప్రకారం గ్రామజ్యోతి కార్యక్రమంలో ఆదర్శ గ్రామాలను సందర్శించి గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికల తయారు, విధానం కమిటీ సభ్యుల పాత్ర, గ్రామాభివృద్ధిలో వారి భాగస్వామ్యం, ఆయా కమిటీల సమావేశాల నిర్వాహణ పద్దతుల గురించి అధికారులందరు అధ్యయనం చేయుండని తెలువడంతో, ఈ రోజు మన గ్రామాన్ని సందర్శించడమైనదని తెలిపారు.

నిజాలాపూర్ అను ఈ గ్రామం వనపర్తి సంస్థానంలో ఉన్నది, ఇక్కడి ప్రజలు, నీతి, నిజాయితితో ఉన్నందున అన్ని నిజాలే చెబుతారు కావున ఈ గ్రామానికి నిజాలాపూర్ అను పేరు పొందిందని చెప్పారు.

ఈ గ్రామం ఆదర్శ గ్రామంగా వెలుగులోకి రావడానికి, విస్తరణ అధికారి ప్రభాకర్ చొరవ, కృషి చాలా గొప్పదని వారిని అభినందించారు, ప్రభాకర్ ఎక్కువ సమయాన్ని ఈ గ్రామానికి కేటాయించి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అభివృద్ధి పట్ల ప్రజల్లో మార్పు తీసుకవచ్చే విధంగా నిరంతరం శ్రమించడం వల్ల ఈ స్థాయికి వచ్చిందన్నారు.

సర్పంచ్ శ్రీ ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ, మా గ్రామాన్ని సందర్శించి ఇక్కడి అభివృద్ధిని తెలసుకొని, ఇంకా సాధించవలసిన అభివృద్ధి గురించి, సలహాలు ఇవ్వడానికి వచ్చిన జిల్లా పంచాయితీ మరియు డివిజనల్ పంచాయితీ అధికారుల బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.

గ్రామంలో, అమలుచేసిన వివిధ అభివృద్ధి పథకాలగురించి వివరిస్తూ మా గ్రామానికి జిల్లా పంచాయితీ అధికారి వచ్చి మా యొక్క సమావేశం, ప్రజల భాగస్వామ్యాన్ని చూసి, హర్షం వ్యక్తం చేసి, ఈలాంటి ఇంతటి ప్రజల భాగస్వామ్యం ఉంటే గ్రామాన్ని అద్భుతంగా చేయవచ్చు, కాబట్టి మీరు ముందుగా పారిశుధ్యంపై దృష్టి సారించి, గ్రామంలో, మరుగుదొడ్లులేని ప్రతి ఇంటికి, మరుగుదొడ్డి నిర్మాణం చేయించేల చర్యలు తీసుకోవాలని చెప్పడంతో, మేము ఆ కార్యక్రమానికి పూనుకున్నాం.

ప్రజలందరు సమ్మతి తెలిపారు, కమిటీ సభ్యులందరు భాధ్యత తీసుకున్నారు. మహిళా సంఘాలు చురుగ్గా పాల్గొన్నారు. కేవలం 100 రోజుల్లోనే మొత్తం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేశామని తెలిపారు.

గ్రామజ్యోతి స్పూర్తితో, మా గ్రామాన్ని దత్తతీ తీసుకున్న మాన్యశ్రీ గౌ॥ శాసనసభ్యులు శ్రీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు 100 రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యాన్ని సాధించినందుకు రూ.51000/- ప్రోత్సాహన్ని అందిచారు. దీంతో మాలో మా ప్రజల్లో ఇంకా ఉత్సాహం పెరిగింది. ప్రజలు ఇలా అందరి భాగస్వామ్యంతో ఇంకుడ గుంతల నిర్మాణం కూడా పూర్తి చేశాం.

స్వచ్ఛందంగా ఇంటింటికి రూ.500/- విరాళాలు సేకరించి, బాలవికాస్ అను సంస్థ వారి ఆర్థిక సహాయంతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించుకున్నాం ఏ సమావేశం నిర్వహించిన ప్రజలందరు పాల్గొంటారు. వారందరి సమక్షంలో అభివృద్ధి ప్రణాళికలు, నిర్ణయాలు తీసుకుంటాము నాకు, పంచాయితీ సభ్యుల నుండి గ్రామ జ్యోతి కార్యాచరణ కమిటీ సభ్యుల నుండి మరియు ప్రజల నుండి పూర్తి సహాయ సహకారాలున్నాయి. అలాగే మండల, జిల్లా స్థాయి అధికారుల తోడ్పాటుకూడా మాకు ఉందికాబట్టి నేను ఈ రోజు ఇంత పారదర్శకంగా గ్రామాన్ని అభివృద్ధి చేయగల్గుతున్నాను అని తెలియజేశారు.

శ్రీ వెంకటేశ్వర్లు డి.ఎల్.పి.ఓ. మహబూబ్‌నగర్ మాట్లాడుతూ... ఈ గ్రామం గ్రామజ్యోతి కార్యక్రమంలో వెలుగులోకి వచ్చి డి.పి.ఓ. గారి దృష్టికి వచ్చింది మేము ఒకనాడు ఈ గ్రామానికి సందర్శనకు వచ్చినప్పుడు, ప్రజలు చాలా మంది ఆసక్తితో సమావేశంలో

పాల్గొని గ్రామం అభివృద్ధి గురించి, మరుగుదొడ్ల నిర్మాణం గురించి చర్చిస్తున్నారు. అదే మాకు స్ఫూర్తినిచ్చి వెంటనే డి.పి.ఓ. గారు, కలెక్టర్ గారి దృష్టికి యస్.ఇ., ఆర్.డబ్ల్యూయస్ గారి దృష్టికి తీసుకవెళ్లారు ఆనాటి నుండి ఇక్కడ పనిప్రారంభమైంది. కలెక్టర్‌తో పాటు, యం.ఎల్.ఎ. మంత్రి, జిల్లా అధికారులు అందరు ఇక్కడికి వచ్చి వెళుతుండం జర్గుతుంది. అంతేకాక గ్రామ సభలో భాగంగా నీతి అయోగ్ సభ్యులు కూడా గ్రామాన్ని సందర్శించారు. నాడు పెద్దఎత్తున ప్రజలు గ్రామ సభలో ఉండటంచూసి సంతోషం వ్యక్తం చేసి, గ్రామస్థులను అభినందించి నీతి అయోగ్ రిపోర్ట్‌లో ఇక్కడ గ్రామ అభివృద్ధి తీరును చేర్చుతామని చెప్పారని తెలియచేశారు.

అధికారుల బృందం గ్రామజ్యోతి కార్యాచరణ కమిటీ సభ్యులతో ముఖా ముఖీ చర్చించారు. ఈ చర్చలో ముందుగా గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ యం. భీమయ్య గారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ అభివృద్ధి ప్రణాళికల తయారు నిధుల సమీకరణ, ప్రధాన్యత క్రమంలో వాటికేటాయింపులు గురించి నివేదిక చదివి వినిపించారు.

అనంతరం గ్రామజ్యోతి కార్యాచరణ కమిటి చైర్మన్ / సభ్యులు కమిటి నిర్దేశించుకున్న లక్ష్యాలు, వాటిని అధిగమించడానికి తీసుకోబోయే / అమలు పరిచే వ్యూహాలు విధానాల గురించి, కమిటి వారిగా వారి పరిచయం చేసుకొని, విపులంగా వివరించడం జరిగింది.

గ్రామ మహిళా సంఘాల ప్రతినిధి రామేశ్వరమ్మ మాట్లాడుతూ మేము మా గ్రామంలోని మహిళల మంతా గ్రూపులుగా ఏర్పాడి నేటి వరకు డిఫెంక్టు లేకుండా అన్ని సంఘాలు సక్రమంగా పొందుపులు చేసుకుంటూ గ్రామజ్యోతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకపోవాలనే లక్ష్యంతో గ్రామాభివృద్ధిలో భాగస్వాములై గ్రామంలో శ్రమదానంతో వీధులన్ని పరిశుభ్రం చేసుకుంటున్నామని తెలిపారు. విస్తరణ అధికారి శ్రీప్రభాకర్ సార్ గారు వెల్లవేళల మా గ్రామాలో అందుబాటులో ఉంటూ సెలవురోజుల్లో సైతం మా గ్రామానికి వచ్చి అనేక సమావేశాలు నిర్వహించి మమ్ములను చైతన్యం చేశారు. ఈ క్రమంలో ఇక్కడ మేమంతా మహిళా సంఘాల ఆధ్వర్యములో సిమెంట్ ఇటుకలు తయారుచేసి మరుగుదొడ్ల నిర్మాణానికి తక్కువ ధరకే సరఫరా చేసినాము.

మరుగుదొడ్ల నివారణలో మేమంతా స్వచ్ఛందంగా పాల్గొని నిర్దేశించుకున్న సమయంలోనే పూర్తిచేసుకున్నందుకు మా యం.ఎల్.ఎ. శ్రీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు మాకు రూ.51000/- ప్రోత్సాహక బహుమతి ఇవ్వగా, అట్టి నిధుల నుండి ప్రతి ఇంటికి చెత్త సేకరణ బుట్టలు సరఫరా చేశామని తెలిపారు.

ఆ తర్వాత అధికారుల బృందం కొన్ని ప్రశ్నల రూపంలో కమిటిల సభ్యుల సమాధానాలు రాబట్టారు.

- నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలి.
- పేదరికాన్ని నిర్మూలించాలంటే పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందించాలి.
- పేదరిక నిర్మూలనలో మహిళా సంఘుల సహకారం తీసుకోవాలి.
- మరుగుదొడ్లు నిర్మించి, వాడుకోలేని వారికి జరిమానాలు విధిస్తూ వాడుకునే విధంగా కృషిచేయాలి.
- ఇ.జి.యస్. పనులు లేబర్‌కు ఎక్కువ కల్పించడం ద్వారా గ్రామానికి మౌళిక వసతుల కల్పనకు నిధులు సహకారం అందుతుంది.
- వ్యవసాయ శాఖ అందించు పథకాలు అందరికి రైతులకు అందించాలి.
- కమిటీ మీటింగ్‌లు ఎప్పుడు నిర్వహిస్తారని అడుగగా సేక్రటరీ సమాధానం చెబుతూ ప్రతి నెల మొదటి బుధవారం అని తెలిపారు.
- జి.యస్. నిర్వాహణ తీరు అడిగి తెల్సుకున్నారు.
- 3 రోజుల ముందు నుంచి ప్రకటనచేస్తాం ప్రత్యేకంగా కమీటి సభ్యులు, అందరు కూడా సమాచారం చేరవేస్తారు. కాబట్టి మా గ్రామ సభకు ప్రజలందరు వస్తారని సర్పంచ్‌గారు తెలిపారు.
- గ్రామ సభల్లో లేదా ఇతర సమావేశాల్లో గ్రామ స్థాయి సిబ్బందిని ఆహ్వానించి వారితో సమీక్ష నిర్వహించాలని అధికారులు తెలిపారు.
- మహిళా గ్రూపులన్ని ఎ గ్రేడ్‌లో ఉండాలని తెలిపారు.
- ఇంటి పన్నులు పంచాయితీకి వచ్చి చెల్లించే విధంగా చైతన్యం చేయాలి.

మొత్తంగా గ్రామాన్ని సందర్శించిన అధికారుల బృందం ఇక్కడి అభివృద్ధిని సర్పంచ్‌గారి కృషిని కమిటీ సభ్యుల పనితీరు ప్రజల భాగస్వామ్యంపై హర్షం వ్యక్తంచేసి అభినందించారు.

కమిటీల పనితీరు బాగుంది, ఆయా కమిటీ సభ్యులందరికి వారియొక్క కమిటీ లక్ష్యం పై పూర్తిగా పట్టున్నట్లు మేము పరిశీలించాం మా ప్రాంతంలో అధికారులే అభివృద్ధిలో భాగస్వాములై బలవంతంగా పనులు చేయిస్తున్నాము. కాని మీ గ్రామంలో మీరందరు స్వచ్ఛందంగా, ఉత్సాహంగా, ఊరి అభివృద్ధికి పాటుపడుతున్న వైనం మాకు చాలా సంతోషాన్ని స్ఫూర్తిని ఇచ్చింది అని ఇక్కడితోనే ఆగి పోకుండా, ఇంకా ముందుచూపుతో సుస్థిర అభివృద్ధి దిశగా గ్రామాన్ని నడిపించాలని గ్రామస్తులందరికి అభినందనలు తెలిపారు.

ఉదయము 11 గంటలకు నుండి మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు అధికారుల బృందం గ్రామంలో గడిపింది శ్రీ నారాయణ డి.ఎల్.పి.ఓ. గారు వచ్చిన అధికారుల బృందానికి గ్రామస్థులకు ధన్యవాదములు తెలిపారు.

చివరగా శ్రీ చంద్రశేఖర్ కార్యదర్శి గారు కూడా గ్రామంలో అందిస్తున్న సేవలను గుర్తించి వచ్చిన అధికారుల బృందం పూలమాలతో సన్మానించి అభినందించారు. జిల్లాలోని డిపిఓ మరియు డిఎల్‌పిఓలు పాల్గొన్నారు.

శ్రీ బి. వెంకటయ్య జిల్లా పరిషత్ ట్రైనింగ్ మేనేజర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. శ్రీ నర్సింగ్ రావు, యం.పి.డి.ఓ, ప్రభాకర్ పి.ఆర్ & ఆర్.డి. యం.పి.పి. కమలమ్మ, కార్యదర్శి చంద్రశేఖర్ వివిధ కమిటీల చైర్మన్‌లు, సభ్యులు, వి.డి.సి., చైర్మన్ భీమయ్య మరియు వార్డు సభ్యులు, గ్రామ జ్యోతి కార్యచరణ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**- బి. వెంకటయ్య,**
**డిటిఎం, మహబూబ్‌నగర్**

# తెలంగాణ "పంచాయతీరాజ్" వ్యవస్థ స్వరూప స్వభావాలు

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు...70 శాతం ప్రజలు నేటికీ గ్రామాల్లోనే నివసిస్తున్నారు. దేశ స్వరూప స్వభావాలెరిగినవాడు కనుకే, భావి భారతం పల్లెల్లోనే ఉందని, గ్రామ స్వరాజ్యమే అంతిమ లక్ష్యమని బాపూజీ చెప్పారు. గాంధీజీ తర్వాత భూదానోద్యమ సారథి ఆచార్య వినోభాబావే గ్రామీణ భారతంపై కొంత శ్రద్ధ చూపారు. గ్రామస్తుల సంఘటిత, స్వయంకృషితో అన్నాహజారే రాలేగావ్ సిద్దిని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్ది కొత్త ఆశలు రేపారు. అక్కడక్కడ ఒక రాజేందర్‌సింగ్, ఓ అరుణ్‌రాయ్‌లాంటివాళ్లు రాజస్థాన్ గ్రామాల వికాసానికి తోడ్పాటును అందించారు. కేరళ వంటి రాష్ట్రాల్లో స్థానిక చైతన్యం, వరుసగా ప్రభుత్వాలు ప్రాధాన్యతనివ్వడం వంటి కారణాల వల్ల స్థానిక సంస్థలు బలోపేతమై గ్రామం కొంత నిబ్బరంగా ఉంది. గ్రామ స్వరాజ్యం కోసం గాంధీజీకన్న కలలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. స్థానిక సంస్థల వ్యవస్థను పటిష్టపరిచి పారదర్శకంగా పాలన కొనసాగించేందుకు చర్యలు చేపట్టింది.

ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామపాలనా వ్యవస్థ, అప్పటి సాంఘిక పరిస్థితులకు అనుగుణంగా ఐదు ప్రధాన వృత్తుల ప్రతినిధులతో పనిచేసేవి. అయితే ఇవి ఎక్కువగా అణిచివేతకు గురవయ్యేవి. బ్రిటీష్ పాలన ప్రారంభంలో అంతగా ఆదరించబడనప్పటికి గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వపరిపాలనా సంస్థలు పునరుజ్జీవనం పొందాయి. 1919 మరియు 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంతమేరకు వాటికి బలం చేకూర్చాయి.

స్వాతంత్ర్యం అనంతరం 1952లో వచ్చిన కమ్యూనిటీ అభివృద్ధి పథకం స్థానిక సంస్థల ఏర్పాటుకు నాంది పలికింది. బలవంతరాయ్ మెహతా కమిటీ ఈ పథకంలోని లోపాలను పరిశీలించి పలు సిఫార్సులు చేసింది. వీటి ఫలితంగా 1959లో మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడింది.

భారతదేశంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలిరాష్ట్రం రాజస్థాన్‌కాగా, 1959 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్‌లో రెండవదిగా, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని షాద్‌నగర్‌లో ప్రారంభమైంది. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌గా ఏర్పడింది. 1986లో బ్లాకుస్థాయి వ్యవస్థని మండల పరిషత్‌గా మార్చారు.

స్థానిక ప్రభుత్వాలు బలోపేతం చేయడానికి మరియు వీటి పనితీరు పరిశీలించడానికి అశోక్‌మెహతా, జివికె.రావు కమిటీలను నియమించడం జరిగింది. కాని పంచాయతీరాజ్ సంస్థలు అనుకున్నంతగా పటిష్టం కాలేదు.

స్థానిక సంస్థలకు జవసత్వాలు కలిగించే ప్రయత్నం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా జరిగింది. ఈ సవరణ ద్వారా స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు చేసుకున్నారు. పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగపరమైన గుర్తింపు అవసరమని 1988లో పి.కె.తుంగన్ నేతృత్వంలోని సలహా సంప్రదింపుల సబ్ కమిటీ సిఫారసు చేసింది. ఆ మేరకు రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 1989 మే 15న లోక్‌సభలో బిల్లు పెట్టి ఆమోదింపజేసింది. ఈ బిల్లు రాజ్యసభలో వీగిపోయింది. 1989 నవంబర్‌లో వి.పి.సింగ్ ప్రభుత్వం వచ్చింది. 1990 సెప్టెంబరులో 74వ రాజ్యాంగ సవరణ బిల్లు (పంచాయతీలు, మున్సిపాలిటీలకు) లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 1990లో వి.పి.సింగ్ సర్కార్ కూలిపోయింది. పి.వి.నరసింహారావు నేతృత్వంలో ప్రభుత్వం వచ్చాక 1991 సెప్టెంబరులో 73వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. అది 1992 డిసెంబరులో పార్లమెంటు ఉభయసభల ఆమోదం పొందింది. సగానికిపైగా రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించాక 1993 ఏప్రిల్‌లో రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992, 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. ( ఈరోజునే పంచాయతీరాజ్ దినోత్సవంగా 2010వ సంవత్సరం నుండి జరుపుకుంటున్నాం)

ఈ చట్టం పంచాయతీలు స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా భాసిల్లాలి అని పేర్కొంది. స్థానిక సంస్థలకు ఏ వనరులు కేటాయించాలో, సూచించటానికి ఆర్థిక కమిషన్ ఏర్పాటు చేయాలని స్పష్టంగా చెప్పింది. ఈ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు పాలనాధికారాలు అప్పగించాలని నిర్ణయించడం జరిగింది.

73వ రాజ్యాంగ సవరణ 11 షెడ్యూల్ (243-జి) ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థకు 29 అధికారాలు కల్పించాలని నిర్దేశించింది. ఈ షెడ్యూల్‌లోని 29 అంశాలు.

1.వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ 2.భూమి అభివృద్ధి, భూసార పరిరక్షణ, భూ సంస్కరణల అమలు 3.చిన్న తరహా నీటిపారుదల, నీటి వనరుల నిర్వహణ 4.పశు సంవర్ధనపాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ 5.మత్స్య పరిశ్రమ 6.సామాజిక అటవీ పెంపకం తోటల పెంపకం 7.చిన్న తరహా పరిశ్రమలు 8.చిన్న తరహా, అటవీ ఉత్పత్తి 9.ఖాదీ మరియు గ్రామీణ కుటీర పరిశ్రమలు 10.మంచినీరు 11.ఇంధనమూపశు గ్రాసము 12.గ్రామీణ గృహ నిర్మాణము 13.రహదారులు, కల్వర్టులు, వంతెనలు, కాల్వలు, జలమార్గాలు, ఇతర కమ్యూనికేషన్ విధానాలు 14.గ్రామీణ విద్యుదీకరణ, విద్యుత్ పంపిణీ 15.సాంప్రదాయేతర ఇంధన వనరులు 16.పేదరిక నిర్మూలన పథకాలు 17.విద్య ప్రాథమిక, సెకండరీ స్థాయి 18.సాంకేతిక శిక్షణావృత్తిపరమైన విద్య 19.వయోజన విద్య అనియత విద్య 20.గ్రంథాలయాలు 21.సాంస్కృతిక కార్యక్రమాలు 22.మార్కెట్టు సేవలు 23.ఆరోగ్యం, పారిశుధ్యం, ఆసుపత్రులు, ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాలు. 24. కుటుంబ సంక్షేమం 25. మహిళ సంక్షేమం 26. సాంఘిక సంక్షేమం, వికలాంగుల సంక్షేమం 27. బలహీనవర్గాల సంక్షేమం ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమం 28. ప్రజా పంపిణీ వ్యవస్థ 29. సామాజిక ఆస్తుల నిర్వహణ.

అయితే రాజ్యాంగములో ఆర్టికల్ 243-జి ప్రకారము, ఈ అంశాలను రాష్ట్ర ప్రభుత్వాలు బదిలీ చేయవచ్చు అని పేర్కొన్నారు. అందువల్ల బదిలీ తప్పనిసరి కాలేదు.

స్థానిక సంస్థలకు అధికారాలు అప్పగింత విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పక్షాన 2004 ఏప్రిల్ 21న అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2004 జూన్ 22వ తేదిన మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఎట్టకేలకు ప్రభుత్వ విభాగాలను కట్టబెట్టాలని పది అంశాలపై పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాలను కట్టబెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రాజ్యాంగంలోని అధికరణం 243 జి ప్రకారం గ్రామ పంచాయతీ రాజ్యాంగ సంస్థే అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వచ్చాయి. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు సంక్రమించినా 29 అధికారాల్ని బదిలీ చేయని రాష్ట్ర ప్రభుత్వాల దుర్బుద్ధి వల్ల గ్రామాల కలలు కల్లలే అయ్యాయి.

**తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధి**

గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో జిల్లా పంచాయతీలు 9, మండల పరిషత్‌లు 438, గ్రామ పంచాయతీలు 8,695 ఉన్నాయి. పంచాయతీల జనాభా 2,26,3,946గా వుంది.

జులై 2, 2014న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, పంచాయతీరాజ్ మంత్రివర్యులుగా కల్వకుంట్ల తారక రామారావు బాధ్యతలు స్వీకరించాక పంచాయతీల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు.

అధికారంలోకి రాగానే సమగ్ర కుటుంబసర్వే చేపట్టి గ్రామీణ కుటుంబాల సమగ్ర సమాచారం రాబట్టింది. అనేక ప్రభుత్వ పథకాలకు దీనినే ఆధారంగా చేసుకుంది. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన తీరుతెన్నులను పరిశీలించేందుకు 'మన ఊరు-మన ప్రణాళిక' చేపట్టి ఒక అంచనాకు రాగలిగింది.

గ్రామాభివృద్ధి ప్రణాళికలను పంచాయతీ స్థాయిలోనే రూపొందించడం, గ్రామాల సంపూర్ణ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములుగా చేయడమే ప్రధాన ఆశయంగా "గ్రామజ్యోతి"లాంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గ్రామాల సాధికారతకు ఏడు కీలక రంగాలలో అభివృద్ధి నిలకడగా జరగాలని ప్రభుత్వం భావిస్తోంది. తాగునీరు-పారిశుద్ధ్యం, ఆరోగ్యం-పౌష్టికాహారం, విద్య, మౌలిక సదుపాయాలు, సహజ వనరుల నిర్వహణ, సామాజిక భద్రత, పేదరికాన్ని తగ్గించడం, వ్యవసాయం....ప్రధానాంశాలుగా గల గ్రామజ్యోతికి వచ్చే నాలుగేళ్లలో ఈ కార్యక్రమం అమలుకు 25 వేల కోట్ల రూపాయలను కేటాయిస్తుంది. గ్రామజ్యోతి కార్యక్రమంలో గ్రామసభ పాత్ర చాలా విశిష్టమైంది.

'గ్రామసభ' గ్రామస్థాయిలో అత్యున్నత పార్లమెంటుస్థాయి లాంటిది. దానికి పూర్తి బాధ్యతలు కట్టబెట్టడం ద్వారా పంచాయతీలు బలోపేతం అయ్యి గ్రామస్వరాజ్యం వస్తుంది. అనే గాంధీజీ మాటలు పరిగణలోకి తీసుకుని "గ్రామసభ"లను ప్రతి మూడు నెలలకు నిర్వహించేలా చర్యలు తీసుకుంది. ఈ గ్రామసభలకు గ్రామస్థాయి అధికారులు అందరూ తప్పనిసరి పాల్గొని వారి శాఖలపై చర్చించేలా ఆదేశించింది.



గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికీ రోజుకి 100 లీటర్ల మంచినీటిని అందించే లక్ష్యంగా "మిషన్ భగీరథ" (వాటర్‌గ్రిడ్)ను చేపట్టే త్వరితగతిన పనులు నిర్వహిస్తోంది.

తెలంగాణలో ఎంపిక చేయబడిన 150 మండలాల్లో "తెలంగాణ పల్లె ప్రగతి" అనే కార్యక్రమాన్ని ప్రపంచబ్యాంకు సహకారంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. దీనిద్వారా 1000 గ్రామ పంచాయతీలలో "పల్లె సమగ్ర సేవా కేంద్రాల" ఏర్పాటుచేసింది.

తెలంగాణలోని చెరువులను పునరుద్ధరించి గ్రామాల్లో సాగునీరు, తాగునీరు కొరత తీర్చేందుకు మరియు వాటికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు "మిషన్ కాకతీయ" ద్వారా కృషి చేస్తోంది.

హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి




లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతి పంచాయతీ కేంద్రాన్ని తారురోడ్డుతో అనుసంధానం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

డిజిటల్ తెలంగాణలో భాగంగా పంచాయతీల రికార్డులన్నింటినీ ఆన్‌లైన్ నమోదు చేసి "ఈ పంచాయతీ"కి శ్రీకారం చుట్టింది. తద్వారా పంచాయతీలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తోంది.

మంచినీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం...వాననీటిని, వృధానీటిని ఒడిసిపట్టి భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ఇంటింటికి "ఇంకుడు గుంతలు" నిర్మించాలనే పట్టుదలతో ఉంది.



సంవత్సరం ఒక్కో గ్రామంలో 40వేల మొక్కలను నాటాలనే లక్ష్యాన్ని నిర్దేశించింది.

2019 నాటికి "బహిరంగ మల విసర్జన"ను రూపుమాపాలనే ఉద్దేశ్యంతో పంచాయతీల పరిధిలో 100 శాతం మరుగుదొడ్లను నిర్మించడానికి సంకల్పించింది.

గ్రామ పంచాయతీలలో ఏళ్లుగా పేరుకుపోయిన పన్ను బకాయిలను 100 శాతం వసూళ్లకు ప్రణాళిక రూపొందించి అమలుపరుస్తోంది.

స్వంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నూతన భవనాలు నిర్మించి, సకల సదుపాయాలు కల్పిస్తోంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామ పంచాయతీల ద్వారా అమలుచేసి 100 శాతం కూలీలకు 100 రోజుల ఉపాధి కల్పించి, తద్వారా వారి ఆర్థికపరిస్థితి మెరుగుపరిచేందుకు దోహదపడుతుంది.

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రోడ్డు వసతి కల్పించడమే




గ్రామాల్లోని చెత్త సమస్యను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో "డంపింగ్ యార్డులు" నిర్మిస్తోంది.

నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రెండు పడక గదుల ఇళ్లు నిర్మాణ పథకాన్ని చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో లబ్దిదారులను ఎంపిక చేస్తోంది.

ప్రభుత్వ విద్యాసంస్థలు మెరుగైన పద్ధతుల్లో నడిచేలా, విద్యార్థులకు మంచి విద్య అందించేందుకు వీటి నిర్వహణను గ్రామ పంచాయతీలకు అప్పగిస్తూ చట్టం చేస్తోంది.

గ్రామ పంచాయతీ పరిధిలో కీలకమైన సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శుల ఆధీనంలో గ్రామంలోని అన్ని శాఖల అధికారులు పనిచేసేలా చూస్తూ, తద్వారా పారదర్శక పాలనను అందించే ప్రయత్నం చేస్తోంది.

ప్రజాస్వామ్య పాలనలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం. ప్రభుత్వం మాది అని ప్రజలు అనుకున్నప్పుడు పరిపాలనా భాగస్వామ్య పద్ధతిలో జరుగుతుంది. పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితోపాటు, ప్రజల భాగస్వామ్యం తోడైతే 'పంచాయతీ రాజ్' మహరాజులా పరఢవిల్లుతుంది అనటంలో అతిశయోక్తి లేదు.

జై పంచాయతీరాజ్...జై జై పంచాయతీరాజ్

# ఆదిలాబాద్ జిల్లాకు యుఎన్ ఉమెన్ ప్రాజెక్ట్ బృందం



నూతన తెలంగాణ రాష్ట్రంలో ఫేస్-II లో భాగంగా యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలు ఆదిలాబాద్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది.

జిల్లాలో మూడంచెల స్థానిక ప్రభుత్వాలకు జిల్లా పంచాయతీ, గ్రామపంచాయతీ, మండల పరిషత్‌లలో 50% మహిళా ప్రజాప్రతినిధులు ఎంపిక కాబడి ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో యుఎన్ ఉమెన్ ప్రాజెక్ట్ కేంద్ర బృందం తేదీ: 15.09.2016 నాడు వారు నిర్వహిస్తున్న పదవులు మరియు వారి పరిపాలన విధానాలపై అధ్యయనం చేయడానికి జిల్లా కేంద్రానికి రావడం జరిగింది. కేంద్రం నుండి ఈ ప్రాజెక్ట్ అనలిస్ట్ అరుణిమాసేన్ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ కుసుమమాధురి వారు ముందుగా జిల్లా ప్రజా పరిషత్ సిఇఓ గారిని మరియు కార్యాలయ సిబ్బందిని కల్సి చర్చించి ఈ ప్రాజెక్ట్ గురించి వివరించారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ శోభారాణి గారు జిల్లా పరిషత్ సభ్యులుతో కూడి జిల్లా పంచాయతీ సందర్శించి వారితో ఈ ప్రాజెక్ట్ నుండి వచ్చిన బృందం సభ్యులు అనేక విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

తదుపరి జిల్లాలో గిరిజన మండల పరిషత్ కార్యాలయము సందర్శించి అక్కడ మహిళా ఎంపిటిసి, సర్పంచ్, వార్డ్ సభ్యులతో కల్సి అనేక అంశాలపై చర్చాగోష్టి నిర్వహించారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తిరిగి జిల్లా కేంద్రంలో బస చేయడం జరిగింది.

తేదీ: 19.06.2016 నాడు ఉదయం ఆదిలాబాద్ మండలంలోని 'లోకారి' గ్రామపంచాయతీకి వెళ్లడం జరిగింది. అక్కడ మహిళా గ్రామసభలు ఏర్పాటు చేశారు. అందులో గ్రామపంచాయతీలో ఉన్న వివిధ శాఖల అధికారులు, మహిళా ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు. ఈ గ్రామసభలో మహిళలకు సంబంధించి అనేక అంశాలలో వారితో సంభాషించి తెల్సుకొన్నారు.

ఈ ప్రాజెక్ట్ జిల్లాలో రెండు సంవత్సరాలు పనిచేయనుంది.

- మహిళా సాధికారతను పెంపొందించటం.
- ప్రజాపరిపాలనలో వారి శక్తిసామర్థ్యాలు పెంపొందించటం.
- మహిళా వార్డు గ్రామసభలు నిర్వహించుకోవటం.
- గ్రామసభలలో నిర్ణయాధికారాలు.
- వారికి లింగవివక్షణ అంశాలపై శిక్షణలు ఇవ్వడం.
- వారికి వారుగా సామాజిక, ఆర్థిక విషయాలలో అవగాహన కల్పించటం

మొదలగునవి ఈ ప్రాజక్ట్ ద్వారా నిర్వహిస్తారు.



వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో యుఎన్ ఉమెన్ ప్రాజెక్ట్ అధ్యయన బృందం పర్యటించి ప్రాజెక్ట్ రెండు సంవత్సరాలు ఈ జిల్లా మహిళలను సాధికారత దిశగా నడిపించడానికి ఎంపికవడం సంతోషించదగినది, హర్షించదగిన విషయం.

– కె.శారద,
డి.టి.ఎం., ఆదిలాబాద్‌జిల్లా

# రాష్ట్రంలో నీలివిప్లవం..



## నాలుగున్నర వేల చెరువుల్లో 35 కోట్ల చేపల పెంపకం

**రా**ష్ట్రంలో నీలి విప్లవానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తెలంగాణ చెరువులు జలకళను సంతరించుకున్న నేపథ్యంలో అన్ని చెరువుల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు సిద్ధమైంది. తెలంగాణ గతకాలపు వైభవాన్ని తిరిగి తీసుకువచ్చే దిశగా రాష్ట్రంలోని 4,533 చెరువుల్లో 35కోట్ల చేపలను పెంచాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ప్రజల భాగస్వామ్యంతో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్టే, చేపవిత్తనాలను చెరువులో వేసే కార్యక్రమాన్ని కూడా ఒక ఉద్యమంగా చేపట్టాలని ఆయన నిర్దేశించారు. అన్ని నియోజకవర్గాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో చేప పిల్లలను చెరువుల్లోకి వదిలే కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ, మత్స్య, పాడి అభివృద్ధిశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సీఎం ఆదేశించారు. దేశంలో తొలిసారిగా చేపపిల్లలకు వందకు వందశాతం సబ్సిడీ ప్రకటించారు. ఇటీవల క్యాంపు కార్యాలయంలో ఈ విషయమై ముఖ్యమంత్రి మంత్రులు, అధికారులతో చర్చించారు.

**పల్లెలు స్వయంసమృద్ధి సాధించాలి:**

చేపకు, చెరువుకూ ఉన్న గతకాలపు అనుబంధాన్ని తిరిగి తీసుకురావాలని ముఖ్యమంత్రి అభిలషించారు. తెలంగాణ పల్లెలు మరింతగా స్వయం సమృద్ధి సాధించి బంగారు తెలంగాణకు బాటలు వేసే దిశగా చేపల పెంపకం కార్యక్రమం సాగాలని ఆకాంక్షించారు. చేపల పెంపకం వృత్తిగా ఉన్న ముదిరాజులు, గంగపుత్రులతోపాటు ఈ వృత్తిలో ఉన్న ఇతర కులాల జీవితాల్లో వెలుగులు రావాలని అన్నారు. చేపల పెంపకందారు సొసైటీ సభ్యుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రూ.48కోట్ల వ్యయంతో వందకు వందశాతం సబ్సిడీతో ప్రభుత్వం చేపవిత్తనాలను ఉచితంగా అందిస్తుందని , దీనివల్ల సుమారు18 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. చేపల పెంపకాన్ని పల్లెల్లో ప్రధాన ఆదాయ వనరుగా ప్రభుత్వం గుర్తిస్తుందని పేర్కొన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన మత్స్యకారులకు 50శాతం సబ్సిడీ చెల్లించడం కూడా భారమైపోయేదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులను ఆదుకుని, వారికి ఆర్థికంగా లబ్ధి చేకూర్చే దిశగా చేప పిల్లలను 100శాతం ఉచితంగా సరఫరా చేయాలని నిర్ణయించామని సీఎం తెలిపారు. దీనికితోడుగా మత్స్యకారులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇప్పిస్తామని, ఇతర అనుబంధ రంగాల్లో కూడాశిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**పెద్ద ఎత్తున తరలిరండి..:**

చేప పిల్లలను వదిలే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రజలకు సీఎం పిలుపునిచ్చారు. హరితహారం తదితర ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల తరహాలో చెరువుల్లో చేపల పెంపకాన్ని కూడా ఉద్యమంగా మారుద్దామన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని





సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. భారతదేశ చరిత్రలో మత్స్యకారులను ప్రమోట్ చేసిన రాష్ట్ర ప్రభుత్వాలు లేవని, బడుగు, బలహీన వర్గాలపట్ల సీఎం కేసీఆర్‌కి ఉన్న చిత్తశుద్ధికి ఈ కార్యక్రమమే నిదర్శనమని పేర్కొన్నారు.

**బతుకు చిత్రాలు మారుస్తుంది: మంత్రి హరీశ్‌రావు**

చెరువు మన జీవన విధానం.. వీటిమీద ముదిరాజ్‌లు, మత్స్యకారులు ఆధారపడి ఉన్నారు. పెద్ద ఎత్తున చేపట్టబోయే చేపల పెంపకంతో వారి బతుకు చిత్రాలు మారుతాయని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి టీ హరీశ్‌రావు అన్నారు. చేపల పెంపకాన్ని పోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. మిషన్ కాకతీయలో చేపల పెంపకానికి అనుగుణంగా చెరువులను తీర్చి దిద్దామని దానివల్ల అన్ని చెరువుల్లో నీటి నిల్వ పెరిగిందని వివరించారు. ఇది చేపల పెంపకానికి ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు..:**

రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, రిజర్వాయర్లలో కోట్ల సంఖ్యలో చేపల పెంపకానికి రాష్ట్ర మత్స్యశాఖ వందశాతం సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేసింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 18 లక్షల కుటుంబాలకు దీనివల్ల మేలు జరుగుతున్నది. కేజ్‌కల్చర్ విధానంలో పైలెట్ ప్రాజెక్టు కింద మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిలాసాగర్, కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ, ఆదిలాబాద్‌జిల్లా కడెం, నిజామాబాద్ జిల్లాలో అశోక్‌సాగర్, ఖమ్మం జిల్లా పాలేరులో కేజ్‌లను ఏర్పాటు చేశారు. ●

చేప పిల్లలను చెరువుల్లోకి వదలాలన్నారు. చేపల కొనుగోలు, పంపిణీలో గత ప్రభుత్వాల మాదిరి అవకతవకలు లేకుండా పూర్తి పారదర్శకతతో ఆన్‌లైన్ టెండర్లు ఇటీవలే పిలిచామని మంత్రి తలసాని సీఎం దృష్టికి తీసుకురాగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, చెరువులు జలకళతోపాటు చేపల కళ కూడా సంతరించుకోవాలన్న సీఎం కేసీఆర్ ఆశయాలను నిజం చేసే దిశగా చేపపిల్లలను వదిలే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**చేపల పెంపకం కార్యక్రమంలో పాల్గొనండి**
**ప్రజాప్రతినిధులకు మంత్రి తలసాని లేఖలు**

రాష్ట్రంలో అక్టోబర్ 3 నుంచి ప్రారంభం కానున్న చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులందరూ భాగస్వాములు కావాలని మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ మేరకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆయన వ్యక్తిగతంగా లేఖలు రాశారు. దాదాపు 20 లక్షల మంది మత్స్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే ఈ కార్యక్రమాలకు ఆయా జిల్లాల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యశాఖ మంత్రిగా తాను ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న చేయూతను





# నా తల్లి బతుకమ్మ..

**త**రతరాలుగా జన సముదాయంలో నిలిచిన నమ్మకాలు, సంప్రదాయాలు క్రియారూపాన్ని దాల్చగా ఏర్పడినవే మన పండుగలు. ఆరాధనతో మొదలైన నమ్మకాలు క్రమేణా సంప్రదాయాలుగా రూపుదాల్చి, పండుగ అనే సందడిని, సందర్భాన్ని ఆపాదించి పెట్టాయి. భారతీయ పండుగలు సంస్కృతికి ప్రతిభింబాలు. తరతరాలుగా ఆచరిస్తున్న ప్రతి పండుగకూ ఒక ప్రత్యేకత, పరమార్థం ఉన్నాయి. భారతీయ సంస్కృతిలోని సంప్రదాయాలు, ఆచారాలకు పండుగలు కేంద్ర బిందువులవుతున్నాయి. ఇటు ఆధ్యాత్మిక చింతనకు అటు ఉత్సాహానికి వేదుకలువున్నాయి.

మన దేశంలోని అన్ని రాష్ట్రాలను పరిశీలించినప్పుడు కొన్నిచోట్ల మాత్రమే ప్రత్యేక పండుగలు, సంప్రదాయాలు కనిపిస్తుంటాయి. అవి ఆ ప్రాంత ప్రత్యేకతలను చాటి చెప్పేవిగా ఉంటాయి. అలాగే తెలంగాణ ప్రాంత ఉనికిని తెలియజేస్తూ మాది అని గర్వంగా చెప్పుకునే తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ.

**బతుకమ్మ పండుగ కథనాలు..**

**బతుకమ్మ పండుగ పుట్టుపూర్వోత్తరాలను తెలిపే కథలు..**

- గౌరి దేవి మహిషాసురన్ని వధించి, అలసి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు స్పృహ కోల్పోయింది. ఆమె స్పృహ నుంచి తేరుకోవడనికి స్త్రీలందరూ దేవిని బతుకమ్మా, బతుకమ్మా అని పాటల రూపంలో వేడుకున్నారట. దశమి రోజు వరకు దేవి తేరుకుంటుంది. దేవి పునర్జీవించిందనీ, మరణం నుంచి తప్పించుకొని బతికిందని బతికిన అమ్మగా బతుకమ్మగా కొలుస్తున్నారు. ఆమె స్పృహ కోల్పోయిన 9 రోజులు ఆమెను స్మరిస్తూ పండుగ చేసుకోవడం ఆచారంగా మారింది.
- పూర్వం చోళదేశాన్ని ధర్మాంగుడు అనే రాజు పాలించేవాడు. అతని భార్య సత్యవతి. వారికి వంద మంది కుమారులు జన్మించినా, అందరూ శత్రువుల చేతిలో మరణించారు. దీంతో వారికి పుత్ర శోకం తప్పలేదు. ఆ సమయంలో సత్యవతి శ్రీ లక్ష్మీదేవి గురించి తపస్సు చేయగా అమ్మ వారు ఆమె తపస్సును మెచ్చి ఏమి వరం కావాలి? అని కోరుకోమంది. దీంతో నీవే నా గర్భంలో పుత్రికవై జన్మించు అని సత్యవతి కోరింది. లక్ష్మీదేవి అనుగ్రహించి సత్యవతి కుమార్తెగా జన్మించింది. ఆ శిశువును చూసి దేవతలు మునిపుంగవులు చల్లంగా బతుకుమని, బతుకమ్మగా దీవించారు. అందుకే ఆమె బతుకమ్మ అయ్యింది. ఆ బతుకమ్మను లక్ష్మీదేవి స్వరూపంగా, పసుపు కుంకుమలిచ్చే తల్లిగా ముత్తయిదువులు కొలవడం ఆనవాయితీగా మారింది.

**బతుకమ్మ అంటే..**

బతుకు + అమ్మ = బతుకమ్మ

బతుకునిచ్చిన అమ్మ.. బతుకు నేర్పే అమ్మ.. బతికించే అమ్మ కాబట్టి బతుకమ్మ అయ్యింది. బతుకమ్మ అంటే మహాదుర్గ, మహాలక్ష్మి, మహా సరస్వతి ప్రతిరూపం. ముగ్గురమ్మల మూల రూపమైన శక్తి స్వరూపంగా కొలుస్తారు.

**బతుకమ్మను పేర్చడానికి ఉపయోగించే పూలు..**

గునుగు, తంగేడు, బంతి, చామంతి, తామర, గుమ్మడి, దోస, కట్ల, బీర, గడ్డి పువ్వు, వామ పువ్వు తదితర పువ్వులను సేకరించి పెద్ద పళ్లెంలో చక్కగా ఎత్తుగా అమర్చి, పసుపు ముద్దతో చేసిన గౌరమ్మను పూల మీద పెట్టి పూజ చేస్తారు. బతుకమ్మను పేర్చేందుకు వాడే ప్రతిపువ్వు ప్రకృతి సిద్ధంగా దొరికేవే. ఇవి పేద, గొప్ప అనే తేడా లేకుండా అందుబాటులో ఉండేవి.

**బతుకమ్మ ఆట..**

పచ్చని ఆకుల దొంతర మీద బంగారు రంగులో తంగేడు పూల సొగసు.. వెన్నెల ఆరబోసినట్లు మెరిసే తెల్లని గునుగు పూల అందం.. ఆపై కట్ల పూలు, బీర పూలు... తీరొక్క పూల వరుసలతో పేర్చిన బతుకమ్మ మీద సుతిమెత్తగా విచ్చుకున్న గుమ్మడి పువ్వు.. దానిపై



గౌరమ్మ..

**ఇలా.. రంగు రంగుల పూల కలబోతే బతుకమ్మ సద్దులు...**

సద్దులు అంటే పిండి పదార్థాలతో బతుకమ్మకు సమర్పించే నైవేద్యం. పెసలు, మక్కలు, నువ్వులు మొదలైన వాటిని వేయించి పొడి చేసి దాంట్లో బెల్లం గానీ, చక్కెర గాని కలిపి మంచి నెయ్యితో కలిపి ముద్దలుగా కడుతారు. ఆ ముద్దలనే సద్దులు అంటారు. ఈ సద్దులు నైవేద్యంగా పెట్టడం వల్ల సద్దుల బతుకమ్మ అని పిలుస్తారు.

**పర్యావరణ పరిరక్షణ..**

బతుకమ్మ పండుగ నాటికి వర్షాలు పడి చెరువులు, కుంటలన్నీ దాదాపుగా నీటితో నిండి ఉంటాయి. ఆ నీటిలో బతుకమ్మను విడిచి పెట్టడం వల్ల ఆనీరంతా శుద్ధి అవుతుంది. ఎలాగంటే బతుకమ్మను పేర్చడానికి ఉపయోగించే తంగేడుపూలు, గునుగు పూలు, ఆకులకు నీటిని శుద్ధి చేసే గుణాలు ఉంటాయి. వాటిని నీటిలో వేయడం వల్ల వాటి ఔషధ గుణాలతో నీరు శుభ్రమవుతుంది. ఇలా మన సంప్రదాయం ప్రకారం నిర్వహించే బతుకమ్మ పండుగ ప్రకృతి సమతుల్యతను కాపాడుతుంది.

**ముగింపు..**

ప్రకృతిలోంచి ప్రకృతిలోకి చేసే ప్రయాణమే బతుకమ్మ. పంచభూతాలను సమతుల్యం చేస్తూ బతుకును పండించుకోవడానికి పడే తపనే ఈ పూల పేర్పు – జల నివాళి



బతుకమ్మపై పెట్టిన దీపం వెలుగులో ఆగ్నిని హారతి చేసి, చీకటి దాడిని నిలువరించి ప్రకృతి మాత ఒడిలోకి సాగనంపడం అనేది ఒక గొప్ప సౌందర్య శాస్త్ర పరిణతి – పరిపక్వసుకుమార భావన

తెలంగాణాలో ప్రత్యేకంగా జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ సందర్భంగా పాడే పాటలు, మన సంప్రదాయాలను పదిలపరిచి ప్రపంచానికి చాటుచెప్తున్నాయి.

తెలంగాణ ప్రజల వీరత్వానికి, త్యాగాలకు ప్రతి రూపం ఈ ఆటపాటల పండుగ. ఈ పండుగ సారాంశం ఒక్కటే.. బతుకులు బాగుండాలి. అందురూ బ్రతకాలి. అందురూ ఆనందంగా జీవించాలి. అందర్ని చల్లగా బతకమని కోరుతూ, ప్రకృతిలోని నీటిని శుభ్రపరుస్తూ సమస్త జీవులకు బ్రతుకునిచ్చే గొప్పగుణం కలిగన బతుకమ్మ దీవెనలతో బతుకుదాం.. మన సంప్రదాయాలను బ్రతికించుకుందాం...

తరతరాలకు మన ఆచారాలను చాటి చెబుదాం..

నీ నోము నీకిత్తునే గౌరమ్మ..<br>
నా నోము ఫలిమియ్యవే గౌరమ్మ..<br>
పసుపు కుంకుమతోటి గౌరమ్మ..<br>
చల్లంగ మము జూడవే గౌరమ్మ..

**బతుకమ్మ విశిష్టత..**

పూలన్నింటినీ గర్భాకారంలో పేర్చి, ఆడి, పాడి, పూజించి, పునఃసృష్టికి స్వాగతం పలకడమే బతుకమ్మ పండుగలోని పరమార్థం. పుట్టుకకు.. బతుకు సాగడానికి ఆధారమైన వారిని పూజించడం, గౌరవించడం మన సంస్కృతి. దానికి చిహ్నమే బతుకమ్మ వేడుకలు.

బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు. మన ఆచార వ్యవహారాలను, మన సంబంధబాంధవ్యాలను, మన సంస్కృతిని గుర్తుచేసుకునే ఒక గొప్ప అవకాశం ఈ పండుగ ద్వారా లభిస్తుంది. తరతరాల సంస్కృతి సంపదను గుర్తుచేసుకొని మనఃపూర్వకంగా తలవంచి దండం పెట్టుకునే ఉత్సవమే మన బతుకమ్మ పండుగ. ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక. అందుకే నేడు బతుకమ్మ చరిత్ర పుటల్లోకెక్కింది.

**తొమ్మిది రోజుల వేడుకలు ఇలా..**

మొదటి రోజు బతుకమ్మ – ఎంగిలిపూల బతకమ్మ<br>
రెండో రోజు బతుకమ్మ – అటుకుల బతుకమ్మ<br>
మూడో రోజు బతుకమ్మ – ముద్దపప్పు బతుకమ్మ<br>
నాలుగో రోజు బతుకమ్మ – నానబియ్యం బతుకమ్మ<br>
ఐదో రోజు బతుకమ్మ – అట్ల బతుకమ్మ<br>
ఆరో రోజు బతుకమ్మ – అలిగిన బతుకమ్మ (ఈరోజు బతుకమ్మ ఆడరు)<br>
ఏడో రోజు బతుకమ్మ – వేపకాయల బతుకమ్మ<br>
ఎనిమిదో రోజు బతుకమ్మ – వెన్నముద్దల బతుకమ్మ<br>
తొమ్మిదో రోజు బతుకమ్మ – సద్దుల బతుకమ్మ అని అంటారు.

**వడ్డెపల్లి సంధ్య,**<br>
**పరిశోధకురాలు,**<br>
**కరీంనగర్.**

# ఆమె కరువును జయించెను

వివేకంతో సేద్యం చేసి రొటీన్ సాగు పద్ధతిని మార్చుకోగలిగితే 'కృషి తో నాస్తి దుర్భిక్షం' అని లావణ్య విజయగాథ నిరూపిస్తుంది.

అతి తక్కువ వర్షపాతంతో నిరంతరం కరువును ఎదుర్కొంటున్న పాలమూరు జిల్లాలోని బంజరు నేలను బంగారు భూమిగా మార్చిందా మహిళ. తెలకపల్లి మండలం కారువంక గ్రామానికి చెందిన కాసిరెడ్డి లావణ్య సాధారణ గృహిణి. భర్త రమణారెడ్డితో కలిసి తమ 25 ఎకరాల పొలంలో పత్తి మిరప, ఆముదం, మొక్కజొన్న పంటలను సాగు చేసేవారు కానీ, రసాయనిక ఎరువులు వాడకం వల్ల భూమి కలుషితమై వ్యవసాయంతో అప్పులపాలైన పరిస్థితుల్లో ప్రకృతి సేద్యం ఆమె జీవితాన్ని మార్చేసింది. సాగు పద్ధతి మార్చుకోవడంతో ఆ కుటుంబం తలరాత మారింది. ఒకప్పుడు నిస్సారమైన భూముల్లోనే ఇప్పుడు బంగారం పండుతుంది. పత్తి, మిర్చి వంటి పంటలను ప్రకృతి సేద్యంలో సాగుచేస్తున్నా లావణ్య అధికాదాయాన్ని సంపాదిస్తూ వందలాది రైతులను సేంద్రియ సాగు వైపు అడుగులు వేసేలా స్ఫూర్తినిస్తున్నారు.





**రసాయనాల వల్ల కలుషితమైన భూమిని సేంద్రియ సాగుకు అనువుగా ఎలా మార్చారు?**

“పది సంవత్సరాలు పాటు అందరిలాగే రసాయన ఎరువులు, కీటకనాశనుల వాడకంతో ఖర్చులు పెరిగాయి. పెరుగుతున్న ఖర్చులు తగ్గుతున్న దిగుబడులతో 2005 నాటికి ఐదులక్షల అప్పు తేలింది. ఒక సంవత్సరమైతే ఖర్చులన్నీ పోను కేవలం రూ.11 ఆదాయం వచ్చింది. పెరిగిన వడ్డీలు నడ్డి విరిచాయి. ఎకరం రూ.పదివేలకు పదెకరాల పొలం అమ్మి అప్పులు తీర్చాం. ఆ పరిస్థితుల్లో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం మాలో మార్పు తెచ్చింది. సుభాష్ పాలేకర్ శిక్షణా శిబిరాలకు హాజరయి ప్రకృతి వ్యవసాయమే జీవన మార్గంగా ఎంచుకొని ఆవు మూత్రం కషాయాలను స్వయంగా మా పొలంలో పిచికారి చేస్తూ పంటలు పండిస్తున్నాను.

ముందుగా ఒక సెంటు భూమిలో కనకాంభరాలతో మొదలుపెట్టి, ఇప్పుడు 25 ఎకరాలు అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నాం. జీవామృతం, ఘనజీవామృతం చల్లడం వల్ల ఎర్రలు భూమి పైకి వస్తాయి. అంటే భూమి దున్నినపుడు ఎర్రలు మొత్తం బయటికి వస్తాయి. మీరు మా భూమి చూస్తే తెలుస్తుంది. భూమి మొత్తం గుల్లబారి ఉంటుంది. మా పొలం అంతా వర్మీ కంపోస్టుతో ఉంటుంది. ఇలా పది ఎకరాలు సాగుచేసి ఉన్న అప్పులన్నీ తీర్చినాం.”

**వానలు సరిగా లేవు, సాగునీటి సమస్యను ఎట్లా ఎదుర్కొన్నారు?**

“ఐదున్నర ఎకరాల్లో డ్రిప్ ద్వారా మిర్చి, వరి సాగు చేస్తున్నాం. మిగతా అన్ని పంటలు వర్షాధారంగానే సాగుచేస్తాం. వానలు లేకున్నా కూడా పర్వాలేదు. గతంలో యూరియా, డీఏపీ వేయడం వల్ల భూమి బీడు బారి వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచేది కాదు. ప్రకృతి సేద్యం చేయడం వల్ల పడ్డనీరు పడ్డట్లు భూమిలోకి ఇంకుతుంది. దున్నడం వల్ల భూమి మొత్తం గుల్లబారింది. దీని వల్ల వర్షం పడటం నెలరోజులు ఆలస్యమైనా తట్టుకునేంత శక్తి మా పంటలకు ఉంది. జొన్న, మొక్కజొన్న, కంది, పత్తి, మిర్చి, ఆవాలు, ధనియాలు, గోధుమలు, మెంతులు, ఈసారి కొత్త సోయాబీన్ కూడా కొత్తగా వేసాం. మంచి దిగుబడి వచ్చింది. రెండు ఆవులున్నాయి. రెండు ఎద్దులున్నాయి. వాటి ఈ జీవామృతం, ఘనజీవామృతంతో నేలను సారవంత చేస్తున్నాం.”



**ఆదాయం ఎలా ఉంది?**

“25 ఎకరాల్లో అన్ని పంటలకు ఏడాదికి 10 నుంచి 15లక్షల వరకూ ఆదాయం వస్తుంది. వీటిలో లేబర్ ఖర్చు ఉంటుంది. విత్తనాల ఖర్చు లేదు. దేశవాళీ విత్తనాలను మేమే తయారు చేసుకుంటాం. మా జిల్లాలో 1000 మంది రైతులకు కూడా ఇచ్చాం. పొలంలో సాయం కోసం ఇద్దరు పనివాళ్లు ఉన్నారు. వారితో పాటు మరో ఇద్దరు మహిళలు కూడా వస్తారు. వారికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 60వేలు ఇస్తున్నాం”

మీ దిన చర్య ఎలా మొదలువుతుంది?

" 4.30గం॥ నుంచి ఇంటి పనులు మొదలు పెడతాం. మాకు అర ఎకరం స్థలంలో ఇళ్ళు ఉంది. ఇల్లు చిన్నదే కాని చుట్టూ అన్ని రకాల మొక్కలు పెంచాం. దాని శుభ్రం చేసుకుని 7 నుండి 9 గం॥ల వరకు ఫోన్‌లో రైతులకు సలహాలు ఇస్తాం. అనంతరం 9 గం॥లనుండి 5.30 వరకు పొలం పనులు చేసుకుంటాం. నా లాగా ఏ మహిళా రైతు సమస్యలు ఎదుర్కో కూడదనేది నా ఆశయం.

కాబట్టి నేను మా గ్రామమే కాకుండా, వేరే జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లో కూడా రైతు శిక్షణా శిబిరాల్లో పాల్గొంటున్నాను. మాకు ఇద్దరు అబ్బాయిలు. పెద్దబ్బాయి పాలిటెక్నిక్ మొదటిసంవత్సరం చదువుతున్నాడు. చిన్నబ్బాయి 4వతరగతి. మా పిల్లలు రైతులు కావాలని ఆశ. చిన్నబ్బాయిని ప్రభుత్వ స్కూల్‌లోనే చదివిస్తున్నాం."



**సర్కారీ బడి అభివృద్ధికి అవార్డు నగదు**

తెలంగాణ ప్రభుత్వం ఆమెకు ఉత్తమ మహిళా రైతు అవార్డుతో సత్కరించారు. శ్రీశ్రీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సంస్థ ఈ దంపతులకు 'కృషిరత్న' అవార్డును అందించింది. ఈ ఏడాది ఇండయన్ ఎక్స్‌ప్రెస్ ఉత్తమ మహిళా రైతు అవార్డుని లావణ్య కు అవార్డు ప్రకటించారు. లావణ్య ప్రకృతి సాగు పద్దతులను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయలిస్తే వారి ఊరి స్కూల్ కి ఫర్నిచర్ కోసం ఆమె ఖర్చు చేశారు. దానం చేసేంత ఎలాగూ సంపాదించి లేం కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన అవార్డుని అలా సమాజం కోసం ఉపయోగించామంటారు ఆమె.

**ఖర్చు తగ్గింది. పంట నాణ్యత పెరిగింది.**

హైబ్రిడ్ విత్తనాలకు బదులు దేశీ విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగు మందుల స్థానంలో జీవామృతం, కషాయాలు వాడటంతో ఖర్చు బాగా తగ్గింది. పంట నాణ్యత పెరిగింది. అన్నింటికీ మించి తాము పండించిన పంటకు తామే ధర నిర్ణయిస్తున్నారు. తద్వారా అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా విక్రయించడంతో నికరాధాయం పెరిగింది. రూ.30 లక్షలు వెచ్చించి 12 ఎకరాల పొలం కొన్నారు. ఇప్పుడు వీరి పొలం ప్రదర్శనా క్షేత్రంగా మారింది. రోజుకు పది మంది వరకు రైతులు వచ్చి సాగు పద్దతులు చూసిపోతుంటారు. కొందరు ఫోన్‌లో సంప్రదించి సలహాలు తీసుకుంటారు. లావణ్య ఫోన్ నంబర్ (9951341819)

**శ్యాంమోహన్, ఆర్.డి. – జె**

# టిసిపార్డులో గాంధీ జయంతి



గాంధీ మహాత్ముడు ఆశయాలైన సత్యం, అహింస, న్యాయం, ధర్మం మొదలగు విధానాలను ఆచరించి మనమందరం గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేయాలని టిసిపార్డు జాయింట్ డైరెక్టర్ కె.యాదయ్య పిలుపునిచ్చారు. గాంధీజీ ఏనాడో బోధించిన స్వచ్ఛత, శుభ్రత భావన నేటికి మనదేశం ఆచరించడం ముదావాహం అన్నారు. గాంధీజీ 147వ జయంతి సందర్భంగా టిసిపార్డులో జరిగిన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. అనంతరం సెంటర్ హెడ్ బి.శేషాద్రి మాట్లాడుతూ పంచాయతీరాజ్‌ను బలోపేతం చేసి గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా మనమందరం పనిచేయాలన్నారు. సి.ఎన్.ఆర్.ఎం కన్సల్‌టెంట్ శ్రీ జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా పనిచేస్తూ టిసిపార్డును ముందుకు నడిపించాలన్నారు.

సిడబ్ల్యుసిడి హెడ్ శ్రీమతి మాధురి మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల అమలుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. టిసిపార్డ్ హెడ్ డా॥ జి.ఆంజనేయులు సిఎన్ఆర్ఎమ్ హెడ్ బి.నరేంద్రనాథ్‌రావు, సిఎమ్‌పి హెడ్ ఆశయ్య తదితరులు గాంధీజీ ఆశయాలను గూర్చి మాట్లాడారు. తరువాత సిబ్బంది మరియు అధికారులు స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు.



# అన్నదాతల అభివృద్ధితో ఆకుపచ్చ తెలంగాణ

రైతుల జీవితాలతో ఆడుకునే ప్రబుద్ధుల ఆగడాలకు చరమగీతం పాడాలి. నాసిరకం విత్తనాలతో రైతులను నట్టేట ముంచి, రైతుల ఆశలను అడియాశలు చేసి తమ సంపదను పోగుచేసుకునే దందాలకు అడ్డుకట్ట వేయాలి. నకిలీ విత్తుల విపత్తును సృష్టించి, రైతుల రక్తాన్ని త్రాగే దళారీ వ్యవస్థ పడగవిప్పింది. అన్నదాతలకు అధిక దిగుబడి ఆశ చూపి తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకునే కొన్ని కంపెనీలు విత్తులనుండి మొదలుకుని పురుగు,ఎరువు మందుల వరకు నకిలీవి అంటగట్టి అప్పుల ఊబిలోకి నెట్టుతున్నారు. రెక్కల కష్టమే పెట్టుబడిగా అనునిత్యం భూమినే నమ్ముకుని జీవించే హాలికుల ఆశలకు పురిట్లోనే గండికొట్టే చర్యలతో వ్యవసాయానికి దూరమయ్యే వారి సంఖ్య ఏటికేడాది హెచ్చింపు అవుతోంది. వ్యవసాయమే నమ్ముకుని జీవించే వారికి తగిన సమాచార పరిజ్ఞానము లేని విషయాన్ని అవకాశముగా భావించి వారి కలల జీవితాలను కల్లోలములోకి





నెట్టుతున్నారు. రైతులు పంట వేసినప్పటినుంచి పంట చేతికందే వరకు సవాలక్ష సమస్యలతో సతమతమవుతూ జూదంలా మారిన సందర్భంలో కృత్రిమ మోసాలు రైతులను కుంగదీస్తున్నాయి. వ్యవసాయరంగము పై ఆధారపడే వారి సంఖ్య రోజు రోజుకు తగ్గుతుండగా యువకులు వ్యవసాయం పట్ల విరక్తి కనబరుస్తూ వ్యవసాయరంగం నిర్లక్ష్యం చేయబడుతున్నది. వ్యవసాయరంగము ద్వారా లభించే ఆదాయము వాతావరణమార్పులతో పాటు,మోసపూరిత విధానలపై ఆధారపడి అపనమ్మకాన్ని మూటకట్టుకుంటున్నది. ఇటీవలి కాలంలో నకిలీమిర్చి విత్తనాలతో రైతులు మోసానికి గురికాబడి,తమ జీవితాలు సంక్లిష్టంగా మారాయి. అట్టి విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి మోసాలకు నిర్లక్ష్యం వహించిన వారిపట్ల చర్యలకు ఉపక్రమించింది. కానీ రైతుల జీవితాలు మాత్రం అగాధంలోకి నెట్టబడ్డాయి. రైతుల జీవితాలతో ఆడుకునే వారి పట్ల ప్రభుత్వం కఠినవైఖరి అవలంబించి మోసాలకు అడ్డుకట్ట వేయాలి. లేకపోతే వ్యవసాయరంగం నిర్లక్ష్యం చేయబడితే అన్నదాతల జీవితాలతో పాటు అన్నపూర్ణ తెలంగాణలో పంటలకు కొరతతో పాటు వ్యవసాయంపై ఆధారపడి నివసించే అధిక జనాభాకు ఉపాధి కల్పించడం కష్టతరమవుతుంది.

నకిలీ విత్తుల విపత్తుతో పాటు, హాలికులపై మోసాల వలవిసిరే వారు నిత్యం కాచుకుకూర్చునే ఉంటారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పురుగు, ఎరువు మందులనుండి మొదలుకుని వ్యవసాయరంగ పనిముట్ల వరకు లాభాపేక్షే ధ్యేయముగా పలు కంపెనీలు తమ పబ్బం గడుపుకుంటున్నాయి. ఇలాంటి అనిశ్చితిని తొలగించటానికి వ్యవసాయ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉన్నది. పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చే కంపెనీల పట్ల ప్రభుత్వం తనిఖీలు చేపట్టి నకిలీ కంపెనీలకు అడ్డుకట్ట వేయాలి. ఆహారపంటలతో పాటు,వాణిజ్యపంటలైన ప్రత్తి,మిర్చి లాంటి పట్ల అధికదిగుబడులే ప్రచారవ్యూహంగా పలు కంపెనీలు గ్రామాల్లో పర్యటించి, తమ కంపెనీల ఉత్పత్తులను రైతులకు



అంటగడుతున్నాయి. తదుపరి పంటకాలము సమయంలో సంభవించే పలు చర్యల పట్ల అప్రమత్తం చేయడం,నలహాలు,సూచనలేవి చేపట్టకుండా దాగుడుమూతల వ్యవహారంను కొన్ని కంపెనీలు చేస్తున్నాయి. పంట దిగుబడిలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తినా ఎవరికి చెప్పుకోలేక రైతులు నానా అగచాట్లుపడుతున్నారు.రైతులు కొనుగోలు చేసే సమయంలో స్దానిక వ్యాపారుల మాటలను నమ్మి మోసపోయి,తగిన ఆధారం లేకుండాకొనుగోలు చేసి చట్టపరంగా తగిన నష్టపరిహారము పొందలేకపోతున్నారు.ఇలాంటి మోసాలకు అడ్డుకట్టవేయడానికి వ్యవసాయశాఖ తగు పకడ్బంధీ ప్రణాళికతో క్రింది స్దాయి అధికారులను అప్రమత్తం చేస్తూ అనునిత్యం తనిఖీలతో మోసాలను అదుపులోకి తేవాలి. జిల్లాస్దాయి,మండల స్దాయి అధికారులతో నిత్యం సమీక్షిస్తూ గ్రామాల్లో సంచరించే కంపెనీల పట్ల,విత్తన విక్రయదారుల దుకాణములలో తనిఖీలు చేపట్టి రైతులు మోసానికి గురికాకుండా నివారణ చర్యలు చేపట్టాలి.








తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా సాగుచేసే వాణిజ్యపంట అయిన ప్రత్తి పట్ల ప్రభుత్వాలు ఈ ఏడాది తక్కువగా సాగుచేసేవిధంగా ప్రచారంగావించడంతో మిర్చి పంట పట్ల రైతులు అధికంగా మొగ్గుచూపారు. ప్రభుత్వాలు ప్రత్తి పంట పట్ల తగిన ఆసక్తి చూపకపోవడంతో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని రైతులకు సూచించిన మేరకు మిరప పంటవైపుకు రైతులు మళ్ళారు. సుమారుగా తెలంగాణలో 1 లక్షా 60 వేల ఎకరాల్లో మిరపపంట సాగుచేసినట్లుగా అంచనా.ఇంతటి మిర్చి సాగుపట్ల దిగుబడి నష్టం కూడా అంతే పెద్దమొత్తంలో ఉండబోతున్నదని అంచనా.అనాదిగా వ్యవసాయరంగంపై ఆధారపడి అధిక జనాభా నివసిస్తున్నా శాస్త్రీయ పద్దతులు పాటించి, రైతులు అధికదిగుబడి పాటించే విధంగా,మోసాలకు గురికాకుండా ఉండే విధంగా విధానాలు రూపొందించడంలో ఇంకా వెనకబడే ఉన్నాము. దేశంలోని రైతులకున్న పరిజ్నానము పట్ల,వారి కమతాల పట్ల మరియు ఇతర విధానాల వల్ల శాస్త్రీయ పద్దతులు పాటించడంలో వెనకంజలో ఉన్నాము.ఆ దుస్దితిని రూపుమాపే విధంగా విధానాలు రూపొందించి,ప్రచారం గావిస్తున్నా ఇంకా అట్టడుగు స్దాయికు ఆశించినంతగా చేరడము లేదు. సుమారుగా దేశంలో 70 శాతం రైతులకు ధృవీకరించిన, నాణ్యమైన విత్తనాలు అందడం లేదు. రైతులలో నెలకొన్న నాణ్యమైన విత్తనాల కొరత,వాటి పట్ల రైతులకు గల విషయపరిజ్నాన లేమితో రైతుల రెక్కల కష్టం రాబందుల్లా తన్నుకుపోతున్నారు. దేశంలో జాతీయ స్దాయిలో రెండు విత్తన సంస్దలు, రాష్ట్రాల స్దాయిలో సుమారు 15 విత్తన సంస్దలు మాత్రమే ధృవీకరించిన,నాణ్యమైన విత్తనాల కోసం పనిచేస్తూ వ్యవసాయరంగ అభివృద్ధికి తోడ్పడుతుండగా,ప్రైవేటు రంగములో సుమారు 400 పైన కంపెనీలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తూ సుమారు 16 వేల కోట్ల వ్యాపారంతో దినదిన ప్రవర్దమానంగా వర్ధిల్లుతున్నది. కోట్ల రూపాయల విత్తన మార్కెట్ జరుగుతుండగా కొన్ని కంపెనీలు అవసరాన్ని,అవకాశంగా మార్చుకుని అడ్డదారులు తొక్కుతూ రైతుల జీవితాలను అంగడి సరుకును చేస్తూ అన్నదాతల ఆత్మహత్యలకు పురికొల్పే విధంగా భావిజీవితాలకు బంధం వేస్తున్నాయి.

భారతీయ రైతులు వ్యవసాయరంగవే జూదంగా మారి అతివృష్టి,అనావృష్టి లాంటి వాతావరణ మార్పులను నిత్యం భరిస్తూ ఏటికెదురీదుతున్నారు.అయినా కష్టాల కడలిలో పయనిస్తున్న వాతావరణ నష్టాలకు తోడు మానవమోసాలు రైతులను అవమానాలకు గురిచేస్తున్నాయి. రైతుల నోటికాడి ముద్దని తన్నుకుపోయే రాబందులు పొంచి చూస్తూనే ఉన్నాయి. ఆరుగాలం శ్రమించిన రైతు సహజసిద్దమైన మోసాలతోపాటు,కృత్రిమ మోసాలు కుంగుబాటుకు గురిచేస్తున్నాయి. ఇలాంటి అమానవీయమైన చర్యలపట్ల ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకొంటున్నా ఇంకా అడ్డుకట్టపడడం లేదు.ఏదో ఒక చోట,ఏదో ఒక రూపంలో మోసాలకు గురికాబడుతూనే ఉన్నారు.ప్రభుత్వాలు శాస్త్రీయమైన విధానాలు పాటిస్తూ,జిల్లా,మండల స్దాయి అధికారులను అప్రమత్తం చేయాలి.ప్రభుత్వం వ్యవసాయరంగ కంపెనీల పట్ల ఇలాంటి మోసాలకు పాల్పడకుండా కఠినంగా వ్యవహరించాలి.లేకపోతే హాలికుల జీవితాలు తెగిన గాలిపటంలాతయారయ్యి సమాజానికి,దేశానికి భారంగా మారే ప్రమాదం పొంచి ఉంటుంది.దేశంలో సాంకేతిక పరిజ్నానము అత్యంత వేగముగా వ్యాప్తి చెందుతున్నది.శాస్త్ర,సాంకేతిక పరిజ్నానమును ఉపయోగించి రైతులకు అవగాహన కల్పిస్తూ ముందుకెళితేనే రైతురాజ్యం శ్రేయోదాయకంగా ముందుకుసాగుతుంది.అప్పుడే పంటపొలాలతో కళకళలాడుతూ సుభిక్షంగా,అన్నదాతల మోములో ఆనందాలు వెల్లివిరుస్తూ రాష్ట్రం సస్యశ్యామలంగా తయారవుతుంది.ఆకుపచ్చని బంగారుతెలంగాణ సాకారమవుతుంది.

**- ఎ.శ్యామ్ కుమార్, ఇఓపిఆర్డి**



# డిజిటల్ తెలంగాణ

రాష్ట్రం ఏర్పడ్డ తరువాత తొలి ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కల్వకుంట్ల తారకరామా రావు నేతృత్వంలో ఐటీ రంగంలో తిరుగులేని శక్తిగా దూసుకుపోతోంది తెలంగాణ. ఐటీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ యువతకు నూతన ఉపాధి అవకాశాలకల్పన, పరిపాలనలో ఐటీ వినియోగం ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేయడం, పౌరులకు ఆన్‌లైన్ ద్వారా అనేక సేవలు వారి ముంగిట్లోనే అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ఐటీ శాఖ నడుంబిగించింది. ఈ లక్ష్యాల సాధనలో తెలంగాణ వేస్తున్న ముందడుగులపై సమాచారం రాష్ట్ర ఐటీ శాఖ డైరెక్టర్ కొణతం దిలీప్ ప్రతి నెలా "డిజిటల్ తెలంగాణ" శీర్షిక ద్వారా అందిస్తారు.

తెలంగాణ రాష్ట్ర ఐటి పాలసీతో పాటు నాలుగు సెక్టోరల్ పాలసీలు విడుదల చేసింది రాష్ట్ర ఐటీ శాఖ. ఈ పాలసీలకు పరిశ్రమ వర్గాల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. అనేక ఐటీ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి.

రాష్ట్రంలో ఐటీ పరిశ్రమను మరింతగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ఐటీ శాఖ మరో నాలుగు సెక్టోరల్ పాలసీలను ఆవిష్కరించింది. అవి సైబర్ సెక్యూరిటీ పాలసీ, డేటా అనలిటిక్స్ పాలసీ, డేటా సెంటర్స్ పాలసీ, ఓపెన్ డేటా పాలసీ. తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు, ఇతర ఐటీ పరిశ్రమ ప్రముఖుల సమక్షంలో ఈ నాలుగు పాలసీలు ఆవిష్కరింపబడ్డాయి. ఐటీ రంగంలో వస్తున్న కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకుంటూ రాష్ట్రంలోకి నూతన పరిశ్రమలను ఆకట్టుకోవడమే ధ్యేయంగా మంత్రి కేటీఆర్ మార్గదర్శకత్వంలో ఈ పాలసీలు రూపుదిద్దుకున్నాయి.

దేశంలో ఇటువంటి నవీన టెక్నాలజీలకు సంబంధించిన ప్రత్యేక పాలసీలు విడుదల చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

ఇదే సమావేశంలో సిస్కో సంస్థతో సిటీ డిజిటల్ ప్లాటారే ఏర్పాటు చేసేందుకు ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది తెలంగాణ ఐటీ శాఖ.

**హైదరాబాదులో భారీ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుచేయనున్న ZF గ్రూప్**

యూరప్ కేంద్రంగా నడుస్తున్న ప్రఖ్యాత ఆటోమోటివ్ కంపెనీ ZF గ్రూప్ హైదరాబాదులో ఒక భారీ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. మెకానికల్ ఇంజనీరింగ్, సాఫ్ట్ వేర్ రంగాల్లో ఈ టెక్నాలజీ సెంటర్ పనిచేస్తుంది.

హైదరాబాదులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు, ZF కంపెనీ సీనియర్ అధికారుల సమక్షంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొలిసారిగా ఒక జర్మనీకి చెందిన ఆటోమోటివ్ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకురావడం శుభపరిణామం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఆటోమోటివ్ కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలు మొదలుపెడతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

హైదరాబాదులో నెలకొల్పుతున్న ZF టెక్నాలజీ సెంటర్ జనవరి 2017 నాటికి కార్యకలాపాలను మొదలుపెడుతుందని, మొత్తం 2,500 మంది ఇంజనీర్లకు తమ సెంటర్‌లో ఉపాధి లభిస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

**ఆగస్ట్ ఫెస్ట్ ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**

హైదరాబాదులో ప్రతియేటా జరిగే ప్రతిష్ఠాత్మక అంకుర పరిశ్రమల ఉత్సవం "ఆగస్ట్ ఫెస్ట్" ను మంత్రి కేటీఆర్ సెప్టెంబర్ 2 నాడు జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో లాంఛనంగా ప్రారంభించారు.

హైదరాబాదును అంకుర పరిశ్రమల కేంద్రంగా మార్చేందుకే తెలంగాణ ప్రభుత్వం దేశంలో అతిపెద్ద ఇంక్యుబేటర్ టి-హబ్ ను నెలకొల్పిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అంకుర పరిశ్రమలకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఊతం ఇచ్చేందుకు

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఇన్నోవేషన్ పాలసీని తీసుకువచ్చిందని మంత్రి తెలిపారు.

తదనంతరం ఐటీ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ప్రయోక్తగా అంకుర పరిశ్రమలపై జరిగిన చర్చాగోష్టిలో మంత్రితో పాటు "రెడ్ బస్" పోర్టల్ వ్యవస్థాపకుడు, తెలంగాణకు చెందిన యువ వ్యాపారవేత్త ఫణీంద్ర సామ, మార్ట్ జాక్ వ్యవస్థాపకుడు అభయ్ దేశ్‌పాండే పాల్గొన్నారు.

**కెనెడా కాన్సుల్ జనరల్ ను కలిసిన మంత్రి కేటీఆర్**

కెనడా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ డాబ్నీ ని మంత్రి కేటీఆర్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానం గురించి ఈ సందర్భంగా మంత్రి కెనడా కాన్సుల్ జనరల్‌కు వివరించారు. కెనడాకు చెందిన కంపెనీలకు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

కేంద్ర ఎలక్ట్రానిక్స్ డ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ, మై-గవ్, ఇంటెల్, సంయుక్తంగా నిర్వహిస్తున్న "ఇన్నోవేట్ ఫర్ డిజిటల్ ఇండియా ఛాలెంజ్" పోటీని తెలంగాణ ప్రభుత్వ సంస్థ టీ-హబ్ సహకారంతో నిర్వహిస్తున్నారు. పౌరులు దైనందిన జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలకు టెక్నాలజీ సాయంతో స్థానికంగా పరిష్కారాలను కనుగొనేందుకు ఈ పోటీ ఉద్దేశించబడింది.

ఈ పోటీని టీ-హబ్ లో మంత్రి కేటీ రామారావు ప్రారంభించారు. ఇందులో పోటీపడుతున్న కొన్ని ఆవిష్కరణలను మంత్రి పరిశీలించారు.

**తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న గోవా ప్రభుత్వం**

గోవా రాష్ట్రంలో ఐటీ అభివృద్ధి కొరకు, నైపుణ్యాభివృద్ధిలో సహకారం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో గోవా రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఒక అవగాహనా ఒప్పందం గోవా ముఖ్యమంత్రి లక్ష్మీకాంత్ పార్సేకర్, తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు సమక్షంలో జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం గోవాలో అంకుర పరిశ్రమల ఇంక్యుబేటర్ స్థాపనకు తెలంగాణ ప్రభుత్వ సంస్థ టీ-హబ్ సహకరిస్తుంది. అట్లాగే ఆ రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కొరకు తెలంగాణ ఐటీ శాఖకు చెందిన టాస్క్ సంస్థ సహకరిస్తుంది.

నూతన ఐటీ పరిశ్రమలు గోవాలో నెలకొల్పేందుకు వీలుగా ఒక సమగ్ర ఐటీ విధానం రూపకల్పనలో కూడా గోవాకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందిస్తుంది. ■

# మోస్ట్ ప్రామిసింగ్ స్టేట్



కేంద్రమంత్రి శ్రీ అరుణ్‌జైట్లీ చేతుల మీదుగా మోస్ట్ ప్రామిసింగ్ స్టేట్ అవార్డునందుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖామంత్రి శ్రీ తారకరామారావు

తెలంగాణ రాష్ట్రానికి మరోసారి జాతీయస్థాయి గుర్తింపు దక్కింది. ఇప్పటికే పలు అవార్డులు, ప్రశంసలు అందుకున్న తెలంగాణ రాష్ట్రం ఈ సంవత్సరానికి గాను మోస్ట్ ప్రామిసింగ్ స్టేట్" అవార్డు దక్కించుకున్నది. ప్రతి ఏడాది CNBC TV18 నిర్వహించే India Business Leader Awardsలో భాగంగా రాష్ట్రానికి ఇచ్చిన అవార్డును ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి కేటీఆర్ అందుకున్నారు.

దేశంలోనే చిన్న వయస్సున్న తెలంగాణ రాష్ట్ర పురోగమనం, అభివృద్ధికి ఈ అవార్డు నిదర్శనమని మంత్రి కేటీఆర్ అన్నారు. పోటీ ప్రపంచంలో ప్రజలకు సేవలందించేందుకు సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు మంత్రి వర్గానికి మార్గదర్శకాలు చేస్తున్నారని మంత్రి అన్నారు. అన్ని రంగాల్లో అనుభవం ఉన్నవారిని, నిష్ణాతుల సలహాలు తీసుకొని ప్రజారంజక పాలన అందించాలన్నదే సీఎం కేసీఆర్ ఆలోచన అని మంత్రి తెలియజేశారు.

భారత దేశంలో అత్యంత ప్రగతిశీల, పురోగమనశీల రాష్ట్రంగా ఉండాలన్నది ముఖ్యమంత్రి అలోచన అని మంత్రి కేటీఆర్ తెలిపారు. పాలన పురోగతి, సమర్థవంతమైన పాలనకు రాష్ట్రం నిదర్శనమని, మోస్ట్ ప్రామిసింగ్ అవార్డు, ప్రజలకు మంచి పాలసీలతో ప్రభుత్వాన్ని నడిపిస్తుందనడానికి నిదర్శనమన్నారు. అన్ని రంగాల్లో పురోగమనంలో రాష్ట్రం ఉందన్నారు. శాసన సభ జీఎస్టీ బిల్లును అమోదించిందని తెలిపారు. జీఎస్టీతో రాష్ట్రం వేగంగా పారిశ్రామిక రంగంలో ఎదుగుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరాల్లో తెలంగాణ భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని తెలిపారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలు వేస్తున్నారనడానికి ఈ అవార్డు నిదర్శనమని, తెలంగాణ అభివృద్ధికి పాటు పడుతున్న నాయకత్వానికి, తెలంగాణ ప్రజలకు అంకితమని మంత్రి తెలిపారు. ●



# గురుకుల దీపాలు

అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులకు మంచి చదువులను చెప్పించటానికి ఎంత ఖర్చుకైనా వెనుకాడేది లేదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు స్పష్టంచేశారు. చదువుతోనే ప్రగతికి మార్గం పడుతుందని నమ్మే ప్రభుత్వం తమదన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు ఎంసెట్ మెడికల్ ప్రవేశపరీక్షలో మంచి ఫలితాలను సాధించటంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మైనారిటీ పిల్లల కోసం రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలను ఉన్నత ప్రమాణాలతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పెద్దసంఖ్యలో మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మైనారిటీ గురుకులాల పనితీరుపై సీఎం 14.10.2016న ఉన్నతస్థాయి సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు. మరోవైపు.. సాంఘిక సంక్షేమ గురుకులాలను ఆదర్శవంతంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సీఎం శుక్రవారం ఫోన్‌లో అభినందించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అత్యుత్తమ విద్య, భోజనం, వసతి, శిక్షణ అందించడంలో అంకితభావంతో కృషి చేస్తున్నారని.. చిత్తశుద్ధితో చేసే ప్రయత్నం తప్పకఫలితం ఇస్తుందని నిరూపించారని ప్రశంసించారు. ఈ వివరాల్ని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఇటీవల తాజా గా నిర్వహించిన ఎంసెట్‌లో ఎస్సీ గురుకులాలకు చెందిన 40 మంది విద్యార్థులు ఎంబీబీఎస్‌లో, 20 మంది విద్యార్థులు బీడీఎస్‌లో.. జనరల్‌కోటాలో ప్రవే శం పొందే విధంగా ఉత్తమ ర్యాంకులు సాధించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఈ విద్యాలయాల నుంచి నలుగురైదుగురికి మించి వైద్యకోర్సులకు ఎంపికైన సందర్భాలు లేవు. కానీ, ఈసారి మాత్రం ఎంసెట్‌లోనేకాకుండా ఇతర పోటీపరీక్షల్లోనూ సత్తా చూపించారు. ఆరుగురు టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్‌సైన్సెస్‌లో, 11 మంది అజీంప్రేమ్‌జీ సంస్థలో, 45 మంది ఐఐటీ, నీట్‌లలో, ఐదుగురు సీఏ కోర్సుల్లో ప్రవేశం పొందారు. ఇక్కడి పూర్వవిద్యార్థుల్లో 25 మంది సెంట్రల్ యూనివర్సిటీల్లో చేరారు. మరోవైపు ఈసారి 9 మంది ఎస్టీ విద్యార్థులు ఎంబీబీఎస్‌లో, నలుగురు బీడీఎస్‌లో, 50 మంది ఐఐటీ, నీట్ లాంటి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందారు. ఈ విజయాలపై సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇంత గొప్ప ప్రతిభ కనపర్చడం అభినందనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులు సాధించిన విజయాలను చూసిన తర్వాతే మైనారిటీలకు కూడా పెద్దసంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమాజంలో అణగారినవర్గాలకు మెరుగైన విద్యను అందించడానికి ఎంత ఖర్చుకైనా వెనుకాడేది లేదని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

**మైనారిటీ పిల్లల జీవితాల్లో వెలుగు తేవాలి**

ఎస్సీ, ఎస్టీ పిల్లల మాదిరిగానే.. మైనారిటీ పిల్లలకు మంచివిద్యను అందించి వారి జీవితాల్లో కొత్త వెలుగు తీసుకురావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీల కోసం గురుకుల పాఠశాలలు నడుపాలని అధికారులను ఆదేశించారు. మైనారిటీ గురుకుల పాఠశాలల నిర్వహణ, కొత్త గురుకులాల ఏర్పాటుపై క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చే విద్యాసంవత్సరం నాటికి రాష్ట్రవ్యాప్తంగా 160 మైనారిటీ గురుకుల పాఠశాలలు ప్రారంభం కావాలని సీఎం స్పష్టంచేశారు. ఈ విద్యాసంవత్సరం ఇప్పటికే 71 మైనారిటీ గురుకులాలను ప్రారంభించామని, మిగతా 89 పాఠశాలలను వెంటనే మంజూరు చేస్తామన్నారు. మొత్తం 160 మైనారిటీ గురుకులాల్లో 55 వేలమందికిపైగా విద్యార్థులకు మంచి విద్య, భోజనం, వసతి కల్పించాలన్నారు. అవసరమైన బోధన, బోధనేతర సిబ్బందిని కూడా నియమిస్తామని చెప్పారు. వీటి నిర్వహణ వ్యయాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశిస్తూ.. అందుకు తగిన నిధులను బడ్జెట్లో పొందుపరుస్తామని సీఎం చెప్పారు. సమావేశంలో మైనారిటీల సంక్షేమ వ్యవహారాల పర్యవేక్షణాధి అధికారి, ఏకే ఖాన్, ముఖ్యకార్యదర్శులు నర్సింగ్‌రావు, శాంతికుమారి, సీఎం ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అక్కడి ఫలితాలు సంతృప్తికరం**

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయని, ఆ పాఠశాలల నిర్వహణపై తాను పూర్తి సంతృప్తితో

ఉన్నానని సీఎం చెప్పారు. మైనారిటీ గురుకులాలను కూడా అదే ప్రమాణాలతో నడపాలని అధికారులకు నిర్దేశించారు. గురుకులాల్లో చేరడానికి మైనారిటీ పిల్లలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని, అందుకే వాటి సంఖ్యను పెంచాలని నిర్ణయించామన్నారు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ పట్టణాల్లో ఆరు చొప్పున (3 బాలికలకు, 3 బాలురకు) మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలుండాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒకటైనా ఉండాలని, ముస్లింలు ఎక్కువగా ఉన్న పట్టణాల్లో రెండు, మూడింటిని నెలకొల్పాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో ప్రస్తుతమున్న ఎనిమిది మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలకు అదనంగా మరో 12 పాఠశాలలను ఏర్పాటుచేయాలని సీఎం చెప్పారు. 5, 6, 7 తరగతుల్లో ప్రవేశం కల్పించి, ప్రతి ఏడాది ఒక్కో తరగతి పెంచుతూ పోవాలని సూచించారు. మైనారిటీ విద్యాసంస్థల నిర్వహణ తొలి ఏడాది బాగుందని ముఖ్యమంత్రి అభినందించారు.

**గంగా జమునా తెహజీబ్**

గంగా జమునా తెహజీబ్ సంస్కృతికి తెలంగాణ నిలయమని కేసీఆర్ ఉదాటించారు. ఇటీవల జరిగిన వినాయక చవితి ఉత్సవాలు దీనికొక తాజా ఉదహరణ అని చెప్పారు. తెలంగాణ ప్రజలు మతాల పేరిట ఎన్నడూ విడిపోలేదని, అందరూ కలిసే పండుగలు చేసుకుంటారని గుర్తుచేశారు. బతుకమ్మ, దసరా, పీరీల పండుగలను కలిసికట్టుగా చేసుకునే సంస్కృతి తెలంగాణలో ఉందన్నారు. దర్గాల దగ్గరికి మతాలకు అతీతంగా పెద్దయెత్తున జనం వెళతారని పేర్కొన్నారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగాకూడా లౌకిక స్ఫూర్తి కనిపించిందని.. పలుచోట్ల గణేశ్ మండపాల వద్ద ముస్లింలు పూజలు చేశారని, లడ్డూ వేలంలో పాల్గొని లడ్డూను దక్కించుకున్నారని చెప్పారు.

**విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు**

ఎంసెట్–3 మెడికల్ పరీక్షలో మంచిర్యాంకులు సాధించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎస్సీ అభివృద్ధి, విద్యుత్‌శాఖల మంత్రి జీ జగదీశ్‌రెడ్డి నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన వారికి రూ.50 వేల చొప్పున, బీడీఎస్‌లో సీటు సాధించినవారికి రూ.40 వేల చొప్పున ప్రోత్సాహకాలను అందజేస్తామని తెలిపారు. తెలంగాణ ఏర్పాటయ్యాక విద్యారంగంపై ప్రత్యేక దృష్టిపెట్టిన సీఎం కేసీఆర్ సంక్షేమ పాఠశాలల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని మంత్రి పేర్కొన్నారు. దీంట్లోభాగంగా ప్రారంభించిన ఆపరేషన్ బ్లూ క్రిస్టల్ ప్రోగ్రామ్ (ఓపీబీసీ) విజయవంతమైందన్నారు. మొత్తం 110 మంది విద్యార్థులను ఎంపిక చేసి తగిన సౌకర్యాలు కల్పించి, నిపుణులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించటం జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ వైస్‌చైర్మన్ మహేశ్‌దత్ ఎక్కా, కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఏం.వీ రంగారెడ్డి, బ్లూక్రిస్టల్ శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన ప్రమోదాచారిలను మంత్రి అభినందించారు.

●



# మూడుముళ్ల బంధంలో చిక్కుకుంటున్న

# చిన్నారి పెళ్లికూతుళ్లు



పెళ్ళంటే జీవితానికి మేలి మలుపు, కాని ఆ పెళ్ళే జీవితాన్ని నాశనం చేస్తే, ఆరోగ్యాన్ని కుదేలు చేస్తే, చదువుకు ముగింపు పలికితే, ఆయుష్షును మింగేస్తే అలాంటి పెళ్ళే వద్దనుకోవాలి. అలా అని అన్ని వివాహాలను ఈ లెక్కన చూడకూడదు. శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లేని బాల్యంలోనే పెళ్లి చేస్తేనే కలిగే దుష్పరిణామాలు ఇవన్నీ. అందుకే ప్రపంచంలో చాలా దేశాలు బాల్యవివాహాలును నిషేధించాయి. వివాహానికి అర్హత వయస్సును నిర్దేశించుకున్నాయి. అయినప్పటికీ చాలా దేశాల్లో బాల్యవివాహాలు జరుగుతూనే ఉన్నాయి. అందులో భారతదేశం ఒకటి.

ఆధునిక కొత్త పుంతలు తొక్కుతున్న నేటి భారతదేశంలో ఇప్పటికీ మారుమూల గ్రామాల్లో బాల్యవివాహాలు కొనసాగుతూనే ఉన్నాయి. నమ్మడానికి విచిత్రంగా ఉన్నా బాల్యం మూడుముళ్ల బంధంలో చిక్కుకుంటుంది. ఆడిపాడే వయస్సులోనే చిన్నారుల జీవితాలను సంసారం ఉబిలోకి నెట్టేస్తున్నారు. బాల్యవివాహాలపై నిషేధం ఉన్నా వాటిపై అవగాహన కల్పిస్తున్నా ఈ పెళ్లిళ్ళు లోలోపల జరుగుతూనే ఉన్నాయి. సమాజంలో ఎన్ని మార్పులొచ్చినా బాల్యవివాహాలు ఆగడం లేదు. 12-15 ఏళ్ళకే బాలికలు పుస్తలభారం మోయాల్సి వస్తుంది. మంచి చెడు తెలియక కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల్ని చిన్నతనంలోనే పెళ్ళిళ్ళు చేసి బాధ్యత వదిలించుకోవాలని భావిస్తున్నారు. ఆర్థిక సమస్యలు, నిరక్షరాస్యత, అవగాహనలేమి, కుటుంబంలో సెంటిమెంట్, వయస్సుమించిన పెద్దలు కోరిక మేరకు, మూఢనమ్మకాలు, ఆడపిల్ల గుండెలపైన కుంపటిలా తల్లిదండ్రులు భావించడం, ఆడపిల్ల ఆడపిల్లే గాని ఈ ఇంటిపిల్ల కాదు అనే భావన, అమ్మాయి రసజ్వల అయితే చాలు పెళ్ళికి అర్హత సాధించినట్లే అనుకోవడం, అమ్మాయి ఎక్కడపెడత్రోవ పడుతుందోననే భయం, ఒక వేళ అలా జరిగితే కుటుంబ పరువు, గౌరవం పోతుందని అభిప్రాయం మొదలగు కారణాలతో తమ తమ కన్నబిడ్డలకు తామే చేజేతులా బాల్యపు ఆనందాలను దూరం చేస్తున్నారు. పసితనం, తల్లిదండ్రుల మాటలకు ఎదురు చెప్పలేని బాలికలు పెళ్ళిళ్లకు ఒప్పుకుంటున్నారు.

**చిన్న వయస్సులోనే పెళ్ళిళ్ళు జరగడం వల్ల బాలికలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు:**

- చిన్న వయస్సులోనే వివాహాలు జరపడం వల్ల ఆడపిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు.
- ఫలితంగా చిన్న వయస్సులోనే లైంగిక సంపర్కంతో బాటు గర్భవతులు కావడం జరుగుతుంది. సత్ఫలితంగా గర్భస్థాయి నిర్మాణం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందక పుట్టిన పిల్లలు బలహీనంగా పుట్టడం, ప్రసవసమయంలో తల్లులు మరణాలు మొదలగునవి జరుగుతున్నాయి.
- ఈ బాలికలకు హోదా, శక్తిపరిణితి లేకపోవడం వల్ల గృహహింసకు, లైంగిక వేధింపులకు గురవుతున్నారు.
- మానసిక ఎదుగుదల లేదా పరిపక్వత రాని వయస్సులో వివాహం చేయడం వల్ల పసిపిల్లల్ని మోయలేని సంసారపు బాధ్యతలు, మానసిక ఒత్తిడితో కొత్త ఇంట్లో, కొత్త వ్యక్తులతో చిన్న వయస్సులోనే నలభైఏళ్ళ పైబడిన వారిలా బ్రతుకు బండిని సాగించాల్సి వస్తుంది.
- సంసారపు జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కోగల మానసిక సైర్యం, ఆర్థికస్థితి, విషయపరిజ్ఞానం లేక ఎంతో మంది దురాగతాలకు బలవుతున్నారు.
- చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల వెంటనే పిల్లలు జన్మించడంతో పాటు త్వరితంగా జనాభా పెరుగుదల జరుగుతుంది.

బాల్యవివాహాలపై ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకున్నా అవి పూర్తిగా సత్ఫలితాలు ఇవ్వడం లేదనే చెప్పాలి. ఎందుకనగా ఎవరైనా గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నాయని సమాచారం ఇచ్చినప్పుడు మాత్రమే అధికారులు అక్కడకు వెళ్లి అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ తరుణంలో వివాహాలకు ముహూర్తాలు నిశ్చయించుకుని పెళ్లి పీటలపై కూర్చున్నాక పెళ్లి సమయంలో అధికారుల జోక్యంతో పెళ్ళిళ్ళు ఆగిపోతున్నాయి. ఆ తరువాత అధికారులు గాని, పోలీసులు



గాని అటు వైపు వెళ్ళకపోవడంతో అనంతరం రెండు, మూడు రోజుల్లో పరిస్థితి సద్దుమనిగాక, తల్లిదండ్రులు గుట్టుగా బాల్యవివాహాలు జరిపిస్తున్నారు.

వివాహాలకు ముహుర్తాలు నిర్ణయించుకుని పెళ్లి పీటలపై కూర్చున్న సమయంలో అధికారుల జోక్యంతో పెళ్ళిళ్లు ఆగిపోతున్నాయన్న మాట వాస్తమమే అయినప్పటికీ అప్పటికే కట్నకానుకలు ఇచ్చేయడం, పెళ్లి భోజనాలు ఏర్పాటు చేసుకోవడం మొదలగు తంతూ కార్యక్రమాలు అన్ని జరిగిపోయిన తరువాత పెళ్లి నిలిచిపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురై మానసికంగా కృంగిపోతున్న సంఘటనలు కోకొల్లు. అయితే, ఈ రకమైన పద్ధతులు కాక వీటికి పూర్తిగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. బాల్యవివాహాలపై గ్రామీణ తండా ప్రాంతాల ప్రజలకు బాల్యవివాహాలతో పలు సమస్యలు, అంశాలపై మరింత అవగాహన కల్పించి దానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంది.

- ఎవరైతే బాల్యవివాహాలు జరిపించడానికి సన్నద్ధమౌతారో ఆ కుటుంబ సభ్యులను కలిసి వారికి బాల్యవివాహాలు నిరోధక చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలి.
- ప్రజల సంక్షేమం కోసం గ్రామపంచాయతీ, దాని పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం ఒక కట్టుదిట్టమైన వ్యవస్థ లేక విధానాన్ని గ్రామపంచాయతీ తయారు చేసుకోవాలి.
- గ్రామపంచాయతీ గ్రామంలో బాల్యవివాహాలు నిరోధానికై ఒక కమిటీని ఏర్పాటుచేసి ఆ కమిటీ ద్వారా బాల్యవివాహాలు నిరోధానికి కృషి చేయాలి.
- గ్రామంలో పెళ్లిగాని యువతి యువకుల పేర్లను ఆ కమిటీ సమకూర్చుకోవాలి.
- గ్రామంలో పనిచేసే అధికారులు, ప్రజాప్రతినిధులు, బాల్యవివాహాలను రూపుమాపడంలో గ్రామపంచాయతీకి తోడ్పాటునివ్వాలి.
- పిల్లల్ని సరైన దిశలో ప్రవర్తించేలా చేయడంలో నైతిక విలువలను తెలియపర్చడంలో ఆగ్రామంలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
- పిల్లలు ఎదిగే సమయంలో దిశానిర్దేశం చేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. కనుక వారిలో అవసరమైనంత మేరకు సెక్స్ పట్ల కూడా అవగాహన కల్పించాలి.
- గ్రామంలో జరిగే ప్రతి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని గ్రామపంచాయతీ జాగ్రత్తలు తీసుకోవాలి.



**బాల్యవివాహాల నిరోధక చట్టం:**

బాల్య వివాహాల నిరోధక చట్టం 1929లో వచ్చినప్పటికీ ఈ చట్టం అమలులో లోపాలు చాలా ఉన్నాయి. వాటన్నింటిని సవరిస్తూ భారత ప్రభుత్వం 2006లో ఈ చట్టాన్ని మరింత పటిష్టపరిచింది. దీని ప్రకారం భారతదేశంలో ఏ మతంతో సంబంధం లేకుండా పౌరులందరికీ ఈ చట్టం వర్తిస్తుంది. ఈ చట్టం సిద్ధాంతం ప్రకారం 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్ళలోపు అబ్బాయిలకు వివాహం చేయడం నేరం. బాల్యవివాహాలను జరిపించడం, నిర్వహించడం, ప్రోత్సహించడం వంటి వారు కూడా ఈ చట్టం క్రింద శిక్షార్హులే. బాల్యవివాహం ఎక్కడైనా జరుగుతున్నా, జరిగినా ఆ సమాచారాన్ని వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేయడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత. అలా తెలియజేయకపోతే బాల్యవివాహాన్ని ప్రోత్సహించినట్టే అవుతుంది. కాబట్టి తెలిసి చెప్పని వ్యక్తులు కూడా శిక్షార్హులవుతారు. పెళ్లి చేసుకున్న వ్యక్తులతో పాటు వధూవరుల తల్లిదండ్రులు, వివాహం చేసిన పెద్దలు, బంధువులు, ఫోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్ మరియు పెళ్లికి సహకరించిన వారితో పాటు పెళ్లి జరిపించిన పురోహితుడితో సహా కేసులు నమోదు చేసే అవకాశం ఈ చట్టం ప్రకారం ఉంది. ఈ చట్టం ప్రకారం బాల్యవివాహాల నిరోధక అధికారులుగా విఆర్వో, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, తహసీల్దార్, ఎంపిడిఓ, సిడిపిఓ, ఆర్డిఓ, కలెక్టర్, పోలీసులు మొదలగువారు అధికారులుగా ఉంటారు.

బాల్యవివాహాలపై గ్రామపంచాయతీ మొదలుకొని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా సీరియస్‌గా తీసుకోవాలి. చట్టాలను పటిష్టంగా అమలుపరచాలి. ఈ విధంగా చేయగలిగితే బాల్యవివాహాలు రూపుమాపుతాయి. బాలలు భవితకు బంగారు బాటలు పడతాయి.

– సి.హెచ్.రేణుక,
రీసెర్చ్ స్కాలర్, అగ్రికల్చర్ యూనివర్శిటీ, రాజేంద్రనగర్

## మహిళా సమభాగం సాధన దిశగా

# యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్టు







స్థానిక ప్రభుత్వాలకు ప్రాధినిథ్యం వహిస్తున్న మహిళలను రాజకీయంగా ప్రోత్సహించి వారే, స్వయంగా పరిపాలించే స్థాయికి ఎదిగేలా గ్రామాల్లో వారే పెను మార్పులు తీసుకొచ్చే నిర్ణయాలు తీసుకునేలా స్థానిక ప్రభుత్వాల మహిళా ప్రజా ప్రతినిధులను సన్నద్ధం చేయలన్నది యు.ఎన్.ఉమెన్ (మహిళా సమభాగం) కార్యక్రమం లక్ష్యం.

ఈ ఉన్నతాశయ సాధనకు నార్వే మరియు భారత ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయి.

**యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్టు మొదటి దశ:-**

యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్టు మొదటి విడతలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, మహబూబ్‌నగర్, శ్రీకాకులం, విజయనగరం జిల్లాల్లో 2011-2013 జూన్ వరకు రెండేళ్ల పాటు పైలెట్ బేసిస్‌గా అమలు చేశారు. అప్పట్లో మహబూబ్‌నగర్ జిల్లా యందు 13 మండలాల్లో 50 గ్రామా పంచాయితీలను ఎంపిక చేసి, ప్రతిగ్రామం నుండి ఒక మహిళా మోటివేటర్‌ను ఎంపిక చేసి వారి ద్వారా గ్రామాల్లో, వార్డు సభలు, మహిళా సభలు, గ్రామసభలు నిర్వహించి మహిళాను రాజకీయ చైతన్యవంతులను చేయడం జరిగింది.

**మొదటి విడత ప్రాజెక్టు ముఖ్య లక్ష్యాలు:-**

- మహిళల్లో రాజకీయ భాగస్వామ్యాన్ని మరియు నాయకత్వాన్ని పెంపొందించడం.
- మహిళా ప్రజాప్రతినిధుల శక్తి సామర్థ్యాలను శిక్షణ ద్వారా పెంపొందించడం.
- గ్రామ సభలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచి, ప్రధాన నిర్ణయాలు తీసుకోవడంలో పాలుపంచుకునేలా మోటివేటర్ల సాయంతో కృషిచేయడం.
- లింగ లింగసమానత్వం, జీవనోపాధులు, ఆరోగ్యం, విద్య, త్రాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలను గ్రామసభ, పంచాయితీ సమావేశాల్లో చర్చించి పరిష్కారం పొందటం.

**అంతర్జాతీయ స్థాయిలో మహిళా నాయకత్వ సెమినార్:-**

రాజస్థాన్ రాష్ట్రంలోని, జైపూర్ నందు సెప్టెంబర్ 2012లో అంతర్జాతీయ నాయకత్వ సెమినర్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్‌కు మహబూబ్‌నగర్ జిల్లా నుండి నాటి మహజళా ప్రజాప్రతినిధులు 25 మంది హాజరైనారు.

**మొబైల్ ట్రైనింగ్:**

25 మంది మహిళా ప్రజా ప్రతినిధులకు మొబైల్స్ ఇచ్చి వాటి ద్వారా సమాచార సేకరణ మరియు పంపిణిలో శిక్షణ ఇవ్వడమైనది.

**మోటివేటర్లకు శిక్షణ:**

మహబూబ్‌నగర్ జిల్లాలోని 50 మంది మహిళా మోటివేటర్లకు అపార్డ్ నందు శిక్షణ ఇవ్వనైనది.

ప్రతినిధుల బృందాల సందర్శన:

ప్రాజెక్టు అమలులో భాగంగా 5 దేశాల అంబాసిడర్స్ జిల్లాలోని కోస్గి మండలం సర్జఖాన్‌పేట్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరైనారు.

నార్వేదేశం పొలిటికల్ కౌన్సిలర్ గారు చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరైనారు.

ఈ ప్రకారం మొదటి విడత అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రగతి నివేదికలు ప్రభుత్వానికి సమర్పించనైనది.

**యు.ఎన్.ఉమెన్ రెండవ దశ ప్రాజెక్టు మంజూరు :**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంల ఆవిర్భావం తర్వాత యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్టు ఫెజ్ మంజూరు అయినది ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు రాష్ట్రంలోని అత్యంత వెనుకబాటుకు గురవుతున్న ఆదిలాబాద్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాలను కమీషనర్ టిసిపార్ద్ గారు ఎంపిక చేయడం








హర్షించదగ్గ విషయం.

**కాల పరిమితి:– ప్రారంభం నుండి 18 నెలలు**

**ప్రధానంగా ఈ ప్రాజెక్టు దృష్టి సారించు అంశాలు:–**

1. లింగ బాధ్యాతయుత పాలనపై పంచాయితీ రాజ్ సంస్థలలో శక్తి సామర్థ్యాలను పెంపొందించుటకై విదివిధానాలు రూపొందించుట.
2. లింగ బాధ్యాతయుత పాలనపై పి.ఆర్.ఐ స్థాయిలో వనరులు సమీకరించుట.
3. పంచాయితీ స్థాయిలో, లింగా బాధ్యాతాయుత పరిపాలనపై నెట్‌వర్క్ మద్ధతు, సహకారం, సలహాలు నివేదికలు రూపొందించుట.
4. ఎంపికైన జిల్లాలో పంచాయితీ రిసోర్స్‌సెంటర్‌కు బలోపేతం చేయుట.
5. లింగ స్నేహ పూర్వక ఉత్తమ పంచాయితీలుగా ఫైలేట్ బేసిస్‌లో సమన్వయంతో ప్రదర్శనలు ఏర్పాటు చేయుట.

**స్థానిక ప్రభుత్వాల మహిళా ప్రజా ప్రతినిధుల స్థితిగతుల పరిశీలన అధ్యయనం:–**

రాష్ట్రనికి యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్టు ఫేజ్ మంజూరి అయిన సందర్భంగా, ఎంపిక చేసిన మహబూబ్‌నగర్ ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతము స్థానిక ప్రభుత్వాలకు ప్రతినిధ్యం వహిస్తున్న మహిళా ప్రజా ప్రతినిధుల స్థితిగతుల గురించి తెలుసుకోవడానికి అధ్యయనం చేస్తున్నారు.

ఇట్టి పరిశీలన యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్టు డీల్లీ స్పెషలిస్ట్ నవనీతసిన్హా గారి నేతృత్వంలో, అరుణిమాసేన్ – ప్రాజెక్టు అనలిస్ట్ మరియు కుసుమామాధురి –స్టేట్ నోడల్ అఫిసర్ మరియు సెంటర్ హెడ్, సిడబ్ల్యు& సిడి టిసిపార్డ్ బృందంగా స్థితిగతుల పరిశీలనపై అధ్యయనం చేస్తున్నారు. తేది:8–9–2016 నాడు మహబూబ్‌నగర్ జిల్లాను సందర్శించి ఉదయం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణధికారి శ్రీ.వి.లక్ష్మినారాయణ మరియు కార్యాలయ సిబ్బంది అయిన సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించి ప్రస్తుత మహిళా ప్రజా ప్రతినిధులకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు వారి కోసం చేస్తున్న ప్రణాళికలు మరియు పారిపాలన గురించి చర్చించారు.

జెండర్ ప్రతిస్పందిత పారిపాలన సాధించుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి సి.ఈ.ఓ గారి నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు.

అనంతరం చిన్నచింతకుంట మండలంను సందర్శించి అక్కడ ఎంపిపి సమావేశ మందిరంలో మహిళా వార్డు సభ్యులు, మహిళా సర్పంచులు మరియు ఎం.పి.టి.సి, జెడ్పిటిసి, ఎం.పి.పి. సభ్యురాలతో సమావేశమై ప్రస్తుత మహిళా ప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలు పురుషుల సహకారం మరియు జిఆర్‌జి సాధించుటకు చేపట్టబోవు కార్యక్రమాల గురించి ముఖాముఖి చర్చించారు.

తేది:9–9–2016 నాడు హన్వాడ మండలంలోని కిష్టంపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయితీలో సర్పంచ్ సరోజ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు మొదలగు అంశాలపై ఆరాతీసి వారితో ముఖాముఖీ చర్చించి పరిస్థితులను పరిశీలించారు.

ఆదిలాబాద్ జిల్లాకు ప్రాజెక్టు మంజూరు అయిన సందర్భంగా తేది:15–08–2016 నాడు జిల్లా కేంద్రానికి చెరుకొని జిల్లా పరిషత్ సిఇఓ మరియు సిబ్బందితో ముఖాముఖి చర్చించారు. అనంతరం ఇంద్రవెల్లి మండల పరిషత్ కార్యాలయం చేరుకొని అక్కడ మహిళా ప్రజాప్రతినిధులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిపాలన వ్యవహారాలు తీరుతెన్నులపై ముఖాముఖి చర్చించారు. తేది:16–08–2016 నాడు ఆదిలాబాద్ మండలంలోని లోకారి గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామ సభ నిర్వహించి అక్కడి గ్రామ సభ ద్వారా మహిళా సంఘాలు మరియు మహిళా ప్రజా ప్రతినిధులతో ఇష్టగోష్టి నిర్వహించి అక్కడి స్థితిగతులపై అధ్యయనం చేశారు.

ప్రాజెక్టు జిల్లాల క్షేత్రస్థాయి సందర్శన అనంతరం స్థితిగతులపై అధ్యయనం చేసిన నివేదికలు తయారు చేసి రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి గారికి మరియు ప్రిన్సిపాల్ సెక్రటరి గారికి నివేదిక సమర్పించి రాష్ట్ర స్థాయిలో ఒక సెమినార్‌ను నిర్వహించి ప్రభుత్వం నుండి ప్రాజెక్టు అమలుకు అనుమతి పొంది ప్రాజెక్టును ప్రారంభిస్తామని యు.ఎన్.ఉమెన్ స్టేట్ నోడల్ అఫిసర్ కుసుమమాధురి తెలియజేశారు.

**– బి.వెంకటయ్య, డి.టి.ఎం., మహబూబ్‌నగర్.**



# ఈ గ్రామాలు..

# అక్షరజ్యోతులు..

ఐకేపీ సిబ్బంది, యువకులు, విద్యార్థులు, విద్యావంతులు అందరూ కలిసి గ్రామంలో నిరక్షరాస్యులుగా ఉన్న 683 మందిని దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకుల కృషి అభినందనీయం. ఇంతమంది కృషి ఫలితంగా కేవలం మూడు నెలల్లోనే వందశాతం అక్షరాస్యత సాధ్యమైంది.

**అక్షరాలు నేర్పించిన ఉపాధి..**

చదువుకుంటే ఏదో ఓ ఉద్యోగం చేసుకుని బతకొచ్చు... అనేది పెద్దల మాట. కానీ వీర్నపల్లి గ్రామస్తులు ఆ మాటల్ని తలకిందులు చేశారు. మామూలుగా అయితే అక్షరాలు ఉపాధి చూపిస్తాయి. కానీ వీర్నపల్లి గ్రామస్తులకు ఉపాధే అక్షరాలు నేర్పించింది. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ దత్తత గ్రామం వీర్నపల్లి తన కడుపులో పుట్టిన బిడ్డలకు అక్షరాలు నేర్పించి మరీ తన చరిత్రను తానే తిరగ రాసుకుంది.

కాని కాలంలో కరువు పనికి వెళ్తే ఆ పనే.. వీర్నపల్లి గ్రామస్తులకు అక్షరాలు నేర్పించింది. పనితో పాటు పాఠాలు కూడా నేర్పింది. బుద్ధి తెలిసినప్పటి నుంచి బడి మొహం చూడనోళ్లు అక్షరాలు దిద్దారు. దీని ఫలితం.. ఆ ఊరు వందశాతం అక్షరాస్యత సాధించి జాతీయ అవార్డుకు ఎంపికైంది.నూతన ఒరవడికి శ్రీకారం.. వీర్నపల్లి జనాభా 3500 పైచిలుకు. అందులో దాదాపు ఎక్కువమంది చదువుకున్నవారే. కేవలం 683 మంది మాత్రమే నిరక్ష్యరాస్యులు ఉండేవారు. ఎంపీ వినోద్‌కుమార్ దత్తత తీసుకున్న తర్వాత గ్రామం వందశాతం అక్షరాస్యత సాధించాలని సూచించారు. ఇందుకోసం సాక్షర భారత్ ద్వారా రాత్రిబడులు నిర్వహించారు. కానీ గ్రామస్తులు రాత్రిబడిలో చదువుకోడానికి ఆసక్తి చూపలేదు. ఎలాగైనా వీర్నపల్లిని వందశాతం అక్షరాస్యతా గ్రామంగా చేయాలని సంకల్పించుకున్న సాక్షరభారత్ సిబ్బంది నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ, ఐకేపీ, గ్రామంలోని యువకులు, విద్యార్థుల సహకారంతో వందశాతం అక్షరాస్యతను సాధించేందుకు కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. ఉపాధి హామీ పని జరిగే చోటుకి వెళ్ళి పాఠాలు నేర్పించడం మొదలు పెట్టారు. చౌకధరల దుకాణంలో సంతకం పెట్టని వారికి రేషన్ బియ్యం ఇవ్వబడదు అంటూ తీర్మానించారు. దీంతో పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది.

**ఫలితాన్నిచ్చిన సమష్టి కృషి..**

గ్రామస్తులందరినీ అక్షరాస్యులుగా మార్చేందుకు చేసిన సమష్టి కృషి ఫలితాన్నిచ్చింది. ఉపాధి కూలీలకు పాఠాలు చెప్పేందుకు సాక్షర భారత్ సిబ్బంది ప్రభుత్వ ఉపాధ్యాయుల సహాయం తీసుకున్నారు. గత జనవరి, ఫిబ్రవరి, మార్చిలో జరిగిన ఉపాధి హామీ పనులను లక్ష్యంగా చేసుకుని పని జరిగే చోటుకే వెళ్లి అక్షరాలు దిద్దించారు .

**దాతల చేయూత....**

ఒక మంచి పని కోసం ప్రపంచమంతా కుట్ర పన్ని సాయం చేస్తుదన్నాడు ఓ మహనీయుడు. అలాగే వీర్నపల్లి గ్రామం వందశాతం అక్షరాస్యత సాధించేందుకు కొంతమంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. గ్రామస్తులకు చదువు చెప్పించేందుకు అవసరమైన పలకలు, పెన్నులు, వైట్, బ్లాక్ బోర్డులు వంటివి కొనడానికి ఆర్థిక సాయం చేశారు. అప్పటి ఆర్డీవో భిక్షనాయక్, ఇతర గ్రామంలోని ప్రముఖులు చందాలు వేసుకుని వస్తువులతో పాటు, చదువుకోసం వచ్చిన వారికి అల్పాహారం, మినరల్ వాటర్ కూడా అందించారు.

**ఇది అందరి కృషి..**

సాక్షరభారత్, ఈజీఎస్ సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు, ప్రజలందరి భాగస్వామ్యంతో వందశాతం అక్షరాస్యత సాధించినం. గ్రామానికి జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉంది.

**– మాద్గుల సంజీవలక్ష్మి, సర్పంచ్, వీర్నపల్లి**

**వేలిముద్రలు లేకుండా చేసినం...**

పనికి వచ్చిన కూలీలు చదువురాక హాజరుపట్టికలో వేలిముద్రలు వేసేవారు. ఇప్పుడు అందరూ సంతకం పెట్టే స్థాయిలో రాయడం, చదవడం నేర్చుకున్నారు. వీర్నపల్లిలో వేలిముద్రలు వేసేవారు లేకుండా చేసినం.

**– మాద్గుల రాజం, సాక్షరభారత్ కోఆర్డినేటర్**

**సంతకం అచ్చింది...**

ఉపాధి పని కాడ నేర్చుకున్న చదువుతోటి సంతకం చెయ్యత్తుంది. ఇంతకుముందు రేషన్ బియ్యం తీసుకోవడానికి పోతే వేలిముద్ర వేసేదాన్ని. ఇప్పుడు సంతకం జేస్తున్న. సార్లు మంచిగ నేర్పిచ్చిండ్రు.

**– దర్శనాల పుష్పలత, కూలీ, వీర్నపల్లి**

**కుంబాల మహేందర్‌రెడ్డి**
**ఎల్లారెడ్డిపేట, కరీంనగర్**

**సాక్షరగ్రామం బాకారం..**

చదువుకు వయస్సుతో పని లేదు.. గ్రామంలో చదువురాని వారంటూ ఉండకూడదు.. ప్రతి ఒక్కరూ చదువుకున్నప్పుడే గ్రామం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అని దీక్షతో, ప్రభుత్వ సలహాదారు రమణాచారి ప్రోత్సాహంతో.. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారం గ్రామస్తులు చదువు నేర్చుకున్నారు. చదువుతో పాటు ఆ ఊరికి అవార్డు కూడా సాధించి పెట్టారు. బాకారాం గ్రామంలో ఉన్న 263 మంది నిరక్షరాస్యులకు వినూత్న పద్ధతిలో అక్షరాలు నేర్పించి సంపూర్ణ అక్షరాస్యత సాధించారు సాక్షర భారత్ సిబ్బంది. దీంతో ఆ గ్రామం కేంద్ర ప్రభుత్వం అందించే సాక్షర భారత్ పురస్కారానికి ఎంపికైంది. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా బాకారం గ్రామాన్ని సంపూర్ణ అక్షరాస్యత గ్రామంగా మార్చడానికి ఎంపిక చేశారు. 263 మంది నిరక్షరాస్యుల్లో 32 మంది పురుషులు, 231 మంది మహిళలున్నారు.

**వినూత్న పద్ధతిలో....**

ప్రతి రోజూ రాత్రి 7-9 గంటల వరకు చదువురాని వారికి వయోజన విద్యాకేంద్రాల్లో అక్షరాలు నేర్పించేవారు. ఇందుకోసం 50 మంది వలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఒక్కో వలంటీర్‌కు 5 నుంచి 6 మందిని కేటాయించారు. చదువు మీద ఆసక్తి కలిగేలా షార్ట్‌ఫిలిం ప్రదర్శించేవారు. ప్రతి ఆదివారం పరీక్ష పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రోత్సహక బహుమతులు ఇచ్చారు. పనికి వెళ్లిన చోట భోజన విరామ సమయంలో అక్షరాల గురించే మాట్లాడుకునేవారు. చదువు మీద ఆసక్తి కలిగేలా కళారూపాలు ప్రదర్శించారు. మహిళలు తొందరగా నేర్చుకోడానికి ముగ్గుల రూపంలో అక్షరాలను ప్రదర్శించి వారికి నేర్పించారు. చదువురాని మహిళల్ని డ్వాక్రా సంఘాల్లో చేర్చుకోడానికి నిరాకరిచండంతో మహిళలంతా చదువు నేర్చుకోవడంలో శ్రద్ధ చూపించారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నవారు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్లు తీసుకునేటప్పుడు వేలిముద్రలు పెట్టొద్దని, సంతకం చేస్తేనే పింఛన్ డబ్బులు, లోన్లు ఇస్తామని నిబంధన పెట్టుకున్నారు. ఒకప్పుడు అక్షరాలు రానివారు ఇప్పుడు న్యూస్ పేపర్ చదువుతున్నారు. సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమాన్ని బాకారం గ్రామ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ సి.కిరణ్‌కుమార్, గ్రామ కో ఆర్డినేటర్లు మీనాక్షీ, జ్యోతి, వార్డుసభ్యులు ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ సమీక్షలు నిర్వహించేవారు. బాకారం గ్రామం సంపూర్ణ అక్షరాస్యత సాధించి అవార్డుకు ఎంపికై దేశంలోనే రంగారెడ్డి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టింది.

**రమణాచారి ప్రత్యేక దృష్టి..**

బాకారం గ్రామాన్ని దత్తత తీసుకున్న ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి పట్టుదలతో ముందుకు వెళ్లారు. సాక్షర భారత్ కార్యక్రమాలన్నింటినీ ఎప్పటికప్పుడు సమీక్షించారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ఆయన ప్రోత్సహక బహుమతులు కూడా అందజేశారు. ఆయన ప్రోత్సాహం వల్లే ఇది సాధ్యమైంది. ఆయన వల్లే అనేక స్వచ్ఛంద సంస్థలు సేవలందించాయి.

**కృషి ఫలితం:**

గ్రామం వంద రోజుల్లో వంద శాతం సంపూర్ణ అక్షరాస్యత సాధించడం వెనక ఎంతోమంది కృషి ఉంది. ఇది గ్రామ ప్రజల విజయం. సాక్షర భారత్ కార్యక్రమంలో బాగంగా పైలట్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేసి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దినందుకు చాలా గర్వపడుతున్నా.

**- బద్దుల సుధాకర్‌యాదవ్, బాకారం సర్పంచ్**

**సంతోషంగా ఉంది..**

సాక్షర భారత్ ద్వారా రాత్రి పూట కేంద్రానికి వెళ్లి అక్షరాలు ముందుగా నేర్చుకున్నాను. ఇప్పుడు రాయడం, చదవడం వచ్చింది. ఇప్పుడు నా పేరుతో సంతకం చేస్తాను.
బస్ నెంబర్లు గుర్తుపడుతాను.

**- సార అమృత, బాకారం**

**రాయడం, చదవడం నేర్చుకున్నాను..**

చదువుకు వయస్సుతో పని లేదు అని అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ ముందుకొచ్చి మాకు చదువు చెప్పింద్రు. నేర్పిన అక్షరాలను గుర్తుపట్టడానికి పరీక్ష పెట్టారు. మంచిగా చదివిన వారికి బహుమతులు కూడ ఇచ్చి ప్రోత్సహించారు.

**- కొండకల్ల పుష్పమ్మ, బాకారం**

**- బ్యాగరి శ్రీనివాస్**

**మొయినాబాద్, రంగారెడ్డి**





# కొత్త రాష్ట్ర ప్రభుత్వం చొరవతో తీసుకున్న నిర్ణయాలు

కొత్త రాష్ట్రం, కొత్తప్రభుత్వం, తొలిసారి ముఖ్యమంత్రి తొలిచూరు మంత్రి వర్గం. అంతా కొత్తకొత్త. సగం సగం అధికార యంత్రాంగం. పూర్తిగా విభజనకాని వ్యవస్థలు. కేవలం పన్నెండు మాసాల వ్యవధి. అయినా తెలంగాణ చాలా చాలా సాధించిందనే చెప్పాలి. తొలి తెలంగాణ ప్రభుత్వం తక్కువ వ్యవధిలోనే అయినా అత్యధిక తెలంగాణ ప్రజల ఆత్మలను స్పృశించిందనే చెప్పాలి.

యాభయ్యారేళ్ల పరాయితనాన్ని అనుభవించిన తెలంగాణ ప్రజలకు, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కేవలం పన్నెండు మాసాల్లోనే తెలంగాణతనాన్ని రుచి చూపించారు. మన నేతలు మన ఏలికలుగా ఉంటే ఆలోచించే ధోరణి, స్పందించే తత్వం ఎలా ఉంటుందో రుజువు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం గొప్ప గుణాత్మకమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగిన మార్పులకు పునాదులు వేసింది. విమర్శించేవారు ఎప్పుడూ ఉంటారు. వాళ్ళెప్పుడూ ప్రతిపక్షమే. వాళ్లు మచ్చను మాత్రమే చూడగలరు. చంద్రుడిని చూడలేరు. కేవలం వంకరగా ఆలోచించేవాళు బుద్ధిజీవులు కాదు. వంద సమస్యలను పరిష్కరిస్తే వాళ్లు నూటా ఒకటో సమస్యను ముందుకు తెస్తారు. అది వాళ్ల తత్వం. కొందరు అక్కసు నుంచి, మరి కొందరు కసి నుంచి, ఇంకొందరు గిడసబారిన సిద్ధాంతాల కళ్లద్దాల నుంచి తీర్పులు ఇస్తుంటారు.

తెలంగాణ ప్రభుత్వం విమర్శలకు అతీతం కాదు. కాని ఐదున్నర దశాబ్దాల పాపాలన్నీ పన్నెండు మాసాల్లోనే పరిష్కారమైపోవాలని శాసించడం ఉందే అది అన్యాయం. తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ప్రభుత్వం గుణాత్మకమైన మార్పులు తీసుకు వచ్చిందా లేదా? తెలంగాణ ప్రజల హృదయాలను చేరుకున్నదా లేదా? తెలంగాణ సమగ్రాభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు ఆవిష్కరిస్తున్నదా లేదా? తెలంగాణ వ్యవసాయిక సంక్షోభానికి కారణమైన సాగునీరు, తాగునీరు, విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి పునాదులు వేస్తున్నారా లేదా? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకుంటే తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్నదేమిటో తెలుస్తుంది. ఈ పన్నెండు మాసాల్లో ఏం జరిగింది?

### ప్రభుత్వ రంగానికి పెద్ద పీట

స్వరాష్ట్రంలో కేసీఆర్ ఒక కొత్త అధ్యయనాకి తెరతీశారు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విద్యుత్తు, వైద్య ఆరోగ్య రంగాలను పూర్తిగా ప్రైవేటు రంగాలకు వదిలేయడం గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు అమలు చేస్తూ వచ్చిన విధానం. కేసీఆర్ దానిని రివర్సు చేశారు. విద్యుదుత్పత్తిని ప్రభుత్వ రంగంలోనే ఉత్పత్తి చేయాలన్న దృఢసంకల్పంతో ఆయన అడుగులు ముందుకు వేశారు. తెలంగాణ జెన్కో ట్రాన్స్కోలను టెక్నోక్రాట్స్ చేతుల్లో పెట్టి పూర్తి స్వేచ్ఛనిచ్చి విద్యుత్ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు.

జైపూరు, భూపాలపల్లి, దామరచర్ల వంటి ప్రాజెక్టులు మునుపెన్నడూ లేని వేగంతో ముందుకు సాగుతున్నాయి. 'ప్రభుత్వ రంగంలో ప్రాజెక్టులు (టీఎస్‌జెన్కో, ఎన్టీపీసీ), ప్రభుత్వరంగ సంస్థలకు కాంట్రాక్టులు (బీహెచ్ఈఎల్), ప్రభుత్వ రంగ సంస్థల (పీఎఫ్‌సీ, ఎల్ఐసీ) నుంచి రుణ సహాయం. అంతా జీ టూ జీ ప్రాతిపదికన విద్యుత్ ప్రాజెక్టులపై ప్రభుత్వం పని చేస్తున్నది. అంతేకాదు విద్యుత్ సరఫరాలో గత యాభైయ్యేళ్లలో చేయలేని పనిని కేవలం ఈ పన్నెండు మాసాల వ్యవధిలో తెలంగాణ ప్రభుత్వం చేయగలిగింది.

విద్యుత్ కోతలు లేని వేసవిని తెలంగాణకు పరిచయం చేసింది. పారిశ్రామిక వేత్తలు సైతం అబ్బురపోయేలా విద్యుత్‌ను అందించారు. ఈ వేసవిలో జనరేటర్లు, ఇన్వర్టర్లల బిజినెస్ గతంతో పోల్చితే 25 శాతం కూడా జరగలేదంటే విద్యుత్ సరఫరా ఎంతటి ప్రభావాన్ని చూపిస్తుందో అర్థం చేసుకోవచ్చు. అంతెందుకు "ఈసారి ట్రాన్సుఫార్మర్లు కాలిపోవడం లేదు. కరెంటు మోటార్లు చెడిపోవడం లేదు. రైతులపై చాలా భారం తగ్గిపోయింది' అని నల్లగొండ జిల్లా తిప్పర్తి ప్రాంతానికి చెందిన ఒక అభ్యుదయ రైతు వ్యాఖ్యానించారు.

ఇదంతా ఎలా సాధ్యమైంది? తెలంగాణ వచ్చిన తర్వాత కొత్తగా కరెంటు ఉత్పత్తి చేసింది లేదు. అటువైపు నుంచి చంద్రబాబు సీలేరు, కృష్ణపట్నం విద్యుత్‌ను ఎగొట్టారు. ఆంధ్రలోనేమో 24 గంటలు కరెంటు ఇస్తున్నట్లు ప్రకటించుకున్నాడు. సమైక్య రాష్ట్రంలో ఈ తెలివి తేటలన్నీ ఏమయ్యాయి? ప్రభుత్వాలు కరెంటు సరఫరాలో రైతులను ఎందుకు రాచి రంపాన పెట్టాయి? ఎందుకుంటే ఆంధ్ర ఆధిపత్య నాయకత్వాలు తెలంగాణ రైతుల సమస్యను తమ సమస్యగా భావించలేదు. కేసీఆర్ తెలంగాణ ఆత్మతో తెలంగాణ సమస్యను చూశారు కాబట్టి దానిని పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేశారు. అధికారులు కూడా అంతే నిబద్ధతతో కృషి చేశారు.

ప్రభుత్వ వైద్యశాలలు, వైద్య కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించక దశాబ్దం గడిచిపోయింది. వైద్యశాలలో పరిస్థితులు క్షీణించడం వల్ల మెడికల్‌సీట్లు ప్రతిఏటా రద్దు కావడం, మళ్లీ ఢిల్లీ దాకా మొత్తుకుని తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ వైద్య

ఆరోగ్య రంగాన్ని నాశనం పట్టించి, ప్రైవేటు వైద్యానికి పెద్ద పీట వేసే ఒక విధానపరమైన కుట్రలో భాగంగానే ఇదంతా జరుగుతూ వచ్చింది.

అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఉస్మానియా వైద్య కళాశాలలకు మునుపెన్నడూ లేని విధంగా పెద్ద మొత్తాల్లో నిధులు కేటాయించడమే కాకుండా వాటిని ఆధునీకరించడానికి అవసరమైన అన్నిరకాల సహకారం అందించడానికి చర్యలు తీసుకున్నారు.

ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక పెద్ద వైద్యశాలను అభివృద్ధి చేయనున్నట్టు ప్రకటించారు. కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రపంచంలో దేనినైనా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నవాళ్లకు ఇవేవీ కనిపించకపోవచ్చు కేసీఆర్ అందరు ముఖ్యమంత్రుల్లాగానే కనిపించవచ్చు. కానీ వీటి ఫలితాలు అనుభవించే ప్రజానీకానికి తెలుస్తుంది. అప్పటికీ ఇప్పటికీ మార్పు ఏమిటో.

## హైదరాబాద్ పై విశ్వాస పునరుద్ధరణ

విడిపోతే హైదరాబాద్ సర్వం నాశనం అయిపోతుందని, తెలంగాణ అంధకారం అయిపోతుందని పరిశ్రమలు తరలిపోతాయని, తెలంగాణ వాళ్లు చందాలు, దందాలు చేసి పారిశ్రామిక వర్గాలను చెదరగొడతారని ప్రచారం చేసినవాళ్ళు ఇప్పుడు నోళ్లు వెళ్లబెడుతున్నారు. ఉద్యమం సందర్భంగా హైదరాబాద్‌లో కొంత అశాంతి నెలకొన్న మాటవాస్తవమే. అది కూడా సీమాంధ్ర మీడియా చేసిన ప్రచారం వల్లనే పారిశ్రామిక వర్గాలు ఎక్కువగా భయపడ్డాయి. కేసీఆర్ ప్రభుత్వం ఈ అపనమ్మకాలను అత్యంత వేగంగా తొలగించగలిగింది.

ఐటీ, పారిశ్రామిక వర్గాల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించడం కేసీఆర్, ప్రత్యేకంగా కేటీఆర్ చేసిన ప్రయత్నం అసాధారణం. నిరంతర విద్యుత్‌ను ఇవ్వడమే కాకుండా, శాంతిభద్రతల నిర్వహణ, బాధ్యతయుత పాలన, దేశంలోనే ఎక్కడా లేని ఒక కొత్త డైనమిక్ పారిశ్రామిక విధానం రూపొందించడం ఇవన్నీ పారిశ్రామిక వర్గాల విశ్వాసాన్ని చూరగొన్నాయి. హైదరాబాద్ తిరిగి గ్లోబల్ మార్కెట్ చిత్రపటంలో ప్రధాన స్థానాన్ని సంపాదించుకుంది. ఉత్తమ నగరాల్లో ఒకటిగా మన్నన పొందింది. హైదరాబాద్‌ను బ్రాండింగ్ చేయడంలో ముఖ్యమంత్రి కూడా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం విజయం సాధించాలంటే హైదరాబాద్ విజయం సాధించాలి. ట్రాఫిక్, శాంతి భద్రతలు, రోడ్లు, పారిశుద్ధ్యం, నాణ్యమైన తాగునీరు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టిని సారించింది. అంతర్జాతీయ నగరాల ప్రమాణాలతో హైదరాబాద్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి పట్టుదలగా పనిచేసుకుపోతున్నారు. ప్రభుత్వం కల్పించిన ధీమా పర్యవసానంగా ఇప్పుడు పలు అంతర్జాతీయ కంపెనీలు తిరిగి హైదరాబాద్ బాటపట్టాయి.

తెలంగాణ వచ్చిన తర్వాత సుమారు 40కి పైగా చిన్నాపెద్ద సంస్థలు కొత్తగా తమ కంపెనీలను ప్రారంభించాయి. గూగుల్ వంటి అత్యంత ప్రతిష్ఠాకరమైన సంస్థ కాలిఫోర్నియా తర్వాత తన రెండో అతిపెద్ద బిజినెస్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తెలంగాణలో పారిశ్రామికవేత్తలు కంఫర్ట్ ఫీలవుతున్నారు. చంద్రబాబు చుట్టూ ఉన్న షేడీ పారిశ్రామిక వేత్తలు కేసీఆర్ వద్ద లేరు. చాలామంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆంధ్రాప్రాంతం వారు సైతం ఆ షేడీ పారిశ్రామిక వేత్తలను దాటుకుని చంద్రబాబుతో వ్యవహారం చేయడం కష్టంగా ఫీలవుతున్నారు.

## సంక్షేమంలో దేశానికే ఆదర్శం

సంక్షేమ రంగంలో అందరికీ అన్ని అన్న విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఎక్కడా రాజీపడడం లేదు. పింఛన్లు అడిగిన వారందరికీ ఇస్తున్నారు. పింఛను సొమ్ము ఐదు రెట్లు పెరిగింది. పింఛను లబ్దిదారుల సంఖ్య మునుపటి కంటే ఇరవైశాతం మంది పెరిగారు. బడిపిల్లలకు సన్నబియ్యం అన్నం పెడుతున్నారు. అంగన్‌వాడీలకు నాణ్యమైన సరుకులు అందిస్తున్నారు.

సమైక్య ప్రభుత్వాలు ఎగవేస్తూ వచ్చిన 2000 కోట్ల రూపాయలకు పైగా ఫీజు బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లించింది. రైతులకు 18000 కోట్ల రుణాలను మాఫీ చేసింది. ఇందుకు గాను ఇప్పటివరకు 9000 కోట్ల బ్యాంకులకు చెల్లించింది. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకునేందుకు వందకోట్లు కేటాయించింది.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు చేయూతనిస్తున్నది. దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేస్తున్నది. తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చే ప్రక్రియ మొదలయింది. ఎస్టీ, ముస్లిం సంక్షేమంపై సిఫారసులు చేసేందుకు రెండు వేర్వేరు కమిటీలు ఏర్పాటు చేసింది. జర్నలిస్టులందరికీ ప్రమాద భీమాను ప్రకటించింది. ఆరోగ్యభీమాను కూడా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్రంలోని డ్రైవరు, హోంగార్డులందరికీ ఉచిత ప్రమాద భీమా ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరించడం మొదలు పెట్టింది. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలను ఇప్పించింది. ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న మొక్కజొన్న పసుపు, చెరకు రైతుల బకాయిలను విడుదల చేసింది. దళితుల ఇళ్ల కరెంటు బిల్లులను మాఫీ చేసి, ఆ సొమ్మును విద్యుత్ పంపిణీ కంపెనీలకు చెల్లించింది. ఒక్క సంక్షేమంపైనే 80 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

థింక్ బిగ్, థింక్ డిఫరెంట్ యాక్ట్ బిగ్ అన్నది కేసీఆర్ అభిమతం. ఆయన ఈ ఏడాదిలో సాధించిన, యోచించిన, రూపొందించిన పథకాలు ప్రాజెక్టులు ఇంకా చాలానే ఉన్నాయి. ఆయనకు ఆరోగ్యం బాగోలేదని, ఏదో జరిగిపోతోందని ఒక వర్గం మీడియా, రాజకీయ నాయకులు కసికొద్దీ, ఉక్రోషం కొద్దీ ప్రచారం చేస్తూ వచ్చారు. అదంతా విష్‌ఫుల్ థికింగ్.

తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న కాలంలో కూడా ఇటువంటి నీచనికృష్ట ప్రచారాలు జరిగాయి. కానీ ఆయన ఆ దుర్మార్గపు యుద్ధాలన్నింటినీ జయిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా అంతే. ఆయన ఈ ఏడాది కాలంలో విశ్రాంతి తీసుకున్నది లేదు.

వీలైనంత ఎక్కువగా జనం మధ్యనో, అధికారుల మధ్యనో ఉండడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. గంటలు గంటలు చర్చలు చేస్తున్నారు. అవిశ్రాంతంగా సమీక్షలు చేస్తున్నారు. అప్పుడప్పుడూ అధికారులు అలసిపోతున్నారు తప్ప, ఆయనలో అలసట లేదు. ఆరోగ్యం పాడయిన నాయకుడెవరూ అన్ని గంటలపాటు, ఇన్ని మాసాలపాటు ఇంత శ్రమకు నిలబడలేరని కామన్‌సెన్స్ ఉన్నవారెవరికయినా తెలుస్తుంది. కానీ ఉన్మాదం తలకెక్కిన వారికి కామన్సెన్స్ ఉండే అవకాశమే లేదు. కేసీఆర్ జయించారు. జయించారు. జయిస్తూనే ఉన్నారు. ★

# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

# లేబరు బడ్జెట్ పనుల ప్రణాళిక మార్గదర్శకాలు



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం - 2005, సెక్షన్ -14, సబ్ సెక్షన్ - 16 ప్రకారం జిల్లా కార్యనిర్వహణ అధికారి ప్రతి సంవత్సరము రాబోయే ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్ తయారు చేసే వాటికి సరిపడా పనులు అనగా జీవనోపాదుల బలోపేతానికి, గ్రామానికి అవసరం అయ్యే మౌళిక వసతుల కల్పనకు ఉమ్మడి వనరుల అభివృద్ధికి సంబంధించిన పనులను గుర్తించి లేబర్ బడ్జెట్ మరియు పనుల అరను తయారు చేయడం జరుగుతుంది.

షెడ్యూల్ -1, పేర -7 ప్రకారం ప్రతి సంవత్సరం ఆగస్టు నుండి డిసెంబరు నెల వరకు సమర్ధవంతమైన ప్రణాళిక ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిర్వహించవలెను. ఈ ప్రక్రియ గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో ముఖ్యంగా గ్రామ సహజ వనరుల కమిటీ సభ్యుల ద్వారా చేయవలెను. ప్రతి సంవత్సరము రాబోయే సంవత్సరానికి (2017-18) గ్రామంలో చేపట్టబోయే పనులను బాగస్వామ్య పద్ధతిలో గుర్తించి, గ్రామసభలో వాటిని ప్రవేశ పెట్టి, ప్రాధాన్యత క్రమమును నిర్ణయించి ఈ పనుల ద్వారా వచ్చే ప్రయోజనాలను గుర్తించి గ్రామ ప్రణాళికను తయారుచేసి మండలానికి సమర్పించవలెను. వివిధ గ్రామాల ప్రణాళికలను క్రోడీకరణ ద్వారా మరియు మండల స్థాయిలో చేపట్టబోయే పనులను జతచేసి మండల ప్రణాళికను జిల్లా పరిషత్ ఆమోదం కొరకు సమర్పించవలెను.

భారత గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసిన ఉత్తర్వుల సూచన ప్రకారం రాష్ట్రంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ పేదలలో జీవనోపాదులకు కావలసిన ఆస్తుల రూపకల్పన చేస్తూ తద్వారా 100 రోజుల ఉపాధి హామీ ద్వారా నైపుణ్యత లేని పని కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా గత 10 సంవత్సరాల నుండి అమలు జరుగుతుంది, ఈ 10 సంవత్సరాల పథక అమలులో పేదలకు సంబంధించిన ఆస్తుల పెంపుదల మరియు జీవనోపాదుల మెరుగుదల అనేది చాలా ముఖ్యమైన అంశంగా గుర్తించడం జరిగింది. ఈ ప్రణాళికలో 2017-18 సంవత్సరానికి ఉపాధి హామీలో పనులు కల్పించడంతో పాటు సుస్థిర ఆస్తుల రూపకల్పన అనేది ముఖ్య అంశంగా ప్రణాళికను ముందుకు తీసుకెళ్ళడం జరుగుతుంది.

**ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు:**

(1) గ్రామంలో గ్రామ సహజ వనరుల కమిటీ సభ్యుల భాగస్వామ్యంతో ప్రణాళికలను తయారు చేయవలెను.

(2) ఈ భాగస్వామ్య ప్రణాళిక ద్వారా గ్రామములో ఉన్న కూలీలను, రైతులను ప్రణాళికలో పూర్తిగా భాగస్వామ్యం చేయడం.

(3) అదేవిధంగా గ్రామాలలో ఉన్న స్వయం సహాయక సంఘాలు, ఇతర ప్రజా సంఘాలను సమన్వయ పరచి ఈ ప్రణాళికలో భాగస్వామ్యం చేయడం.

(4) భాగస్వామ్యంతో తయారుచేసిన ప్రణాళికను గ్రామంలో ఉన్న పర్యవేక్షణ కమిటీ ద్వారా వీటి అమలు ప్రక్రియ మరియు పర్యవేక్షణ విధానాన్ని చర్చించి వారు తీసుకొనే బాధ్యతను చేపట్టేటట్లు చేయడం.

**ప్రణాళిక తయారు చేయుటకు ముందు చెప్పట్టవలసిన కార్యక్రమాలకు మార్గదర్శకాలు**

2017-18 సంవత్సరానికి ఉపాధి హామీ ప్రణాళికకు సంభందించిన వివరాలు ఈ క్రింది విదముగా సూచించడమైనది.

**గ్రామానికి వెళ్ళే ముందు తీసుకోవలసిన సమాచారం:**

1) జాబ్ కార్డు వివరాలు
2) షెల్ఫ్‌లో ఉన్న పనుల జాబితా
3) ఇన్ పుట్ డాటా షీట్స్
4) అనుమతించిన పనుల వివరాల జాబితా
5) కేడస్ట్రల్ మ్యాప్

**ప్రణాళిక తయారీ బృందం:**

1) ప్రణాళిక బృందం మండల పరిధిలో గ్రామ పంచాయతీల

ఆధారంగా ప్రణాళిక టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలి. ఆ టీములకు లీడరుగా పిఒ/ఏపిఓ/ఇసి/సీనియర్ టిఏ లు ఉంటారు.

2) ప్రణాళిక బృందంలో టిఏ తన పరిధిలోని , గ్రామ పంచాయతి సెక్రటరీలు, ఎఫ్ఏలు మరియు సీనియర్ మెట్లు టిమ్ సభ్యులుగా ఉంటూరు.

**లేబర్ బడ్జెట్ :**

1. శ్రమ శక్తి సంఘం వారీగా లేబర్ బడ్జెట్ పార్మెట్-1 ను ఎంసిసిలో RAGAS నందు ప్రింటు్లు తీసుకొవాలి.
2. శ్రమ శక్తి సంఘం వారీగా గత 3సంవత్సరాలలో వారు చేసిన పని రోజుల ఆధారంగా 2017-18 సంవత్సరానికి నెల వారీగా కోరిన పని రోజులను ఆయా సూచించిన గదులలో వ్రాయాలి. తదుపరి ఆ శ్రమ శక్తి సంఘం సభ్యులా సంతకం తీసుకోవాలి. (నమూనా ఫార్మెట్ - జత పరచనైనది)
3. గ్రామ పంచాయతి మరియు ఆవాసం వారీగా నమోదు కాబడిన శ్రమ శక్తి సంఘాల వారీగా (జనరల్ ఎస్ఎస్ఎస్, టి.ఎస్ఎస్ఎస్, వి.ఎస్ఎస్ఎస్, వై.ఎస్ఎస్ఎస్, సి.వై.ఎస్ఎస్ఎస్) లేబర్ బడ్జెట్ను తయారు చేయాలి.
4. గ్రామ పంచాయతి వారీగా లేబర్ బడ్జెట్ని క్రింద తెలిపిన పద్ధతిలో రూపొందించుకోవాలి.

A) లేబర్ బడ్జెట్ = పని కోరే రోజులు × రూ. 194/-

B) ఆర్థిక బడ్జెట్ = లేబర్ బడ్జెట్ × 130/-

ఏ గ్రామ పంచాయతికి సంబంధించిన మొత్తం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ యొక్క బడ్జెట్ = A + B = ---- రూపాయలు.

5. ఒక ఏడాది కాలానికి అవసరమైన పనుల విలువ = లేబర్ బడ్జెట్ కి అదనంగా 2 సార్లు అనగా 200% వుండాలి, చట్టంలో సవరించిన షెడ్యూల్ -1 లోని పేర 9 ప్రకారం జిల్లా స్థాయి యూనిట్ గా ఇతర శాఖల అనుభందంతో చేసే (డిసిసి) పనులను కలుపుకొని మొత్తం షెల్ఫ్‌లో పనుల సామగ్రి విలువ 40% కంటే ఎక్కువగా మించకూడదు.

**ప్రణాళిక తయారు చేయుటకు మార్గదర్శకాలు:**

1. మండల ఉపాధి సిబ్బంది మరియు గ్రామ పంచాయతి వారు ముఖ్యంగా సహజ వనరుల కమిటీ సభ్యులు గ్రామంలో గ్రామస్తులతో సమావేశము ఏర్పాటు చేసి ఈ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని మరియు ఏ ఏ కార్యాక్రమాలను రాబోయే (3) రోజులలో చేపట్టుతారో ప్రజలకు కుణ్ణంగా వివరించాలి.

2) ప్రణాళిక బృందం ప్రతి గ్రామంలో 3 నుండి 4 రోజులు ప్రజల భాగస్వామ్యంతో ప్రజల సమక్షంలో ఈ ప్రణాళికను తయారుచేయాలి.

3) గ్రామ స్థాయి ప్రణాళికను అక్టోబర్ 2 వ తేదీ నుండి నవంబర్ 15 వ తేదీ లోపు పూర్తి చేయాలి.

4) గ్రామాలలో నివసిస్తున్న పనికోరే కుటుంబాల ఆధారంగా 2017-18 సం॥ లలో లేబర్ బడ్జెట్ ని గ్రామ పరిధిలో తయారు చేయాలి.




5) ముఖ్యంగా నిస్సహాయత కలిగిన కుటుంబాలను అనగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వలస ఆదివాసులు, ఇతర ఆదివాసులతో పాటు గ్రామంలో ఉన్నపేద నిరుపేద కుటుంబాలు, స్త్రీ ఆధారిత కుటుంబాలు, వికలాంగులు మరియు వికలాంగులు కలిగిన కుటుంబాలు, ప్రభుత్వ భూములు పంపిణీ చేసిన కుటుంబాలు, ఇందిర ఆవాజ్ యోజన క్రింద లబ్ధి పొందిన కుటుంబాలు, ఆదివాసులు, అటవీ ఫలసాయం సేకరించే కుటుంబాలు మరియు చిన్న సన్న కారు రైతుల కుటుంబాలు పరిగణలోనికి తీసుకోని లేబర్ బడ్జెట్ను తయారు చేయాలి.

6) స్థానిక అవసరాలు మరియు ప్రాధాన్యతను బట్టి సుస్థిర ఆస్తుల కల్పనకు దోహదపడే పనుల గుర్తింపు పూర్తిగా గ్రామసభ తీర్మాణం మేరకే జరగాలి.

7) ఎంజిఎన్ఆర్ఈజిఏ లో అనుమతించిన ఏ,బి,సి,డి కేటగిరీ పనులను గుర్తించాలి.

8) ప్రణాళిక బృందం క్షేత్ర సందర్శన చేసి ప్రతి పని యొక్క వివరములు గ్రామ స్థాయిలో కులంకషంగా చర్చించి పనులను ప్రాధాన్యతను వివరించవలెను. అలాగే ప్రస్తుతం షెల్ఫ్ లో ఉన్న పనులను పునః పరిశీలించి అవసరమైన పనులను తీసుకొని మిగిలిన పనులను తొలగించవలెను.

9) ఆమోదం తెలిపిన పనులకు సంబంధిత సాంకేతిక సహాయకుడు (టిఏ) పూర్తి సాంకేతిక అంచనాలను తయారు చేసి గ్రామ ప్రణాళికను అప్లోడ్ చేయవలెను.

**పనుల అర తయారీ**

1. ప్రస్తుతం షెల్ఫ్‌లో ఉన్న పనులు మరియు కొత్త పనుల వివరాలను సేకరించేటప్పుడు ప్రతి పనికి సంబంధించి జిపిఎస్ కో-ఆర్డినేట్స్, ఫోటోను తప్పనిసరిగా ప్రణాళిక బృందం

సేకరించాలి.

2) కాల పరిమితితో పని లేకుండా అన్ని కాలాలలో వాస్తవ అవసరాల మేరకు ప్రణాళికను తయారు చేయాలి.

3) అవసరమైన కొత్త పనుల వివరాలు సేకరించడానికి అవసరమైనన్ని ఇన్ పుట్ డాటా షీట్లు అందుబాటులో ఉండునట్లు ప్రోగ్రామ్ అధికారి జాగ్రత్తలు తీసుకోవాలి.

4) అప్లోడ్ చేసిన పనుల జాబితాను సంబంధిత అధికారిచే సాంకేతిక ఆమోదముతో మండల ప్లానును అప్లోడ్ చేయాలి. అప్లోడ్ చేసిన మండల ప్లానును పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారి పరిశీలన తరువాత 15 డిసెంబరు లోపు జిల్లా కార్యక్రమ సమన్వయకర్త - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (జిల్లా కలెక్టరు) గారిచే పరిపాలన ఆమోదం జరగాలి.

5) ఈ ప్రణాళికలో ముఖ్యంగా నీటి నిల్వ మరియు భూసార సంరక్షణ పనులు, మొక్కల పెంపకం లాంటి పనులు అనగా ఫారం పాండులు, డగౌట్ పాండులు, పేర్కొలేషన్ పాండులు, చిన్న ఊట కుంటలు, ఊట కుంటలు, స్టోరేజ్ పాండులు, నిరవధిక సమతల కందకాలు, ఖండిత సమతల కందకాలు, నీటి నిల్వ కందకాలు, డగౌట్ పాండులలో పూడిక తీత, చిన్న ఊటకుంటలు/ఉటకుంటలలో పూడిక తీత, చెక్ డ్యామ్/చెక్ వాల్ లలో పూడిక తీత, పశువుల కుంటలు, పశువుల కుంటలలో పూడిక తీత, వెర్మి కంపోస్ట్ పిట్లు, నాడేప్ కంపోస్ట్ పిట్లు, పండ్ల తోటలలో భూసార సంరక్షణ కందకాలు, చెరువులలో పూడిక తీత పనులు, పండ్ల తోటల పెంపకం, ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కల పెంపకం, ఉమ్మడి భూములలో మొక్కల పెంపకం, రోడ్డుకు ఇరువైపుల మొక్కల పెంపకం, మరుగుదొడ్ల నిర్మాణం, సోక్ పిట్ లాంటి పనులు మొదటి ప్రాధాన్యతతో తీసుకొని అంచనాలను తయారు చేయవలెను.

**గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు తయారుచేయుటకు ఈ క్రింది మార్గదర్శకాలు**

- గ్రామ వారీగా ప్రణాళిక తేదీలలో ఆయా ప్లానింగ్ టీం సభ్యులతో గ్రామానికి వెళ్లవలయును.
- ముందుగా ప్లానింగ్ టీం సభ్యులు, సర్పంచ్, ఎన్.ఆర్.ఎం.కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, వి.ఓ.లీడర్లు, ఎస్ఎస్ఎస్ ఫెడరేషన్లు, ఇతర సంఘాలతో మీటింగ్ ఏర్పాటు చేసి 2017-18 సంవత్సరమునకు ప్లానింగ్ ఉద్దేశ్యము మరియు చేపట్టబోయే కార్యక్రమ వివరాలను తెలియచేయాలి.
- ఈ ప్రణాళిక తయారీ సహజ వనరుల కమిటీ (NRM) సభ్యులా పర్యవేక్షణలో జరగాలి.

## ప్రణాళిక షెడ్యూల్

| క్ర.స | చేపట్టు కార్యక్రమము | రోజులు | కాలపరిమితి | బాధ్యత |
|---|---|---|---|---|
| 1. | గ్రామాల వారీగా సర్వే మరియు గ్రామసభలు నిర్వహించి ఆమోదము తీసుకొనుట | 45 రోజులు | 02 అక్టోబర్ నుండి 10 నవంబరు వరకు | APO, PO, APO EC and team |
| 2. | రాగస్ లో డేటాను పొందు పరచడం | | 10 నవంబరు వరకు | PO, APO, TA,CO |
| 3. | ఎం.సి.సి. నుండి గ్రామ సభ డాక్యుమెంట్లు ప్రింట్లు తీసుకొని గ్రామసభ నిర్వహించాలి. | | 10 నవంబరు వరకు | PO, APO, EC and team |
| 4. | ప్రణాళిక డాక్యుమెంట్ తయారీ (గ్రామ పంచాయతీ, ఆవాసం వారీగా) | | 20 నవంబరు వరకు | PO, APO |
| 5. | లేబర్ బడ్జెట్ అనుగుణంగా పనుల అరను అప్లోడ్ చేయడం. | | గ్రామ ప్రణాళిక చేసే క్రమంలో 30 నవంబరు వరకు | PD, DWMA |
| 6. | మండల ప్లాన్‌ను జిల్లా పరిషత్ ఆమోదం | | 01 డిసెంబర్ | PD, DWMA |
| 7. | జిల్లా పరిషత్ ఆమోదం తరువాత జిల్లా కలెక్టరు గారిచే పరిపాలన ఆమోదం | | 03 డిసెంబర్ | PD, DWMA |
| 8. | అన్ని జిల్లాల ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భారత ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపించడం. | | 15 డిసెంబర్ | CRD |

9. పై షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలను సిద్ధం చేయవలెను.
10. డిసెంబరు నాటికి పనుల అరను 2017-18 సంవత్సరానికి సిద్ధంగా ఉంచుకోవలెను.

**మొదటి గ్రామసభ :**

1. ప్రతి గ్రామంలో అక్టోబరు 2వ తేదీన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అన్నీ గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశ్యం మరియు ఆ గ్రామానికి సంభందించిన ప్రణాళిక తేదీలను, మరియు చివరి గ్రామసభ తేదీలను, ప్రణాళికలో చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామసభలో తెలుపవలెను, ఈ గ్రామసభలో పాల్గొనవలసిన సభ్యులా వివరాలు:
    - గ్రామ సర్పంచు, ఎన్.ఆర్.ఎం. (సహజ వనరుల కమిటీ) కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, ఎం.పి.టి.సి., జెడ్.పి.టి.సి. సభ్యులు, గ్రామ పంచాయతీ సభ్యులు, స్వయం సహాయక సభ్యులా ప్రతినిధులు, ఎస్.ఎస్.ఎస్. ఫెడరేషన్ ప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది.
2. టాం టాం వేసి గ్రామసభ నిర్వహణ తేదీ గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి.
3. ఉపాధి సిబ్బంది ముఖ్యంగా గ్రామసభ నిర్వహణకు అందరు హాజరు అయ్యేలా చర్యలు తీసుకొనవలెను.
4. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించవలెను.
5. గ్రామసభలో ముఖ్యంగా కూలీలకు చట్టం ఇచ్చిన హక్కులు, సదుపాయాలు, రాజీలేని అంశాలు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ద్వారా ఏర్పాటయ్యే సుస్థిర ఆస్తుల వల్ల కలిగే లాభాలను గ్రామసభలో క్లుప్తంగా అందరికి తెలిసే విధంగా వివరించాలి.
6. ప్రస్తుతం పురోగతిలో ఉన్న పనుల వివరాలు మరియు ఇప్పటివరకు చేసిన పనుల వివరాల యొక్క ఖర్చు తెలియచేస్తూ వాటి ద్వారా వచ్చిన లాభాల గురించి వివరించాలి.

**పనుల ఆమోదం కొరకు గ్రామసభ:**

1. 2017-18 సంవత్సరానికి సంబంధించిన లేబర్ బడ్జెట్, కూలి డిమాండుకు సరిపడా గుర్తించిన పనుల వివరాలు మరియు వాటి అంచనాల వివరాలు గ్రామసభలో చదివి వినిపించి అ పనుల యొక్క ప్రాధాన్యత క్రమమును గ్రామసభలో నిర్ణయించి గ్రామసభ ఆమోదం తీసుకోవలెను.
2. గ్రామసభకు హాజరైన వారి వివరాలు MCC లో కంప్యూటర్ నందు నమోదు చేయవలెను. (నమూనా ఫార్మెట్ - II జత పరచనైనది)
3. గ్రామసభలో గుర్తించని పనులను EC సాంకేతిక ఆమోదం ఇవ్వకూడదు.
4. ప్రతి గ్రామసభకు సంభందించిన ఫోటోలను APO, ECలు తీసి అప్లోడ్ చేయవలెను.
5. గ్రామసభ తీర్మాణం కాపీలు (లేబర్ బడ్జెట్, గ్రామసభ కాపీలు) APO పర్యవేక్షణలో ఇన్ పుట్ డాటా షీట్లు మరియు ఎస్టీమెట్లు అన్నియు EC పర్యవేక్షణలో ఉంచాలి.
6. కేంద్ర రాష్ట్ర ఉన్నతాధికారులు లేదా ఇతర అధికారులు పరిశీలన నిమిత్తము గ్రామసభ తీర్మాణం, గ్రామ పంచాయతీ తీర్మాణము వాస్తవ కాపీలను మండల కార్యాలయములో మరియు ఒక నకలు కాపీని గ్రామ పంచాయతీ కార్యాలయములో ఉంచాలి.
7. గుర్తించిన పనుల జాబితాను ప్రాధాన్యత క్రమముతో పాటు గ్రామపంచాయతి గోడపై అతికించవలెను.

పై మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టరు మరియు జిల్లా కార్యక్రమ సమన్వయ కర్త “ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సంబంధిత అధికారులకు తగు సూచనలను జారీ చేస్తూ అదేవిధంగా డిసెంబరు 15 వ తేదీ లోపు జిల్లాలోని అన్నీ మండలాల ప్రణాళికలను సిద్ధంగా వుంచే విధముగా చర్యలు చేపట్టాలయును.

**- టి.యం.కె.గాంధీ, జె.ఆర్.పి. సి.ఎన్.ఆర్.ఎమ్.**





# ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు

సీఎం కేసీఆర్ చెబుతున్న బంగారు తెలంగాణ అంటే ఆరోగ్య తెలంగాణ అని ఆచరణలో రుజువు చేస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలతో, పథకాలతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు తెస్తున్న సీఎం కృషికి వైద్య ఆరోగ్య సిబ్బంది అంతా అండగా నిలుస్తుంది.

ప్రజారోగ్యం అనేది కేవలం డాక్టర్లు, దవాఖాన ల సమస్య కాదు. అది సామాజిక న్యాయానికి సంబంధించిన సమస్య అని సీఈఏ విన్స్లో అన్నా రు. సరిగ్గా ఈ విధంగానే.. ప్రజారోగ్యాన్ని గురించి, దాని ప్రాధాన్యం గురించి గుర్తెరిగిన కేసీఆర్ ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారు. ఆరోగ్య తెలంగాణతోనే బంగారు తెలంగాణ సాధ్యమని చాటి చెబుతున్నా రు. అయితే ముప్పై ఏళ్లుగా రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యానికి, వివక్షకు బలైంది. ప్రభుత్వ హాస్పిటళ్లు నిర్లక్ష్యానికి బలైపోయాయి. గత ప్రభుత్వాల తీరు చూస్తే.. 1994-2004దాకా ప్రభుత్వ ఆస్పత్రులన్నీ తీవ్ర నిధుల కొరతను ఎదుర్కొన్నాయి. సరిపోయినన్ని నిధులు అనేక విధాలుగా సతమతమయ్యా యి. రోగులకు కనీస సేవలనూ అందించలేకపోయాయి. ఈ పరిస్థితులన్నీ ప్రభు త్వ ఆస్పత్రుల వ్యవస్థ అనేదే ప్రజల విశాసాన్ని కోల్పోయింది. 2004-06ల మధ్య అప్పటి పాలకులు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా మరో పోటీ ప్రైవేటు వ్యవస్థను ప్రోత్సహించాయి.

వివాదాస్పద ఆరోగ్యశ్రీ పథకాన్ని 2007 ఏప్రిల్‌లో ప్రారంభించారు. దీంతో ప్రజల సొమ్మంతా కార్పొరేట్ హాస్పిటల్స్‌కు చేరిందనే విమర్శలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఆస్పత్రులన్నీ అన్నివిధాలుగా కూనారిల్లిపోయాయి. సరైన పరికరాలు, వైద్య సదుపాయాలు, వసతులు.. చివరికి భవనాలు, పరిశుభ్రతకు కూడా నోచుకోలేదు. దీంతో ఒక రకం గా ప్రభుత్వ ఆసుపత్రులన్నీ నిర్వీర్యమైపోయాయి. అనేక హెల్త్ సర్వేలు చెప్పిందేమంటే.. ప్రజారోగ్య వ్యవస్థ కనిష్ట స్థాయిలో ఉన్నది. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు అవసాన దశకు చేరుకున్నాయి.

సరిగ్గా ఈ పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పూర్వవైభవం తెచ్చేందుకు పూనుకున్నది. ముఖ్యమంత్రి ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసి బడ్జెట్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా కేటాయించారు. ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో.. పీహెచ్‌సీల నుంచి నిమ్స్ దాకా సకల సదుపాయాలు కల్పించి పేదలకు ఆరోగ్య సేవలు అందేలా చర్యలు చేపట్టారు. 1957 నుంచి హైదరాబాద్‌లో ఒక్క మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కూడా ఏర్పాటు చేయలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడ్డనాడు ఏడు లక్షల జనాభా ఉన్నది నేడు కోటికి చేరుకున్నది. ఇంత జనాభాకు ఉస్మానియా, గాంధీ హాస్పిటళ్లే సేవలు అందించాలంటే ఎంత సంక్లిష్టమో చెప్పనక్కరలేదు. ఈ పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ నగరంలో నాలుగు దిక్కులా నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు నెదర్లాండ్ నిధుల సాయంతో నిర్మించాలని తలపెట్టారు. దీనిద్వారా పేద, మధ్య తరగతి ప్రజానీకానికి వైద్య సేవలు అందుబాటులోకి తెవడానికి కృషి చేస్తున్నారు. అలాగే కాలేయ మార్పిడి లాంటి చికిత్సలు ఉస్మానియా, గాంధీలలో నిర్వహించి కార్పొరేట్ హాస్పిటళ్ల కన్నా తామేమీ తక్కువ కాదని చాటిచెప్పాయి. అలాగే జిల్లా స్థాయి ఆస్పత్రులన్నింటిలో ఇంటెన్సివ్‌కేర్ యూనిట్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కార్పొరేట్ హాస్పిటళ్లపై ఆధారపడటం తగ్గి ప్రజలకు ఎంతో భారం తగ్గుతుంది.

గతంలో చూస్తే.. 2013-14 బడ్జెట్‌లో ఆరోగ్యానికి 6482కోట్లు కేటాయించా రు. ఈ బడ్జెట్ మొత్తాన్ని జనాభా నిష్పత్తి (58:42)ప్రకారం పంచితే తెలంగాణకు దక్కింది 2722 కోట్లు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత మన పాలనలో ఆరోగ్యానికి రెండింతలు అంటే 5,967కోట్లు కేటాయించింది. దీంతో మందుల కోసమే 225 కోట్లు కేటాయించారు. దీంతో పేద వర్గాలు ఇక నుంచి తమ సంపాదన నుంచి మందుల కోసం వెచ్చించాల్సిన అవసరం ఉండదు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరికరాల కోసం 600 కోట్లు కేటాయించారు. ఇన్నాళ్లూ సరైన వైద్య పరికరాలు లేక ప్రభుత్వ దవాఖానలు రోగులకు వైద్య సేవలు అందించడంలో వైఫల్యం చెందాయి. 30-40 ఏళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

వైద్య పరికరాల కోసం మరో 230 కోట్లు కేటాయించారు. ఇది గతంలో కన్నా 225శాతం ఎక్కువ. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాగ్నోసిస్‌వ్యై పరీక్షల కోసం కూడా 300 కోట్లు కేటాయించారు. దీంతో రోగులు ప్రతి పరీక్ష కోసం ప్రైవేటు హాస్పిటళ్లకు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు పరుగెత్తే పరిస్థితి ఉండదు. అంతే కాకుండా.. ఆపదలో ఆదుకునే 104,108 సర్వీసుల కోసం మరో 104 కోట్లు కేటాయించారు.



కోసం ప్రభుత్వం 12 కోట్లు కేటాయించింది. దీంతో వైద్య పరిశోధనల్లో కొత్త శకం ఆరంభం కానుంది. అలాగే పేద వర్గాలకు అండ గా నిలిచేందుకు ఆస్పత్రుల్లో వైద్య సేవలు పొం దుతూ చనిపోతే.. వారిని ఊరి దాకా చేర్చేందుకు వాహన సౌకర్యమూ అందుబాటులోకి తెచ్చింది.

ఈ బడ్జెట్ కేటాయింపులతోనే మన ముఖ్యమంత్రి వైద్యానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని చెప్పుకోవచ్చు. చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా ఇత ర రాష్ట్రాల్లో మెరుగైన వైద్య సేవలు ఏ రూపంలో అందుతున్నాయి, వాటి నిర్వాహణ ఎలా ఉన్నదనేది అధ్యయనం చేయడం కోసం కేరళ, తమిళనాడు రాష్ట్రాలను సందర్శించారు. ఆరోగ్యమంత్రి తమిళనాడు, శ్రీలంక దేశాన్ని



ఇది గ్రామ స్థాయి నుంచి పేద,మధ్య తరగతి ప్రజలందరికీ ఉచిత అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి. అలాగే చరిత్రలో మొదటి సారి పరిశుభ్రత కోసం వంద కోట్లు కేటాయించడం జరిగింది. గతంలో ప్రభుత్వ ఆస్పత్రులంటే.. అపరిశుభ్రతకు ఆలవాలంగా ఉండేవి. ప్రభుత్వ దవాఖాన అంటేనే.. సరైన పారిశుధ్యానికి నోచుకోక సకల రోగాలకు నెలవుగా ఉండేవి. ఇప్పుడా పరిస్థితి దూరం కానున్నది.

తెలంగాణ ప్రజలందరికీ అన్నిరకాల వైద్య పరీక్షల అందుబాటు లో ఉంచేందుకు 40 వైద్య పరీక్షా (డయాగ్నోస్టిక్ సెంటర్లు) కేంద్రాలను జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఇవి కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 40 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజలందరికీ అందుబాటులో ఉండేట్లు చూస్తున్నారు. దీంతో కిడ్నీ రోగులకు ఎంతో ఊరట కలుగుతుంది. అన్నింటి కన్నా ముఖ్యంగా.. పేదల సాయం కోసం ఎమర్జెన్సీ కాంటిజెన్సీ ఫండ్ కూడా 56 కోట్లు ఏర్పాటు చేశారు. ఈ నిధులు ఆయా ఆస్పత్రుల సూపరిండెంట్లు, డీఎంఈ/డీపీహెచ్‌ల ఆధ్వర్యంలో ఉండి అవసరమైన వారికి అందుబాటులో ఉంటాయి. గతంలో ఆస్పత్రుల్లో ఏ చిన్న పరికరం చెడిపోయినా, అవసరం ఉన్నా దాని కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. అత్యవసరాలకు ఎప్పుడూ అందుబాటులో నిధులు ఉండటం మూలంగా రోగులకు వైద్యసేవలు సరైన రీతిలో, సరైన సమయంలో అందుతాయి.

అప్పుడే పుట్టిన పిల్లల సంరక్షణ కోసం న్యూ బార్న్ కిట్స్ కు మూడు కోట్లు కేటాయించారు. దీంతో శిశు మరణాలు గణనీయంగా తగ్గిపోతాయి. అలాగే తెలంగాణ ప్రభుత్వం జిల్లాల్లోనే ఏడు పీహెచ్‌సీలను 24 గంటలు వైద్య సేవలు అందించే ఆస్పత్రులుగా అభివృద్ధి చేస్తున్నది. వీటి కోసం రెండు కోట్లు కేటాయించింది. దీంతో వైద్య పరిశోధనల సందర్శించి అక్కడి వైద్య విధానాలను అధ్యయనం చేశారు. మనకంటే మెరుగైన రీతిలో వైద్యసేవలు అందిస్తున్న కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలను సందర్శించి అక్కడి ప్రజారోగ్య విధానాలను అధ్యయనం చేశారు. ఈ అధ్యయనాల పునాదిగా రాబోయే కాలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

మెరుగైన వైద్య సేవలు, సౌకర్యాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న మిషన్ కాకతీయ, అందుబాటులోకి వస్తున్న కృష్ణ, గోదావరి నదీజలాలు ప్రజల దాహార్తి ని తీర్చడంతో పాటు కరువును పారదొలుతున్నాయి. తెలంగాణ అంతా సస్యశ్యామలమై సమ ృద్ధిగా పండే ఆహారపంటలతో బలవర్ధకమైన ఆహారంతో ఆరోగ్య తెలంగాణ విష్కృతమవుతుంది. సీఎం కేసీఆర్ చెబుతున్న బంగారు తెలంగాణ అంటే ఆరోగ్య తెలంగాణ అని ఆచరణలో రుజువు చేస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలతో, పథకాలతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు తెస్తు న్న సీఎం కృషికి వైద్య ఆరోగ్య సిబ్బంది అంతా అండగా నిస్తుంది. ప్రభుత్వ ఆశయాన్ని నిజం చేయడంలో తమ వంతు కర్తవ్యాన్ని వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తమ వంతు కర్తవ్యాలను నెరవేరుస్తుంది. ■

# ప్రభుత్వ పథకాల అమలులో
# గ్రామపంచాయతీలే కీలకం

దేశంలో గ్రామీణ జనాభా అధికంగా ఉన్నది. భారతదేశము ఆత్మ గ్రామాల్లోనే ఉందని గాంధీజీ గారు వెలిబుచ్చినట్లు గ్రామీణ జీవన ముఖచిత్రమే భారతదేశ జీవన చిత్రానికి దర్పణం.దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామీణ పల్లెలు పురోగతి సాధిస్తేనే దేశము అభివృద్ధిలో పురోగమిస్తుంది. గ్రామీణ జీవన విధానమునకు అనుగుణంగా స్థానిక అవసరాలను తీర్చుకునే విధముగా స్వపరిపాలన కొనసాగాలని ఆశించి స్థానిక సంస్థలను ప్రవేశపెట్టడం జరిగినది. స్థానిక సంస్థల ద్వారా స్వపరిపాలన కొనసాగించి స్థానిక ప్రభుత్వాలుగా విరాజిల్లాలని ఆశించి ప్రవేశపెట్టిన స్థానిక సంస్థలు సాధికారత సాధించలేకపోతున్నాయి.సువిశాలమైన దేశంలో విభిన్న మతాలు,విభిన్న కులాలు కలగలసి లౌకిక భారతము గా పిలువబడుతూ కుల,మత,ప్రాంత తారతమ్యము లేకుండా దేశము సామరస్యపూర్వకముగా ముందుకుసాగుతున్నది.విభిన్న ఆచారాలు,సాంప్రదాయాలు గల దేశంలో స్థానిక సంస్థల పరిపుష్టితోనే స్థానిక ప్రజల ఆశలు,ఆశయాలకు అనుగుణంగా పరిపాలన ముందుకు సాగుతుందని ఆశించి స్థానికసంస్థలను నెలకొల్పి, వాటి ద్వారా పరిపాలన కొనసాగుతున్నది.కానీ నేటికీ స్థానిక ప్రభుత్వాలుగా పిలువబడే స్థానికసంస్థలుఆశించిన మేర రాణించలేకపోతున్నాయి. దేశంలో కేరళ, పశ్చిమబెంగాల్ లాంటి కొన్ని రాష్ట్రాలు మినహాచాలా రాష్ట్రాలల్లో నిధులు,విధులు బదలాయించక ఒక అడుగు ముందుకి రెండడగులు వెనక్కి అన్నట్లుగా స్థానిక సంస్థల పరిస్థితి తయారయ్యింది.



గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీలే స్థానిక ప్రభుత్వాలుగావ్యవహరించి గ్రామ ప్రజలకు సురక్షిత మంచినీరు,పారిశుధ్యము,వీధిదీపముల నిర్వహణ మరియు ఇతర మౌళికవసతులను పెంపొందించడములో కొంత ముందడుగు వేసినా ఇంకా మెరుగుపరచాల్సింది ఎంతో ఉంది.గ్రామాలల్లో గ్రామ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాల్సిన పంచాయతీలు ఇంకా తన పని తీరును వృద్ధిచేసుకోవాల్సి ఉన్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు తదితరసమాచారము అంతా గ్రామస్థాయికి ఆశించినంత సమగ్రముగా చేరడము లేదు. గ్రామీణ ప్రజలు ప్రభుత్వము ప్రవేశపెట్టిన పథకములుగానీ,ఇతర సదుపాయములు కానీ అందిపుచ్చుకోవడానికి మధ్యవర్తులను ఆశ్రయిస్తున్నారు.ఆ సంబంధిత వ్యక్తి చెప్పిందే వేదముగా తయారయ్యి ప్రభుత్వము ఆశించినంతగా లబ్ధిదారులకు చేరడము లేదు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వము ఎస్.సి,ఎస్.టి మరియు మైనార్టీల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలల్లో మధ్య దళారులు తమ ఆదాయవనరుగా మార్చుకొని అక్రమాలకు తెరలేపారు. ఇలా ప్రభుత్వం నుండి నేరుగా గ్రామాలకు సమాచారము చేరడములో పారదర్శకత లోపించి అక్రమాలకు తావిస్తోంది. గ్రామాలల్లో అన్ని రకాల ప్రజా సంక్షేమ చర్యలకు, అభివృద్ధికి పెద్ద దిక్కుగా ఉన్నటువంటి గ్రామపంచాయతీలపాత్ర నామమాత్రము కావడంతో ఇలాంటి దుస్థితి దాపురిస్తోంది.దానికి తోడు గ్రామాలల్లో వివిధ ప్రభుత్వ శాఖల క్రింది స్థాయి సిబ్బంధి పనిచేయుచున్నా శాఖల సిబ్బంధి మధ్య సమన్వయ లోపం కనిపిస్తోంది.గ్రామాలల్లో వివిధ శాఖల సిబ్బందిని సమన్వయం చేయాల్సిన గ్రామ పంచాయతీలు నిధులు, విధులుబదలాయింపు జరగకపోవడంతో పట్టుసాధించ లేకపోతున్నాయి. గ్రామపంచాయతీలకు 29 అంశాలను బదలాయించాల్సి ఉండగా నేటికీ అలాగే ఉంది. ఇలా అధికారాల బదలాయింపు లేక ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా గ్రామస్థాయి సిబ్బంది పరిస్థితి తయారయ్యింది.



గ్రామస్థాయిలో లైన్ డిపార్ట్‌మెంట్ మధ్య సమన్వయ లేమితో వివిధ శాఖల నుండి వెలువడే పథకాల సమాచారము మరియు ఇతర పరిపాలనాపరమైన సదుపాయాలు, సేవలు తదితర వివరములు ప్రజలకు తెలియడము మాట అటుంచితే స్థానిక ప్రజా ప్రతినిధులకు చేరడము గగనము అవుతున్నది.

కీలకమైన శాఖలైన విద్య, ఆరోగ్యము, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ మరియు గ్రామీణ త్రాగునీటిసరఫరా మరియు పారిశుధ్యము మరియు ఇంజనీరింగ్ వారి సేవలు గ్రామాలకు అత్యంత ఆవశ్యకము.కొన్ని సందర్భాలల్లో వివిధ శాఖల బాధ్యుల సమాచారము గ్రామపంచాయతీలలో లభ్యం కావడం కష్టతరముగా ఉంటుంది.గ్రామాల్లో అన్ని అవసరాలకు పెద్ద దిక్కు అయిన పంచాయతీలు,పంచాయతీ పాలకవర్గమునకు సంబంధిత శాఖల సమాచారము చేరవేయడములో నిర్లక్ష్యము వహిస్తున్నాయి. గ్రామములో గ్రామసభలకు విధిగా అన్ని శాఖల క్రిందిస్థాయి,మండల స్థాయి సిబ్బంది హాజరు కావాల్సి ఉండగా అలసత్వము ప్రదర్శిస్తున్నారు.అధికారుల మధ్య,శాఖల మధ్య సమన్వయ లేమితో సతమతమవుతున్నాయి. గ్రామస్థాయి అధికారుల సమన్వయ లేమితో పథకాల లక్ష్యము నీరుగారిపోతోంది. దీనికి తోడుఆయా శాఖల సిబ్బంధికి పై స్థాయి నుండి స్పష్టమైన సమాచారము కొరవడుతోంది. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల యందు గల అంగన్ వాడీల పిల్లల వివరములు విధిగా గ్రామ పంచాయతీ కి సమర్పించాల్సి ఉండగా నేటికి చాలా చోట్ల అమలు కావడం లేదు.దీనితో పథకము అమలులో పారదర్శకత లోపిస్తోంది.రేషన్ డీలర్ల వారి వారి రేషన్ వివరములు,కార్డుల వివరములు గ్రామపంచాయతీకి సమర్పించాల్సి ఉండగా అసలు వారు గ్రామపంచాయతీ సమావేశములకు రావడము కూడా గగనము అవుతోంది. గ్రామస్థాయిలో ఆహారభద్రత అమలు కమిటీ నామమాత్రమే. గ్రామ రెవిన్యూ అధికారులు విధిగా గ్రామాల యందు సంచరించడము అంతంత మాత్రమే. గ్రామీణ ప్రజలు వారి సేవలకోసం మండల కేంద్రాల చుట్టు సంచరించడము పరిపాటిగా మారింది.ఇలా ఉంటే వి.ఆర్.ఎ లు కనీసం గ్రామపంచాయతీల యందు కూడా అందుబాటులో ఉండరు. గ్రామీణ పేద ప్రజలకు వర ప్రదాయనిగా భావించే ఉపాధి హామీ పథకము సిబ్బంది పనితీరు నానాటికీ తీసికట్టుగా తయారవుతోంది. క్షేత్ర సహాయకులు గ్రామ పంచాయతీ కేంద్రముగా పనిచేయాలని ఆదేశించినా గ్రామ పంచాయతీ ముఖం చూడని వారు అనేకులు కలరు.దానికి తోడు ఉపాధిహామీ పథకము అమలులోస్థానిక సంస్థల ప్రతినిధులు, అధికారులుచొరవతో, భాధ్యాతాయుతంగా వ్యవహరించి సమర్ధవంతముగా పథకమును అమలుపరచాల్సి ఉండగా,అమలులో వారి పాత్ర నామమాత్రముగా తయారయ్యింది.ఉపాదిహామీ కూలీలకు నేటికీ వారికిచ్చే వేతనము వివరములు, పనికి తగ్గ వేతనము లభిస్తుందా అని నిర్ధారించుకోవడము కష్టతరముగా మారింది.చాలా మంది కూలీలకు వేతనము పట్ల అవగాహనా లేదు.కూలీలు పనికల్పించమని దరఖాస్తు చేసి,పనికల్పించకపోతే నిరుద్యోగి భృతి పొందవచ్చునన్న విషయమే చాలా మందికి తెలియదు.పథకము నిర్వహణ అంతా అధికారులు,సిబ్బంధి వ్యవహరిస్తున్న తీరుమీదనే ఆధారపడి ఉంది. ఇంకా సామాజికతనిఖీ ఒక ప్రహసనముగా మారింది తప్ప ఫలితాలు అంతత మాత్రమే.వేల కోట్లు రూపాయలు వెచ్చించే, గ్రామీణ ప్రజలకు వరప్రదాయనిగా భావించే ఉపాధి హామీ పథకముపై గ్రామీణ కూలీలకు అవగాహన లేమితో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారింది.ప్రభుత్వము పల్లెల రూపురేఖలు మార్చి వేయాలని కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నా అమలులో సిబ్బంది,ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం కొరవడుతోంది.ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరించడమే పథకాల పాలిట శాపంగా మారుతోంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వము రూపొందించే ఏ కార్యక్రమము అయినా అధికంగా గ్రామాల్లో అమలుపైననే ఆధారపడి ఉంటుంది,కానీ క్రింది స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులకు,గ్రామపంచాయతీల యందు పూర్తిసమాచారము ఉండగలిగితే గ్రామస్థాయి సభలు,సమావేశముల యందు పథకములకు విస్తృత ప్రచారంగావించితే సత్ఫలితాలనిస్తాయి. గ్రామ స్థాయి ప్రజాప్రతినిధుల ద్వారా పథకములను గ్రామాల్లోని గడపగడపకు చేరవేసే అవకాశం ఉంటుంది.ఇంకా సమగ్రసమాచారము కోసం గ్రామపంచాయతీలను సమాచార కేంద్రాలుగా మార్చి పథకాల సక్రమ అమలుకు చర్యలు చేపట్టాలి.వివిధ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం నెలకొల్పి గ్రామపంచాయతీలను సమన్వయ కేంద్రాలుగా తయారుచేస్తేనే పథకాల అమలు సమగ్రంగా,పారదర్శకతతో అమలు అయ్యే అవకాశం ఉంటుంది.తద్వారా గ్రామపంచాయతీలు సాధికారత దిశగా పయనించి,గ్రామసీమలు అభివృద్ధి పథంలో పయనిస్తాయి.

**అపక.వెంకటేశ్వర్లు,**

**వివేక్‌నగర్, హన్మకొండ, జి॥ వరంగల్.**

# కాలేయవాపు వ్యాధి /హెపటైటిస్

## తీసుకోవల్సిన జాగ్రత్తలు



ఆరోగ్యమే మహాభాగ్యము. ఆరోగ్యము మనిషి ప్రాధమిక హక్కు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యముగా ఉండాలి, ఆరోగ్యముగా ఉండటానికి ప్రయత్నించాలి, మంచి ఆరోగ్యకర పరిసరాలను కల్పించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవటం తప్పనిసరి. "ఆరోగ్యమంటే" జబ్బులు లేకపోవటం మాత్రమే కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే ప్రకారం శారీరకంగా, మానసికంగా, సామాజికంగా ఒక మంచి పద్ధతిగా ఉండటమే అని నిర్వచించిది. మానవ శరీరంలో కీలకమైన భాద్యతలు నిర్వహించే అతి పెద్ద అవయమే కాలేయం. ఈ కాలేయం దాదాపుగా 1.5 కిలోల బరువుతో అత్యంత సంక్లిష్టమైన నిర్మాణంతో కూడి వుంటుంది. ఈ కాలేయానికి వచ్చేవాపు, వ్యాధినే హెపటైటిస్ అంటారు. దీనికి ఆల్కహాల్‌తో పాటు హెపటైటిస్-ఏ, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి, లేదా హెపటైటిస్-ఇ వంటి వైరస్‌లు ఈ వ్యాధికి కారణం కావచ్చు.

హెపటైటిస్ ఏ,బి,సి మరియు ఈ లతో పాటే మలేరియా వంటి అనేక కారణాలు మానవుని ఆరోగ్య వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. నేటి ప్రపంచంలో ఆల్కహాల్ కూడా ఒక ప్రధాన కారణం కావచ్చు. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 50 కోట్ల మంది హెపటైటిస్-బి లేదా హెపటైటిస్-సి వ్యాధుల బారిన పడుతున్నారు. పై సమస్యలకు చికిత్స చేయించుకోకపోవటం వల్ల క్రమంగా అది లివర్ సిర్రోసిస్ లేదా లివర్ కాన్సర్‌కు దోహదం చేస్తుంది. దానితో పాటుగా లివర్ పాడవటం వంటి సమస్యలకు దారి తీయవచ్చు. నేడు ప్రపంచంలో ప్రతి 12మందిలో ఒకరు ఈ హెపటైటిస్ సంబధింత వ్యాధితో బాధపడుతున్నారు.

**ఈ వ్యాధికి గల కారణాలు ఏమిటి?**

**ఈ వ్యాధి వ్యాపించటానికి ప్రధాన కారణాలు:**

1. హెపటైటిస్-ఏ, హెపటైటిస్-బి,సి మరియు ఇ లకు ప్రధాన కారణం వైరల్ లేదా బాక్టీరియా,
2. ఇతర పరాన్న జీవుల ఇన్ఫెక్షన్ వల్ల హెపటైటిస్ వ్యాధి రావటానికి అవకాశం కలదు.
3. ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవటం, కొన్ని రకాలైన మందులు వాడటం, రసాయనాలు విషపదార్థాలు వాడటం వల్ల కూడా ఈ వ్యాధి వ్యాప్తిచెందుతుంది.
4. ఈ కాలేయ వాపు వ్యాధికి ఫ్యాటీ లివర్ అనే సమస్య క్రమంగా దారితీయవచ్చు.
5. మనలో వ్యాధినిరోధక శక్తిని కలిగించే కణాలు సొంత కాలేయంపై దెబ్బతీసే ఆటో ఇమ్యూన్ వ్యాధుల వల్ల కూడా ఈ వ్యాధి సంభవించవచ్చు.
6. కొన్ని రకాల జన్యుపరమైన వ్యాధుల వల్ల,
7. కాలేయంలో రాగి, ఇనుము పేరుకు పోవటం వల్ల, మరియు
8. అసెటామినోఫెన్ వంటి మందులను అధికమోతాదులో తీసుకోవటం వల్ల
9. కొన్ని రకాలైన చెట్లు, బెరళ్లు, మందులు, విషపూరితమైన పుట్టగొడుగులు వంటి వాటిని మోతదుకు మించి తీసుకోవటం వల్ల ఈ వ్యాధి మానవుని శరీరంలోకి ప్రవేశిస్తుంది.

**ఈ వ్యాధి సోకిన వారికి కలిగే సాధారణ లక్షణాలు:-**

1. కళ్లు పచ్చగా మారటం, మూత్రం పసుపు పచ్చగా మారటం, బలహీనత, ఆకలి మందగించటం, వాంతులు, వికారం, జ్వరం, పొట్టపై బాగంలో నొప్పి, శరీరంపై దురదలు రావటం, వంటివి జరగవచ్చు. పైన పేర్కొన్న వాటిలో తీవ్రత ఎక్కువగా వుంటే కొందరిలో అయోమయం, నిద్ర మత్తు గా వుండటం, కోమాలోకి వెళ్లటం కూడా జరగవచ్చు. ఈ హెపటైటిస్ వ్యాధి రెండు రకాలు లక్షణాలు కలిగివుంటాయి. అవి దీర్ఘకాలిక మరియు వైరల్ వల్ల కలిగే వ్యాధులు.

**దీర్ఘకాలిక హెపటైటిస్:-**

సాధరణంగా వచ్చే హెపటైటిస్ లక్షణాలు ఇందులో కనిపించకపోవచ్చు. అయితే సమస్య అకస్మాత్తుగా మొదలైనట్లు అనిపించవచ్చు. రక్తహీనత, కామెర్లు, పొట్ట పెరగటం, కాళ్ళు వాపులు, అయోమయం, రక్తపు వాంతులు, మలం నల్లగా రావటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**పరీక్షలు:-**

కళ్ళు పసుపు పచ్చగా మారటం, జ్వరం, కాలేయం పెరగటం, వణుకు, అయోమయం, పొట్ట పెరిగి నట్లుగా వుండటం, కాళ్ళు వాపులు అనేవి బాహ్యంగా రోగుల్లో గమనించాల్సిన అంశాలు.

కాని హెపటైటిస్-బి,సి ఇన్ఫెక్షన్‌లో వ్యాధి వచ్చాక కూడా ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు. ఈ రెండు రకాల వ్యాధులలోనూ

అవి 15 నుంచి 20 ఏళ్ల తర్వాత తిరగబెట్టే అవకాశం వుంది.

లివర్ పనితీరుకు సంబంధించి పరీక్షలు చేయించడం వల్ల కాలేయం నుంచి స్రవించే ఎంజైమ్‌లు పాళ్ళు పెరిగి కనిపిస్తాయి. రోగులలో బాహ్య లక్షణాలు ఏవీ కనిపించకపోయినా, LFT పరీక్ష ద్వారా ఎంజైమ్‌లు పెరగటం తెలుస్తుంది. అప్పుడు వ్యాధి గ్రస్తులకు హెపటైటిస్-బి,సి పరీక్షలు చేయించాలి.

హెపటైటిస్‌కు మలేరియాను ఒక కారణంగా గుర్తించి దానికి అవసరమైన పరీక్షలు చేయించి ఒకవేళ అదే కారణమైతే తగిన మందులు వాడాలి. ఒకవేళ హెపటైటిస్ అది కారణం కాకపోతే ఇతర కారణాలును అన్వేషించాలి.

**చికిత్స:-**

దీనికి ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏమీలేదు. ఆల్కహాల్ మానియేయటం, ఏవైనా మందులు వాడుతుంటే అవి మానటమే ఒక చికిత్స. కళ్ళు పచ్చబారి కనిపించే కామెర్లు రెండు నుంచి మూడు వారాలు పాటు తీవ్రంగా వుండటం, ఆ తర్వాత మరో రెండు నుంచి మూడు వారాల్లో తగ్గుముఖం పట్టడం జరుగుతుంది. హెపటైటిస్-ఏ, ఈ, వాధ్యుల్లో ఎలాంటి మందులు వాడాల్సిన అవసరం ఉండదు. అయితే తేలిగ్గా జీర్ణమయ్యే, పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవటం, ద్రవ పదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవటం అవసరం.

**వైరస్ వల్ల కలిగే హెపటైటిస్‌లు:-**

**హెపటైటిస్-ఏ:-**

కలుషతమైన ఆహారం, నీళ్లు తీసుకోవటం వల్ల ఈ రకమైన వ్యాధి వస్తుంది. కామెర్లు, వాంతులు, జ్వరం, ఆకలి లేకపోవటం నాలుకకు రుచి తెలియకపోవటం వంటి లక్షణాలు ఉంటాయి. కొందరిలో దురదలు కూడా రావచ్చు. కామెర్లు కనిపించడానికి ముందుగా జ్వరం, కళ్ళు నొప్పులు, తలనొప్పి, ఫ్లూ జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. రెండు, మూడు వారాల్లో కామెర్లు బాగా పెరుగుతాయి. ఆ తర్వాత రెండు, మూడు వారాలు అలా కొనసాగి క్రమంగా తగ్గుముఖం పట్టి మరో రెండు మూడు వారాల్లో పూర్తిగా తగ్గుతాయి.




**హెపటైటిస్-ఈ:-**

ఇది కూడా హెపటైటిస్-ఏ-తరహాలోనే వ్యాప్తి చెందుతుంది. లక్షణాలు కూడా అలాగే ఉంటాయి. ఈ వైరల్ ఇన్ఫెక్షన్‌లో వ్యవధి దాదాపు మూడు నెలలు పట్టవచ్చు. దురదలు మరింత తీవ్రంగా ఉడవచ్చు.

**హెపటైటిస్-బి:-**

రోగికి వాడిన సూది మళ్లీ ఆరోగ్యకరమైన వ్యక్తికి వాడటం వల్ల రేజర్లు, టూత్‌బ్రష్‌లు షేర్ చేసుకోవటం వల్ల, రోగికి ఉపయోగించిన సూదులతో ఇంకొకరికి చెవులు కుట్టడం, పచ్చబొట్టు (టాటూ) వేయడం. కలుషితమైన రక్తాన్ని ఎక్కించడం వంటి మార్గాల వల్ల రోగి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తికి వస్తుంది. ఈ వ్యాధి ఉన్న వ్యక్తితో లైంగికంగా కలవటం ద్వారా కూడా వస్తుంది. ఇది వచ్చిన వారిలో కామెర్లుతో మిగతా "హెపటైటిస్"కు సంబంధించిన లక్షణాలన్నీ అంటే జ్వరం, వాంతులు, ఆకలి లేకపోవటం, నాలుకకు రుచి తెలియకపోవటం, అన్నహితవు పోవటం వంటివి కనిపించవచ్చు. చాలా మట్టుకు కేసుల్లో దీనికి యాంటివైరల్ మందులు వాడాల్సిన అవసరం లేదు. దాదాపుగా 90 శాతం రోగుల్లో ఇది ఆరు నెలల్లో దానంతట అదే తగ్గిపోతుంది. దీర్ఘకాలిక లివర్ సమస్యలు ఏవైనా ఉన్నాయేమో పరీక్షించాలి. ప్రతి ఆరు నెలల కొకసారి లివర్ పని తీరుపై పరీక్షలు చేయించకోవాలి. ఒక వేళ దీర్ఘకాలిక హెపటైటిస్ సిర్రోసిస్ ప్రారంభ దశలో ఉన్న వాళ్లలో యాంటివైరల్ మందులు వాడతారు.

హెపటైటిస్-బి వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవటం కంటే దాన్ని నివారించుకోవడమే ముఖ్యం హెపటైటిస్-బి వ్యాక్సిన్ తీసుకోవటం నివారణకు తోడ్పడుతుంది. హెపటైటిస్-బి వచ్చిన వారితో పాటుగా వారి కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు జరిపి వాళ్లకు ఆ వ్యాధి లేని సంధర్భాలలో వ్యాక్సిన్ తీసుకోవటం సత్ఫలితాలు నిస్తుంది.

**హెపటైటిస్-సి:-**

ఇటీవల ఈ వైరల్ దీర్ఘకాలిక కాలేయ సమస్యలకు దారి తీసేందుకు కారణమవుతుంది. దురదృష్టవశాత్తు హెపటైటిస్-సి వైరస్‌కు ఇంకా వ్యాక్సిన్ రూపొందలేదు. హెపటైటిస్-బి లా కాకుండా ఇది చాలా నెమ్మదిగా లివర్ క్యాన్సర్‌గా మారుతుంది. ఇది కూడా హెపటైటిస్-బీ లాగా వ్యాప్తిచెందుతుంది. కాబట్టి ఇంజెక్షన్‌లు వాడటంలో సురక్షిత మార్గాలను అనుసరిరించటంతో బాటు, లైంగిక సమయంలో సురక్షత చర్యలు తప్పని సరిగ్గా తీసుకుంటే మంచిది.

పైన పేర్కొన్న ఆరోగ్య జాగ్రత్తలు తీసుకున్నట్లయితే మానవునికి వ్యాధులు అనేవి దరిచేరకుండా వుంటాయి. వ్యాధి వచ్చినప్పుడు తీసుకునే నివారణ చర్యలు కంటే వ్యాధి రాకుండా తీసుకునే జాగ్రత్తలే ప్రధానం. కావున మనమందరం ఆరోగ్యంగా ఉంటే సమాజం మరియు దేశంకూడా ఆరోగ్యవంతంగా వుంటుందని ఆశిద్దాం.

**- డా॥ కె.నాగేశ్వర రావు,**
**రిసెర్చ్ అసోసియేట్, సి.డి.యస్.-సిపార్డ్**



### గ్రామీణులకు ఉపాధినిచ్చే రిజర్వాయర్లు

# మత్స్యసంపద అభివృద్ధికి సూచనలు

రిజర్వార్లు ఎక్కువనీటిని నిలువ చేసే నీటి వనరులు. నదుల పైగాని, ఉపనదులపై గాని, వాగులపైగాని నీటి ప్రవాహానికి అడ్డంగా సాగునీరు, త్రాగునీరు, విద్యుదుత్పత్తి మరియు ఇతర అవసరాల గురించి నిర్మించబడినవి. కాని నేడు ఇవి కూడా మంచినీటి చేపల ఉత్పత్తికి అతి ముఖ్యమైన వనరులుగా మారినాయి. అంతేగాక, అనేకమంది సమీప గ్రామీణులకు చక్కటి ఉపాధిని కూడా కల్గిస్తున్నాయి.

ప్రస్తుతం గ్రామీణులు మత్స్య పరిశ్రమలో రెండు రకాలుగా ఉపాధిని పొందుతున్నారు. మొదటిది నదులు, రిజర్వాయర్లు, బ్యాక్ వాటర్స్‌లో చేపల పట్టుబడి ద్వారా కాగా, రెండోది చెరువులు, కుంటలు

**పటిక - 1**

**తెలంగాణాలో గల కొన్ని ముఖ్యమైన రిజర్వాయర్లు**

| క్రమసంఖ్య | రిజర్వాయరు పేరు | జిల్లా |
|---|---|---|
| 1. | జూరాల | మహబూబ్‌నగర్ |
| 2. | కోయిలసాగర్ | మహబూబ్‌నగర్ |
| 3. | నిజాంసాగర్ | నిజామాబాద్ |
| 4. | శ్రీరాంసాగర్ | నిజామాబాద్ |
| 5. | నాగార్జున సాగర్ | నల్గొండ |
| 6. | మూసీ | నల్గొండ |
| 7. | దిగువ మానేరు (ఎల్ఎండి) | కరీంనగర్ |
| 8. | మధ్య మానేరు (యుఎండి) | కరీంగనగర్ |
| 9. | సింగూరు | మెదక్ |
| 10. | జూట్‌పల్లి | రంగారెడ్డి |
| 11. | పాలేరు | ఖమ్మం |
| 12. | వైరా | ఖమ్మం |
| 13. | లక్నవకం | వరంగల్ |
| 14. | కడం | ఆదిలాబాద్ |
| 15. | సాతనాల | ఆదిలాబాద్ |

మరియు పాండ్స్‌ల వలన ఆక్వాకల్చర్ పెంపకం ద్వారా పెరుగుతున్న జనాభాకు సరిపడే చేపల ఆహారాన్ని అందించాలనుకుంటే ఒక్క ఆక్వా కల్చర్ ద్వారానే ఉత్పత్తి చేస్తే సరిపోదు. కావున రిజర్వాయర్లలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించి పూర్తి సామర్థ్యంలో చేపల ఉత్పత్తిని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

తెలంగాణా రాష్ట్రంలో రిజర్వాయర్లు కలవు. గత కొన్ని సంవత్సరాలుగా అనేక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను కూడా నిర్మించడం జరిగింది. ఇవన్నియు చేపల ఉత్పత్తికి ఎంతో అనుకూల మైనది. నీటి విస్తీర్ణం అనుసరించి రిజర్వాయర్లను చిన్నతరహా, మధ్యతరాహా మరియు భారీ తరహా అని మూడు రకాలుగా వర్గీకరిస్తారు. వీటిలో ప్రస్తుత చేపల ఉత్పత్తి స్థాయి మరియు ఉత్పత్తి సామర్థ్యం గురించి పట్టిక-2లో గమనించవచ్చు.

**ప్రస్తుత చేపల ఉత్పత్తి & సామర్థ్యం**

రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తిని జాతీయ స్థాయిలో చూసినట్లయితే చిన్న తరహా రిజర్వాయర్లలో హెక్టారుకు సంవత్సరానికి 50 కిలోలు, మధ్యతరహా రిజర్వాయర్లలో 12 కిలోలు మరియు భారీ తరహా రిజర్వాయర్లలో 11 కిలోలుగా ఉంది. తెలంగాణలో గల రిజర్వాయర్లలో మాత్రం ఇది వరుసగా 188 కిలోలు, 22 కిలోలు మరియు 17 కిలోలుగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

రిజర్వాయర్లు 'నిద్రాణవస్థలో ఉన్న జలవనరులుగా చెప్పుకోవచ్చు. వీటిలో చేపల ఉత్పత్తి సామర్థ్యం ఎంతో ఉంది. వీటిని వినియోగించుకోవలసిన అవసరం ఎంతో ఉంది. కావున ఇందుకు అవసరమైన ప్రణాళికను ఏర్పరచుకొని అమలు చేస్తే, వీటి ద్వారా కూడా గణనీయమైన చేపల ఉత్పత్తిని సాధించవచ్చు. అలాగే ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చు.

**తక్కువ చేపల ఉత్పత్తికి కారణాలు**

* రిజర్వాయర్లు అధిక నీటి విస్తీర్ణంలో ఉండటం వలన యాజమాన్యం కష్టతరమగుట.

### పట్టిక - 2

**తెలంగాణాలో వివిధ రకాల రిజర్వాయర్లలో ప్రస్తుత చేపల ఉత్పత్తి మరియు ఉత్పత్తి సామర్థ్యం వివరాలు**

| క్రమ సంఖ్య | రకం | నీటి విస్తీర్ణం (హెక్టార్లు) | ప్రస్తుత ఉత్పత్తి సాలీన (హెక్టార్లు) | ఉత్పత్తి సామర్థ్యం సాలీన (హెక్టార్లు) |
|---|---|---|---|---|
| 1. | చిన్న తరహా రిజర్వాయర్లు | 40-1000 | 188 కిలోలు | 500 కిలోలు |
| 2 | మధ్యతరహా రిజర్వాయర్లు | 1001-5000 | 22 కిలోలు | 263 కిలోలు |
| 3 | భారీ తరహా రిజర్వాయర్లు | 7500 | 17 కిలోలు | 82 కిలోలు |

* గుణాత్మక మరియు పరిమాణాత్మక చేప విత్తనాన్ని సకాలంలో రిజర్వాయర్లలో వదలకపోవడం.
* రిజర్వాయర్లలో అన్ని సైజుల చేపలను విచక్షణారహితంగా పట్టుకోవడం.
* బ్రీడింగ్‌కు అనుకూలంగా ఉండే రిజర్వాయర్లలో చేపల వేటను (జులై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలు) నిషేదించకపోవడం.
* చేపల పెంపకం మరియు పట్టుబడిలో శాస్త్రీయ పద్ధతులను అవలంభిచకపోవడం.

**మత్స్య సంపద అభివృద్ధికి సూచనలు**

* మధ్య మరియు భారీ తరహా రిజర్వాయర్లలో అనుమతించబడిన వలలతో మాత్రమే చేపల వేట చేయాలి.
* అవసరమైనప్పుడు అనగా చేపల లభ్యత బాగా తగినప్పుడు పెద్దసైజు దేశీయ కార్పు చేపపిల్లలను కనీసం హెక్టారుకు వెయ్యి చొప్పున వేసుకోవాలి.
* చేపల వేటను ప్రతి సంవత్సరం కనీసం రెండు మాసాలు అనగా జులై, ఆగష్టు నెలల్లో విధిగా నిషేధించాలి.
* బాధ్యతాయుత చేపలవేట వలన వీటిలో చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవచ్చు. ఫలితంగా ఈ మధ్య మరియు తరహా రిజర్వాయర్లపై ఆధారపడే మత్స్యకారులకు సుస్థిర చేపల లభ్యత సాధ్యపడుతుంది.
* చిన్నతరహా రిజర్వాయర్లలో ఫింగర్‌లింగ్స్ (80-100 మి.మీ) సైజు కార్పు చేప పిల్లల్ని వదలి, పెంపకం చేయడం ద్వారా ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోడానికి మిగతావాటి కంటే కొంత సులువుగా ఉంటాయి.
* వీటిలో హెక్టారు నీటి విస్తీర్ణానికి కనీసం 2 వేల చేప పిల్లలను వదులుకోవాలి.
* పెంపక సమయంలో దొంగతనం జరుగకుండా తగిన భద్రత చేసుకోవాలి.
* ఇటీవల బాగా ప్రాచుర్యంలోకి వస్తున్న కేజ్ కల్చర్ మరియు ''పెన్ కల్చర్'' వద్ధతులను కూడా రిజర్వార్లలో అవలంభించుకోవాలి. ఇందుకోసం కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు శిక్షణను మత్స్యశాఖ ద్వారా లేదా నిపుణుల ద్వారా పొందాలి.
* రిజర్వాయర్‌కు సంబంధించిన సభ్యుల మధ్య మంచి సఖ్యత మరియు అవగాహన ఉండాలి. సంబంధిత సంస్థల ద్వారా తగిన ఆర్థిక సహాయాన్ని పొంది, రిజర్వాయర్లలో మత్స్య సంపద అభివృద్ధికి విధిగా కృషి చేసుకోవాలి.



# గ్రామీణ ప్రాంతాలకు నైపుణ్యాభివృద్ధి



నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని గవర్నర్ నరసింహన్ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతకు ఉపాధి కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనా పథకాన్ని రూపకల్పన చేసింది. ఈ పథకంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి. ఈ సందర్భంగా సెప్టెంబరు 2వ తేదీన హైదరాబాద్ దోమల్‌గూడలో తెలంగాణ జాగృతి ఏర్పాటు చేసిన బహిరంగ సభకు గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు జరుగుతూ సమాజాన్ని జాగృతం చేస్తున్నాయని ప్రశంసించారు. ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను నిర్వహిస్తే అవి తెలంగాణలోని యువతకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

నేటి యువతకు మార్గ నిర్దేశం చేయడంలో జాగృతి ఎంతో ముందున్నదన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ చేసిన వారు కూడా ప్యూన్ ఉద్యోగానికి ఎగబడుతున్నారంటే లోపం ఎక్కడుందో కనిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు మనం నేర్చుకుంటున్న విద్య సరైన విద్య కాదేమోననే అనుమానం వస్తుందని, యువకులకు ఉపాధి అవకాశాలు చూపించే విద్య అవసరమన్నారు. అందుకే విద్యావిధానంలో సమూల సంస్కరణలు తేవాల్సిన అవసరాన్ని ఆయన తెలియపరిచారు. నేడు సరస్వతి దేవి లక్ష్మిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ఉపాధి చూపించక పోవడం వల్లనే నిరుద్యోగులు పెరిగిపోతున్నారని గవర్నర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి లాంటి సంస్థలు యువజనులకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు రావడంతో నిరుద్యోగులకు అది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గవర్నర్ పేర్కొన్నారు.

కేంద్ర నైపుణ్యాభివృద్ధిశాఖా మంత్రి రాజీవ్‌ప్రతాప్ రూఢీ మాట్లాడుతూ పెద్ద పెద్ద చదువులు చదువుకున్న వారంతా ఎందుకు పెద్దవాళ్ళు కాలేకపోతున్నారని ప్రశ్నించారు. మనం ఏం చదువుకున్నామో చెప్పుకునేకంటే ఏం చేస్తున్నామో చెప్పుకోవడమే మంచిదనే అభిప్రాయానికి యువత వచ్చిందంటే యువతలో ఎంతపెద్ద మార్పు రాబోతుందో తెలుసుకోవచ్చని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా కులవృత్తుల విషయంలో నైపుణ్యం సంపాదించడం చేయాలన్నారు. ప్రొఫెసర్లుగా అన్ని రంగాల్లో ఎదగాలని అంటూ వడ్రంగిలో ప్రొఫెసర్, వెల్డింగ్‌లో ప్రొఫెసర్, ప్లంబర్‌లో ప్రొఫెసర్‌లు ఎందుకు ఉండరాదని ప్రశ్నించారు. మానవాళికి ఉపయోగపడే పనులలో నైపుణ్యం సంపాదిస్తే అది వ్యక్తిగతంగా యువకులకు ఉపయోగపడడమే కాకుండా, సమాజానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు. జాగృతి సంస్థ ఈ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను చేపట్టడంతో ఇది విజయవంతమవుతుందనే నమ్మకం ఏర్పడిందన్నారు. ఈ విషయంలో ఎంత డబ్బు వెచ్చించడానికైనా కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో యువత పాత్ర కీలకమైందని అన్నారు. మానవ వనరుల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. తమ సంస్థ ఇచ్చే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలలో శిక్షణ తీసుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ వస్తుందని తెలిపారు. ఇలా శిక్షణ తీసుకున్న యువజనులకు తమ జాగృతి సంస్థ ప్రైవేటు సంస్థలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం అందులో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ యువతకు, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చినట్లయితే వారు స్వయం ఉపాధితో జీవితంలో స్థిరపడతారన్నారు. నిరుద్యోగ సమస్య తొలగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కొండావిశ్వేశ్వరరెడ్డి, జితేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ, నాగేష్, బీబీ పాటిల్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, బీజేఎల్‌పీ నేత కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం అశోక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్‌ను కేంద్ర మంత్రి రాజీవ్ ప్రతాప్ రూఢీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీంట్లో షార్ట్‌టర్మ్, లాంగ్‌టర్మ్ శిక్షణలు ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనా పథకం ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో ఈ శిక్షణ కోసం 32 వేలకోట్లు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంపీ కవిత మాట్లాడుతూ తెలంగాణలోని 17 పార్లమెంటు నియోజకవర్గాలలోను ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

**- యోజన**



ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన ఎక్కువమంది గర్భిణీ స్త్రీలలో సరైన అవగాహన, వైద్య పరీక్షలు లేక సకాలంలో సరైన సంరక్షణ పొందలేకపోతున్నారు. ఫలితంగా గర్భిణీసమయంలో స్త్రీలు వివిధ దశల్లో పలు రకాలైన సమస్యలబారిన పడుతున్నారు. రక్తపోటు, చక్కెరవ్యాధి, పోషకాహారలోపం, ఇతర హార్మోనుల సమస్య మొదలగు సమస్యలు ఎదుర్కొవలసి ఉంటుంది. అందుకే భారత ప్రభుత్వం గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్య సౌకర్యాలు పెంచేందుకు గాను 'ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్' అనే గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్య పథకాన్ని జూన్ 9, 2016న ప్రధాని శ్రీ నరేంద్రమోడీ చేతుల మీదుగా ప్రారంభించారు.

సురక్షిత్ మాతృత్వం అంటే ఒక స్త్రీ ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రసవ సమయంలోనూ, ప్రసవానంతరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా కడుపులోని బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలనేదే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ పథకం విధానాల ప్రకారం దేశం అంతటా ఉన్న గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందుతాయి. గర్భిణీ స్త్రీలు ప్రతి నెలా వివిధ పరీక్షలు ప్రతి నెలా 9వ తేదీన దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రానికి గాని, ప్రభుత్వ ఆసుపత్రికి గానీ వెళ్లి ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చు. ఈ పరీక్షలు అన్ని వైద్య కేంద్రాలు, ప్రైవేటు ఆసుపత్రులు మరియు క్లినిక్‌ల వద్ద కూడా జరుగుతాయి. మహిళల యొక్క సమస్యలు గుర్తించి వాటి ఆధారంగా వారికి వివిధ రకాలైన రంగుల స్టిక్కర్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకం క్రింద అయ్యే ఖర్చునంతా భారత ప్రభుత్వం భరిస్తుంది.

# మాతాశిశు సంరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు

**ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పి.ఎం.ఎస్.ఎమ్.ఏ):**

- ప్రతి గర్భిణీ స్త్రీకి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడం.
- ప్రసూతి మరణాల రేటు తగ్గించడం.
- గర్భిణీ స్త్రీలు వారికి కలిగే ఆరోగ్య సమస్యలు గూర్చి తెలియజేయడం.
- ప్రతి గర్భిణీ స్త్రీ సురక్షితమైన డెలివరీ జరిగేందుకు అవకాశం కల్పించడం.
- గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లను తెలియజెప్పటం.
- గర్భం సమయంలో తీసుకోవలసిన టీకాలు గూర్చి తెలియజెప్పడం.
- ఈ పథకం ప్రతి గర్భిణీ స్త్రీకి ఉపయోగపడేట్టు చర్యలు తీసుకోవడం.

**ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ ద్వారా లబ్దిపొందాలంటే కావలిసిన అర్హతలు:**

- ప్రధాన్‌మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం కేవలం గర్భిణీ స్త్రీల కోసం
- గర్భందాల్చిన 3 నుండి 6 నెలలలోపు గర్భిణీ స్త్రీలకు ఉచిత చెకప్ చేయించుకోవాలి.
- ఈ పథకం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల గర్భిణీ స్త్రీలకు వర్తిస్తుంది.





- ఈ పథకం ద్వారా చేసే ఉచిత చెకప్ పేదరికపు మహిళకు మాత్రమే వర్తిస్తుంది.

**ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ వల్ల ప్రయోజనాలు:**

- ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ ద్వారా గర్భిణీ స్త్రీలు గర్భం సమయంలో వారి యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటారు.
- చెకప్ చేయించుకోవడం వల్ల ఏమైన ఆరోగ్య సమస్యలు ఉంటే అవి తీవ్రతరం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారు.
- ఈ పథకం ద్వారా భారతదేశంలో మాతృత్వ మరణాల రేటు తగ్గుతుంది.
- పుట్టిన బిడ్డ ఆరోగ్యవంతంగా పోషకాహార లోపం లేకుండా జన్మించేందుకు వీలు కలుగుతుంది.
- వైద్యులు చెకప్ అనంతరం ఇచ్చే వివిధ రంగులు స్టిక్కర్లు ద్వారా సమస్యను గుర్తించేందుకు సులభతరం అవుతుంది.

అత్యంత పేద కుటుంబాలకు చెందిన కోట్లాది మంది గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన సమయంలో ఏ విధమైన ఆరోగ్య పరీక్షలు లేక అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. మహిళల ఆరోగ్య మెరుగుపడుతుంది.

**తల్లిబిడ్డల సంక్షేమం కోసం ఆరోగ్య లక్ష్మి – తెలంగాణ**

గర్భిణీ మరియు బాలింత సమయంలో తగిన పోషకాహారం తీసుకోకపోవడం వలన తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, పిల్లలు లోప పోషణకు గురి అవ్వడం జరుగుతుంది. అలాగే గర్భిణీలు తక్కువ బరువు ఉండడం, రక్తహీనతకు గురవ్వడం వలన ప్రసవ సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ కూడా మాతృ మరియు శిశుమరణాలకు కారణమౌతుంది. తెలంగాణ రాష్ట్రంలో కూడా శిశు మరియు బాలింతల మరణాల రేటు ఎక్కువగానే ఉంది. గర్భిణీ మరియు బాలింతలు పూర్తి స్థాయి ఆరోగ్యంతో ఉన్నప్పుడు తాను జన్మనిచ్చిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తద్వారా మాతా మరియు శిశు మరణాల రేటు, తక్కువ బరువుతో జన్మించే పిల్లల సంఖ్యను తగ్గించగలమనే ముఖ్య ఉద్దేశ్యముతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ఆరోగ్య లక్ష్మి' అనే కార్యక్రమం ద్వారా గర్భిణీ మరియు బాలింతలకు, ఐదేళ్ళలోపు చిన్నారులకు ప్రతిరోజూ ఒక పూట సంపూర్ణ పోషకాహార భోజనాన్ని మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖలో ఐ.సి.డి.ఎస్ పథకం ద్వారా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో అందిస్తుంది.

ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అన్నం, పప్పు, కూరగాయలు మరియు పాలతో కూడిన సంపూర్ణ పోషకాహార భోజనం ప్రతిరోజూ ఒక పూట అందించబడుతుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గర్భిణీ, బాలింతకు రోజుకి రూ.15/- ఖర్చు చేయడం జరుగుతుంది. గర్భిణీ, శిశువుల బరువు వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య తనిఖీలు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో నిరంతర పర్యవేక్షణ జరుగుతుంది. గర్భిణీ, బాలింతలు, శిశువుల ఆరోగ్యం, ఆహారపు అలవాట్లలో మార్పులు గురించి సలహాలు



ప్రతి కేంద్రంలో అందజేస్తారు. అదే విధంగా 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు గుడ్లు, పౌష్టికాహార పాకెట్లు అందజేస్తారు. ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం సక్రమంగా అమలు జరుగుట కోసం అంగన్‌వాడీ లెవల్ మానటరింగ్ సపోర్ట్ కమిటీ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పనిజేస్తుంది. ఈ కమిటీ ఛైర్మన్‌గా సర్పంచ్, కన్వీనర్‌గా అంగన్‌వాడీ కార్యకర్త ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా మొదటివారంలో సమావేశమై పథకం అమలు గూర్చి సమీక్షిస్తుంది.

ఏ పథకానైనా ప్రజలు స్వంతం చేసుకుంటేనే నిజమైన లబ్ది చేకూరుతుంది. కాబట్టి మాతాశిశు సంరక్షణకై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన్‌మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యలక్ష్మి పథకం సద్వినియోగపరుచుకుంటే దేశంలోను, రాష్ట్రంలోను మాతాశిశు సంరక్షణను సులువుగానే సాధించుకోవచ్చు.

**– ఎం.ప్రదీప్‌కుమార్,**
**రీసెర్చ్ అసోసియేట్, టిసిపార్డ్**

# అన్నివర్గాలకూ చేరువగా 'మన టీవీ'



'మన టీవీ' సేవలను మరింత మెరుగుపరుచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్రోతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు మనటీవీ కార్యకలాపాలు చేరవేసేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. రోజుకు 4 గంటలు చొప్పున పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం కార్యక్రమాలు రూపకల్పన చేసినట్లు వివరించారు. పాఠశాల విద్యాబోధనలో సాంకేతికత జోడించి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6వేల పాఠశాలల్లో అక్టోబరు 14 నుంచి డిజిటల్ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

గ్రూప్ 2 అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేందుకు మన టీవీ ద్వారా అక్టోబర్ 1 నుంచి కార్యక్రమాలు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. పరీక్షార్థులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూ ట్యూబ్ ద్వారా కూడా మన టీవీ ప్రసారాలు చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు యూట్యూబ్ ద్వారా కూడా పాఠాలు నేర్చుకోవచ్చని సూచించారు. ఇస్రోతో వ్యవసాయ రంగానికి కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. శాటిలైట్ పరిజ్ఞానాన్ని భూగర్భజలాల గుర్తింపులో కూడా ఉపయోగించుకోవచ్చని మంత్రి కేటీఆర్ తెలిపారు. టీఎస్పీఎస్సీ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పైరవీలకు తావులేకుండా ఉద్యోగాలు మెరిట్ ప్రాతిపదికన ఇస్తున్నామన్నారు.

ఇస్రోది ఘనమైన చరిత్ర అని, అన్ని రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నామని చెప్పారు. ఇస్రో సహకారంతో 'మన టీవీ' సేవలు మరింత మెరుగుపడతాయన్నారు. భారత ప్రతిష్టను ఇస్రో అన్ని దేశాల ముందు చాటుతోందన్నారు. కార్యక్రమంలో టీఎస్ పీఎస్సీ ఛైర్మన్ గంటా చక్రపాణి మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఈ శిక్షణ మరింత ఉపయోగపడుతుందన్నారు. చిన్న రాష్ట్రమైనా పెద్ద ఎత్తున ఉద్యోగాలను కల్పిస్తుందన్నారు. ఉద్యోగాల కల్పనలో తెలంగాణ రాష్ట్రం ముందుందన్నారు. ఇప్పటి వరకు 5వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.

టిఎస్పీఎస్సీలో ప్రభుత్వం ఇచ్చిన 5 కోట్ల నిధులతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించామని, ఇది ఇతర రాష్ట్రాలలోని ఏ పీఎస్సీకి లేదని అన్నారు. ఎలాంటి పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా ఉద్యోగాల ఎంపిక జరుగుతుందన్నారు. ఇస్రో–ఐటిశాఖ ఒప్పందం ప్రభుత్వ కీర్తి కిరీటంలో మైలురాయి వంటిదన్నారు. ఇస్రో అధికారులు, ప్రభుత్వం వైపున ఐటీశాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో మనటీవీ సీఈఓ శైలేష్‌రెడ్డి, ఇస్రో అధికారులు వీరేందర్ సింగ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ★

# ఖమ్మం జిల్లా జానపద కళారూపాలు





**నా**టక రంగానికి మాతృకయై యుగయుగాలుగా, తరతరాల వైభవాన్ని సంతరించుకున్న జానపద కళారూపాలను గురించి ఈ తరంవారికి తెలియదనటం అతిశయోక్తి కాదు. జానపద కళారూపాలు అనేవి తరతరాల వైభవం, తరగని వైభవం. అయితే నూరు సంవత్సరాలకు ముందు నాటకరంగంలేనినాడు మన ప్రజలకున్న కళారూపాలేమిటి? అని మనం ప్రశ్నించుకుంటే మనకు కనిపించేవి ఆనాటి జానపదకళారూపాలే.

జానపద కళారూపాలు భారతీయ నాగరికతను, సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన వైభవాలకు ఆయువుపట్టని గ్రహించాలి. కళ మానవజీవన ఉన్నతికి మొదటిసోపానమని మనం గుర్తించాలి. జానవద కళారూపాలు వాటిని ప్రదర్శించటానికి కొన్ని సందర్భాలుంటాయి. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా వీటిని ప్రదర్శిస్తారు. కొన్ని పండుగలలో, జాతరలలో ఇలా ఏదో ఒక సందర్భంలో వీటిని ప్రదర్శిస్తారు. జానపద కళలను మనం కొన్ని రకాలుగా వర్గీకరించుకోవచ్చు. మనస్సును స్పందింపచేసే గొప్ప అవకాశం కేవలం కళలకు మాత్రమే ఉందని మనం చెప్పుకోవచ్చు. కళ అనగా రంజింపచేయునది, మనస్సును తన్మయత్వంలో ఓలలాడించునది. ప్రతి హృదయ రంజకమైన ప్రక్రియ కళ అనబడును. జానపదులకైనా, నాగరికులకైనా, కళలు నిత్యజీవితంలో ముఖ్యపాత్రను వహిస్తున్నాయి.

**జానపద కళారూపాలు**

జానపద కళారూపాలంటే ఈనాడు చాలా మందికి అర్థంకావు. 'జనపదమంటే' పల్లెటూరని, జనపదంలో నివసించేవారికి జానపదులనీ, వారు పాడుకునే పాటలుగాని, ఆటలుగాని, నృత్యంగాని జానపద కళారూపాలని పెద్దలు నిర్వచించారు.

జానవద కళారూపాలను జానవద సాహిత్యమనీ, జానపద గేయాలనీ, జానపద నృత్యమనీ, జానపద సంగీతమనీ, జానపద వీధినాటకమనీ, తోలుబొమ్మలనీ, బుర్రకథలనీ, యక్షగానాలనీ, జముకుల కథలనీ, పిచ్చుకుంటల కథలనీ, పగటివేషాలనీ ఇలా ఎన్నో వందలాది జానపద కళారూపాలు ఆనాడు పల్లెప్రజలకు విజ్ఞానాన్ని మరియు వినోదాన్ని కలిగించాయి. ఈ జానపద కళారూపాలలో సంగీతముంది, తాళం వుంది, లయ ఉంది, నృత్యముంది, అభినయం ఉంది, ఆహార్యముంది, వాయిద్యముంది, లయబద్ధమైన కలయికా క్రమశిక్షణా ఉంది.

**ఖమ్మం జిల్లా జానపదకళలు – వర్గీకరణ**

ఖమ్మం జిల్లాలో ఒకానొకప్పుడు జానపద కళారూపాలు దేదీప్యమానంగా వెలుగొందాయి. కానీ నేటికాల పరిస్థితుల వలన, అనేక మార్పులు సంభవించి జనరంజకమైన జానపద కళారూపాలు అంతరించి కనుమరుగవుతున్నాయి. పది, పదునైదేండ్ల క్రితం వరకు జానపద కళారూపాలకు పట్టుగొమ్మలైన పల్లె ప్రాంతాలు నేడు తన రూప ఛాయలను మార్చుకుంటున్నాయి.

జానపదులు వివిధరకాలైన కళారూపాలను మనోహరంగా ప్రదర్శిస్తుంటారు. అట్టి కళారూపాల వర్గీకరణ ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**ఖమ్మం జిల్లాలో ప్రదర్శించు జానపద కళలు : వాటి వివరాలు**

ఈ జానపద కళలన్నీ ఆయా జాతులకు సంబంధించిన వారు, వృత్తిరీత్యా కానీ లేదా పర్వదినాలలో కాని రంజింపచేయటానికి ప్రదర్శిస్తుంటారు.

**1. ఒగ్గు కథ**

ఒగ్గు కథ అనేది ఒక కళారూపం. ఈ ఒగ్గుకథను కురుకు కులమునకు చెందిన వారు ప్రదర్శిస్తారు. వీరశైవారాధకులలో పురోహితులైన వారు శైవ దీక్ష తీసుకుంటారు. 'ఒగ్గు' అనగా త్రినేత్రుడైన శివుని ప్రార్ధించటం లేదా వేడుకొనుట అని అర్ధం. ఒగ్గు దీక్ష తీసుకొన్నవారు మల్లన్న, వీరన్న కథలను వల్లె వేస్తారు. కోయ తెగలోని ఒక వంశస్తులు సమ్మక్క కథను చెపుతూ పాటలు పాడతారు.

**2. గంగిరెద్దులాట**

గంగిరెద్దులను ఆడించేవారు పూజగొల్ల కులానికి చెందినవారు. వీరు ఎద్దును మంచి అలంకరణ చేసి ఊళ్ళల్లో తిరుగుతూ గంగిరెద్దును ఆడిస్తూ, బిక్షాటన చేస్తూ జీవనోపాధిగావిస్తుంటారు. ఒకరు గంగిరెద్దును ఆడిస్తూ మరొకరు డోలు వాయిస్తూ, మరొక వ్యక్తి సన్నాయి వాయిస్తూ గ్రామస్తులకు మంచి వినోదాన్ని అందిస్తుంటారు. సాధారణంగా వీరు డిశంబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఎక్కువగా కనపడతారు. ఇది తెలంగాణ రాష్ట్రంలో ఒక చక్కని జానపద కళ.

**3. బుడబుక్కలవాళ్ళు**

వీరు శివ భక్తులు. వీరు తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతికి చెందినవారు. ఒక చోట ఉండరు. ఊరూరు తిరుగుతూ ఉంటారు. వీరు క్షుద్రదేవతలను పూజిస్తారు. తెల్లవారుజామున, విచిత్రమైన వేషదారణతో ఢమరకము వాయిస్తుంటారు. గ్రామాలలోని వీధులలో తిరుగుతూ జ్యోతిష్యము చెప్పుచూ, తాయిత్తులు కట్టుచూ, యాచక వృత్తి చేస్తుంటారు.

**4. బుడగ జంగాలు**

వీరు కూడా శివభక్తులే. ఒక చేతిలో గంట వాయిస్తూ శివుని గూర్చి యక్షగానం చేస్తూ భిక్షాటన చేస్తారు. చక్కని వినసొంపైన జానపద పాటలు పాడుతూ ప్రజలకు విభూతిని పంచుతారు. వీరిని 'జంగమదేవర' అని కూడా పిలుస్తారు.

**5. కప్పతల్లి**

అత్యంత ప్రాచీనమైన జానపద కళ ఇది. నృత్యం, పాట, తప్పెట, లయతో ఈ జానపద కళ ఎంతో రమ్యంగా ఉంటుంది. తప్పెటను ఎదురు రొమ్ములపై పెట్టుకొని వాయించెదరు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు దీనిని 'కప్పతల్లి' అని పిలుస్తారు.

**6. వృష్టినృత్యాలు**

ఖమ్మం జిల్లాలో ప్రదర్శించు నృత్యాలలో వృష్టినృత్యాలు కూడా చోటుచేసుకున్నాయి. సర్వసాధారణంగా నలుగురైదుగురు జానపదులు గుమికూడి ఉన్నప్పుడు ఏదో ఒక పాట, లేదా ఏదేని ఆట ఆడటం జరుగుతుంది. ఆటకు తగిన పాట, పాటకు తగిన ఆట జానపదులకు వెన్నతో పెట్టిన విద్య. డప్పువాద్యంపై, డోలు వాద్యంపై, మద్దెల వాద్యంపై ఒకరికొకరు నృత్యప్రదర్శన చేస్తుంటారు. వాద్యాల శబ్దానికి అనుకూలమైన పదనర్తనంతో నృత్యం సాగిపోతుంది. వాద్యగతికి తోడుగా ఒక జాదపదగేయం అందుకుని కూడా నర్తిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఈ వృష్టినృత్యాలు పర్వదినాలలో, పెళ్లిపేరంటాలలో, తీర్థయాత్రలలో మరియు వేడుక వినోదాలలో దర్శనమిస్తుంటాయి.

ఒకరి తరువాత ఒకరు వంతులవారిగా నర్తించు ఈ నృత్యాలను వృష్టినృత్యాలని పిలుస్తున్నారు. ఈ నృత్య ప్రదర్శనలు ఉత్సాహపూరితంగా ఉంటాయి. పురుషుల వృష్టినృత్యాలు కూడా ఆయా పర్వదినాలలో ఎక్కువగా కనిపిస్తాయి. పురుషులు చేయు నృత్యాలలో కోలాటం, అడుగుల భజన, చెక్కభజన ఒగ్గువారి నృత్యాలు, యక్షగానాలకు సంబంధించిన నృత్యాలు కనిపిస్తాయి. ఈ నృత్యప్రదర్శనలో పురుషులు రకరకాలుగా అలంకరించుకొని చూపరులను అలరింపచేస్తారు.

**7. సమిష్టి నృత్యాలు**

ఈ సమిష్టి నృత్యాలను ముఖ్యంగా 3 రకాలుగా చెప్పవచ్చు. అవి 1. స్త్రీల నృత్యాలు, 2.పురుషుల నృత్యాలు, 3. స్త్రీ, పురుష నృత్యాలు.

ఈ నృత్యాలు కూడా ముఖ్యమైన పండుగ రోజులలో పర్వదినాలలో ప్రదర్శిస్తుంటారు. స్త్రీలు బతుకమ్మ పండుగ, బోనాల పండుగ, అట్లతద్దె పండుగ, కాముని పండగ రోజుల్లో సమిష్టి నృత్య ప్రదర్శన చేస్తుంటారు. వీటిని ప్రదర్శించునపుడు స్త్రీలు రంగురంగుల చీరలు, చేతులకు గాజులు, తల్లో పూలు పెట్టుకొని నృత్యప్రదర్శన చేస్తుంటారు.

రకరకాల గేయాలు ఆలపిస్తూ తాళానుగుణంగా పదవిన్యాసం చేస్తూ అవసరాలనుకూలంగా శరీర భంగిమలు మారుస్తూ కొనసాగించే ఈ సమిష్టినృత్యాలు నేత్రపర్వమై అలరారుతూ చూపరులను రంజింపచేస్తాయి. ఈ విధంగా వృష్టి, సమిష్టి నృత్యాలలో స్త్రీలవి, పురుషులవి, ఇరువురు కలసి చేసిన నృత్యాలు కూడా ఉన్నాయి. వీటిని ఒక్కొక్క దాన్ని గురించి వివరించటం జరిగింది.

**స్త్రీల నృత్యాలు**

కొన్ని స్త్రీ, పురుషులు కలసి ప్రదర్శించు జానపద కళలు ఉంటాయి. కొన్ని పురుషులు మాత్రమే ప్రదర్శిస్తారు. అలానే కొన్ని స్త్రీలు మాత్రమే ప్రదర్శిస్తారు. అవి పండుగ సందర్భాలలో ఆడతారు వాటిలో ముఖ్యంగా చెప్పుకోతగినవి కొన్ని కలవు. అవి:

**ఎ) బతుకమ్మ పండుగ**

ఈ బతుకమ్మ ఆట తెలంగాణ జిల్లాల్లో బహుళ ప్రచారంలో ఉన్న ఒక అపురూప కళాఖండం ఇది మహిళలు మాత్రమే ఆడునట్టి ఆట. దీనిని ఎలా ప్రదర్శిస్తారంటే ముందుగా పూలతో బతుకమ్మను పేర్చి దానిని మధ్యలో ఉంచి చుట్టూ మహిళలు తిరుగుతూ చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ దాని చుట్టూ తిరుగుతారు అలా



పదవిన్యాసం చేస్తూ ఆడుతారు.

**బి) హోళీ పండుగ (కాముని పండుగ)**

దీనిని హోళీ పండుగ అంటారు. ఇది కేవలం మహిళలు మాత్రమే ఆడుకుంటారు. వారు ముందుగా కొన్ని రోజుల నుంచి పాటలు పాడుతూ వీధుల వెంట తిరిగి డబ్బులు సేకరించి చివరిరోజు హోళీగా చేస్తారు. ఆ రోజు రంగులు చల్లుకొని ఎంతో ఆనందంతో గంతులు వేస్తూ చాలా బాగా ఆడుతారు. దీనినే వారు 'కాముని' పండుగ అని కూడా అంటారు. కొంతమంది కాముడు అనే బొమ్మను తయారు చేసి దానిని తగులబెట్టారు. దీని ద్వారా మనిషిలోని చెడు, దుష్టశక్తులు అలా నాశనం కావలెనని దీని యొక్క భావం.

**8. తందాన ఆటలు**

తెలంగాణ రాష్ట్రంలో ఈ ఆటలను ఎక్కువగా ప్రదర్శిస్తారు. వీటిని వీధులలో స్టేజిలమీదకానీ లేదా ఖాళీ ప్రదేశాలలో కాని ప్రదర్శిస్తారు. వీటిని కూడా ఇద్దరు లేదా ముగ్గురు ప్రదర్శిస్తుంటారు. ఈ తందాన కథలో ఒక కథకుడు చెబుతుండగా మిగతావారు వంతగా 'తందానా తన తందాన' అంటూ పాడతారు. వీటియందు రామాయణ భారతాలు లేదా రాజులకు సంబంధించిన కథా ఘట్టాలను పేర్కొనటం జరుగుతుంది. ఉదా: బాలనాగమ్మ కథ.

**9. బుర్రకథలు**

బుర్రకథయందు భారత, రామయణ గాథలకు సంబంధించిన ఘట్టాలు గ్రహించి కథలుగా చెబుతుంటారు. ఈ కళారూపంలో ముగ్గురు కళాకారులు పాల్గొంటారు. ప్రధాన కథకుడు ఒకరు ఇద్దరు వంతలుగా వుంటారు. ప్రధాన కథకుడు తాంబూర, అందెల ధరించగా వంతలు బుర్రలు వాయిస్తూ అనుసరిస్తారు. ఈ జిల్లాలో పేరుగడించిన ఈశ్వరరావుతో పాటు ఇంకా ఎంతో మంది ఉన్నారు.

**10. వీధిభాగవతం**

ఈ ప్రాంతంలో వీధిభాగవతాలు అంతగా ప్రాధాన్యతను సంతరించుకోకపోయినప్పటికి మామూలుగా శ్రీరామనవమి లాంటి పండుగ, వేడుకల సమయంలో వీటిని ప్రదర్శిస్తారు. వీటిని ఆడుటకు ఒక ప్రత్యేక బృందం (తెగ)వారు ఉన్నారు. దీనిని కేవలం రాత్రివేళలయందు మాత్రమే ప్రదర్శిస్తారు. కథాఘట్టాలలోని పాత్రకగుణమైన వేషదారణ వేసుకొని ఆట ప్రారంభిస్తారు. దీన్ని రాత్రి సమయమంతటా ప్రదర్శన జరుపుతారు.



ప్రతి పల్లెప్రాంతాలలో ఒక పంతులును ఏర్పాటుచేసుకొని జానపదులు పలురకాల వీధి భాగవతాలను అభ్యసించి ప్రదర్శనలు చేస్తుండేవారు. దీని యందు తాళం, దర్వు,లయ నర్తనం, మద్దెల ఒకదానికనుకూలంగా ఒకటి ఒదిగి పోయి చూపరులకు ఎంతో ఆనందాన్ని కల్గిస్తాయి. నేటి కాలపరిస్థితుల ప్రభావం వలన వీటిని ఆదరించువారే లేరు. ఇటువంటి ఎన్నో కళఖండాలు కనుమరుగైపోవుట ఎంతో బాధకరమైన సంఘటనగా పేర్కొనవచ్చు.

**11. కోలాటం**

కోలాటం ప్రదర్శనలు నేటికాలపరిస్థితులకు తగిన విధంగా కొన్ని ప్రాంతాలలో కనిపించటం జరుగుతుంది. దీనిని ఒక్కొక్కప్రాంతంలో ఒక్కోరీతిలో ఆయా ప్రాంతంలో ఉన్నటువంటి కోపులు అదు విధానాల్లో పాటలు పాడుపద్ధతులను బట్టి ఆయా ప్రాంతం యొక్క ప్రత్యేకతలు సంతరించుకుంటుంది.

ఈ కోలాటం ఖమ్మం జిల్లాలో చాలా ప్రాంతాలలో వీటిని ప్రదర్శిస్తుంటారు. వీటిని కొన్ని ప్రాంతాలలో కొన్ని విధాలుగా ఆయా కోపులను బట్టి ప్రదర్శిస్తారు. పాటలకు అనుగుణంగా వారు కోపులను ప్రదర్శిస్తారు. వారి యొక్క పదవిన్యాసం, పాటపాడు విధానంను బట్టి కూడా ఉంటుంది. ఇక్కడ ఎక్కువగా ద్వికోల కోలాటం ఉంటుంది. రెండుకర్రలతో వేస్తారు. అంతేకాకుండా జడకోలాటం ఉండదు. ఎందుకనగా ఈ ప్రాంతమంతటిలో ఇది ఏదో ఒక చోట మాత్రమే కనిపిస్తుంది.

**13. చెక్కభజన**

చెక్కభజన, చిరుతల భజన, అడుగుల భజన, రాంభజన ఇవన్నీ కూడా కోలాటానికి సాదృశ్య క్రీడలని చెప్పవచ్చు. చెక్కభజనలో పాల్గొన్న కళాకారులు వివిధ రకాల అడుగుల విన్యాసం తెలసివుండాలి. ప్రతికళాకారుడు తన కుడిచేతితో చెక్కనాడిస్తూ మండలాకారంలో నిలుచుని భజన చేస్తాడు. భజన చేయించుటకు జట్టునాయకుడు ఉంటాడు. అతన్ని పంతులు లేక గురువు అని వ్యవహరిస్తారు.

ఈ చెక్కభజన ఉత్సవాలందు, దేవాలయాల ముంగిళ్ళముందు, జాతరలయందు ప్రదర్శిస్తారు. భజన ప్రారంభానికి ముందుగా మండలాకృతిలో మధ్యలో ఉన్న పంతులుగారి సూచనలతో భజన ప్రారంభమవుతుంది. భజన ప్రార్థనగీతంతో ప్రారంభమై ప్రార్థన పూర్తయిన తర్వాత 'తకదధిగినతా' అని అడుగులు విన్యాసం మార్చి వేరే కీర్తన ఆలపిస్తారు. నిధానంగా ప్రారంభమైన పాట ఎత్తుగడలో వేగం పుంజుకుంటుంది. భజనకారులందరూ తమ ఎడమ చేతులను నడుములపై పెట్టుకుని కుడిచేతితో చెక్కలు ఆడిస్తూ పదవిన్యాసం చేస్తుంటారు. మధ్యమధ్యలో పంతులు పాట ఆపి ఈలకు అనుగుణంగా హార్మోనియం వేగవంతమైనప్పుడు పదవిన్యాసాలు వాటికి అనుకూలంగా సాగాలి. ఇలా ఇది చూపరులకు ఎంతో రమణీయంగా ఉంటుంది.

**14. అడుగుల భజన**

ఇది కూడా చెక్కభజన మాదిరిగా ఉండే ఒక కళాఖండం అయితే దీనియందు పాల్గొను ప్రదర్శకుల వద్ద ఎటువంటి పరికరాలు ఉండవు,

వీరు కేవలం చేతులతో లయ బద్ధంగా చప్పట్లు కొడుతూ మండలాకృతిలో తిరుగుతూ పదవిన్యాసం చేస్తారు. చిరుతల భజనలో చిరుతలను మినహాయిస్తే అడుగుల భజన ఒకేరీతిగా ఉంటుంది. ఇందులో పాల్గొనటానికి చిన్న పెద్ద అనే తేడాలేకుండా అందరూ పాల్గొంటారు. పదవిన్యాసాలు చేస్తూ భజన చేస్తారు. దీని యందు కూడా మండలాకారంలో నిల్చుంటారు. దీనికి నాయకుడు ఉంటాడు. ఇది మహిళలు ఆడు బతుకమ్మ ఆటను పోలి ఉంటుంది.

**15. తప్పెట్లు**

ఇది కూడా అడుగుల భజన రీతిలో ఉంటుంది. దీనిని ఖమ్మం జిల్లాలో 'రాంభజన' అని అంటారు. దీనిలో భజన చేసినప్పుడు తప్పకుండా 'రామునికి' సంబంధించిన పాటలను మాత్రమే ఆలపిస్తారు. దీనినే 'రాంభజన' అని కూడా పిలుస్తారు.

**16. గారడి విద్యలు**

ఇది ప్రతిప్రాంతంలో కనిపిస్తుంది. వీరు ఒక ప్రాంతంలో ఉంటారని వుండదు. ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి వలస వెళుతుంటారు. అక్కడ వారు తమ యొక్క గారడి విద్యను ప్రదర్శిస్తారు. దాని ద్వారా వారు డబ్బులు సంపాదించుకుని వారి యొక్క జీవనం వెళ్ళదీస్తారు. ఈ గారడి విద్యలు ప్రదర్శించటానికి వారికి చిన్నవయస్సు నుండి శిక్షణ ఇస్తారు. దాని వలన వారు ఎటువంటి కష్టతరమైన పనినైనా తేలికగా చేయగలరు.

**17. పగటి వేషాలు**

'పగటివేషకాండ్రు' అను ప్రత్యేకమైన తెగవారు పగటిపూట వేషాలు ధరించి బజారులో తమ కళలను ప్రదర్శిస్తారు. అట్లు ప్రదర్శించునప్పుడు ఇతరులు అందించు తృణమో, పనమో స్వీకరించి తమ జీవనభృతిని వెళ్లదీస్తున్నారు. ఇవి పూర్వకాలంలో విరివిగా ప్రచారంలో ఉండేవి నేటి సమాజంలో మచ్చుకు ఎక్కడో ఒకటి రెండు మాత్రమే కనిపిస్తున్నాయి. సర్వసాధారణంగా జానపద కళలన్నీ రాత్రి సమయములయందు ప్రదర్శిస్తారు. కానీ వీరు పగటి సమయంలో వేషాలు ధరించి ఆటలను ఆడతారు. కావున వీరిని 'పగటివేషకాండ్రు' అని అంటారు.

**జానపద కళారూపాల పూర్వవైభవం**

జానపదకళలు అతి ప్రాచీనమైనవి, మానవులయొక్క అనుభూతులకూ, మానసిక చైతన్యానికీ, విజ్ఞాన వినోదాలకూ ఆనందోత్సాహాలకు ప్రతీకలై నిలిచాయి. అన్ని కళలకూ పునాదులై అగ్రభాగాన నిలిచాయి. ఆంధ్రుల సాంఘిక చరిత్ర రెండువేల సంవత్సరాలనాటిది. నాటినుంచి నేటివరకూ ఆయా రాజుల కాలంలో రకరకాలుగా ఈ జానపదకళలు పోషించబడ్డాయి, ఆచరించబడ్డాయి, అభివృద్ధి చెందాయి. శాస్త్రీయ కళలతోపాటు జానపద కళలు కూడ పోషింపబడ్డాయి. ప్రజలు ఆదరించారు. ఆదిమ కళారూపాల అభివృద్ధిలోనే శాస్త్రీయత ఉద్భవించింది. త్యాగయ్యగారి కృతులకూ, అన్నమయ్య గారి గేయాలకూ, ఎవరు స్వరాలు ఏర్పాటు చేశారు? ఎవరు తాళగతుల్ని ఏర్పరచారు? ఆదిమ జానపద కళలే లేకపోతే, ఈ శాస్త్రీయత ఎక్కడిది? శాస్త్రీయతకు పునాది జానపద కళలే.

శతాబ్దాలుగా రాజులుపోయినా, రాజ్యాలు మారినా, జానపద కళలు మాత్రం ప్రజాహృదయాలలో అలాగే నిలిచి ఉన్నాయి. ఎన్ని ఆటుపోటులు వచ్చినా ప్రజలు వాటిని పోషించారు. కళలనూ, కళాకారులనూ, కన్నబిడ్డలుగా చూసుకున్నారు. తెలుగుజాతి గర్వించతగిన కళారూపాలివి.

**జానపద కళారూపాల ప్రస్తుత జీవన విధానం**

నాటకం, సినిమా, రేడియో, టెలివిజన్‌లాంటి ఆధునిక సాంకేతిక ప్రక్రియలు రావడంతో ఈనాడు జానపద కళలకు ఆదరణ తగ్గింది. జానపద కళలను పోషించేవారు తగ్గిపోయారు. కళాకారులు కడుపుకోసం ఆ కళలనే పట్టుకుని దేశసంచారులుగా తిరుగుతూ కళాప్రదర్శనాలను ప్రదర్శిస్తూ చాలీచాలని ఆదాయాలతో కడుపునింపుకుంటూ జీవిస్తున్నారు.

ఎందరో నిష్ణాతులైన కళాకారులు ఎందరో కీర్తిశేషులైనారు. ఎన్నో కళారూపాలు చితికి జీర్ణమై కాలగర్భంలో కలిసిపోయి, వాటి స్వరూప స్వభావాలు ఎలా ఉంటాయో కూడా తెలియకుండా శిథిలమై పోయాయి. మరికొన్ని జీర్ణమౌతూ శిథిలావస్థలో ఉన్నాయి. సమిష్టి బృందాలు, సమిష్టి ప్రదర్శనలు నాశనమై వ్యక్తిగత పాత్రలుగా, చిల్లరవేషాలుగా మిగిలిపోయాయి. ఆ వేషాలతో రైళ్ళల్లో, గ్రామాల్లో బస్సుస్టాండ్‌ల్లో బిచ్చమెత్తుకుంటూ జీవిస్తున్నారు.

మరికొంతకాలం ఇలాగే సాగితే ఈనాడు కొనవూపిరితో వున్న ఈ కళారూపాలు కూడా దక్కవు. ఒకనాడు జీవిత విధానానికీ, విజ్ఞాన, వినోద, వికాసాలకు ఆలవాలమైన ఆ కళాసంపదను కాపాడుకోవాలి, వాటిని పునరుద్ధరించాలి. భూస్థాపితమౌతున్న ఈ జానపద కళారూపాలను పునరుద్ధరించాలి? రాజులు లేరు, జమీందారులు లేరు, పోషకులు లేరు. ఇంతవరకూ ప్రజలే ఆదరిస్తున్నా అవి అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఆ ఆదరణ చాలదు. వీరు సంచార జీవితం గడపటం చేత కనీసం వీరికి నివాస స్థలాలు కూడా లేవు. చివరికి కొంతమందికి ఓటుహక్కు కూడా లేదు.

అందుచేత ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ మరియు తెలుగు అకాడమీ వీరి ఉద్ధరణకు పూనుకోవాలి. జానపదకళల పునరుజ్జీవనానికి ఒక ప్రత్యేక అకాడమీని ఏర్పాటు చేసి, ఆ అకాడమీలో నిష్ణాతులైనవారిని, జానపద కళలతో సంబంధమున్న కళాకారులకు స్థానం కల్పించాలి. ప్రస్తుతమున్న జానపద కళాకారులకు ప్రభుత్వం గ్రాంట్ల రూపంలోగాని, పెన్షన్ రూపంలోగాని ఆర్థిక సహాయాన్ని అందించాలి. అలా చేయగలిగిన నాడు ఆ అపురూప సంపదను పరిరక్షించుకోగలం. రాష్ట్రమంతటా బిక్కుబిక్కుమంటున్న కళాకారులను ఆదుకున్ననాడు ఎన్నో కళారూపాలు ఉద్ధరించబడడమేకాక, ఎందరో కళాకారులకు జీవనాధారం ఏర్పడగలుగుతుంది. తిరిగి జానపద కళావికాసం కలుగుతుంది. మన కళారూపాలన్నీ దేదీప్యమానంగా వెలుగొందుతాయి. నేటితరాన్ని అలరించటమే కాక, ముందు తరాలవారికి చారిత్రక కళారూపాలుగా నిలబడతాయి. జాతి జీవితంలోనూ, అఖిల భారత స్థాయిలోనూ చరిత్రాత్మకమైన జానపద కళారూపాలు సగర్వంగా తలెత్తుకుని తిరుగుతాయి.

**– చల్లా దేవి, పరిశోధకులు, ఖమ్మం జిల్లా**

Printed & Published by: Neetukumari Prasad, Chief Executive Officer, on behalf of TSIPARD, Printed at Navatelangana Printers Pvt.Ltd. M.H.Bhavan, Near RTC Kalayanamandapam, Hyderabd.-20. Published at TSIPARD, Rajendranagar, Hyderabad- 500 030. Editor : Neetukumari Prasad